ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
20-1-2023 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 350, పేజీలు : 12 వెల : 6.50

పోలీసుల అదుపులో నటి రాఖీ సావంత్ 9లో
ఉసేన్ బోల్ట్ ఖాతానుంచి 103 కోట్లు మాయం 3లో

# జూన్‌లోగా విద్యా ఖాళీల భర్తీ

## 175 అసెంబ్లీ సెగ్మెంట్లలో నైపుణ్యాభివృద్ధి కాలేజీలు
## ఉపాధి ప్రాధాన్యతతో కూడిన విద్యా వ్యవస్థ
## సమీక్షా సమావేశంలో సిఎం జగన్



**విజయవాడ, జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఉన్నత విద్యాపరంగా ప్రతి కాలేజీలో బోధన, వసతుల్లో నాణ్యత పెరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. డిగ్రీ చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలను ఇంటిగ్రేట్ చేయాలన్నారు. విదేశి విద్యార్దులకు అందిస్తున్న కోర్సులను పరిశీలించి ఆ తరహా పాఠ్యంశాలు మన రాష్ట్రంలో ఉండాలన్నారు. ఉపాధి ప్రాధాన్యతతో కూడిన విద్యావ్యవస్థ ఉండాలన్నారు.ఈ తరహా వ్యవస్థ ద్వారా విద్యార్దులకు డిగ్రీ పూర్తి కాగానే స్వయం ఉపాధి లభిస్తోందన్నారు. ప్రఖ్యాత కాలేజీల కరిక్యూలమ్ చూసి,వాటిని మన దగ్గర అమలయ్యేలా చూడాలన్నారు. స్వయం ఉపాధిని కల్పించే నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజ్ వంటి సంస్థలతో ఈ కోర్సులు టైఆప్ చేసుకోవాలన్నారు. రిస్క్ ఎనాలసిస్, బ్యాంకింగ్, రిస్క్ మేనేజ్‌మెంట్, రియల్ ఎస్టేట్ వంటి కోర్సులపై దృష్టి పెట్టాలన్నారు.రాష్ట్రంలో ఉన్నత విద్యావ్యవస్థలో నూతన సంస్కరణలకు ఎపి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. త్రిపుల్‌ఐటీలు, పాలిటెక్నిక్, ఐటిఐ సాంకేతిక విద్యా వ్యవస్థలో ప్రభుత్వం పాఠ్యంశాల దగ్గర నుంచి బోధనా విధానాల్లో మార్పులు తీసుకుని వస్తోంది. కళాశాల,విశ్వవిద్యాలయాల చదువులు పూర్తికాగానే ఉపాధి,ఉద్యోగాలు లభించే దిశలో చర్యలను చేపట్టింది.

జాతీయ స్థాయిలో అత్యున్నత విద్యను అందించే దిశలో ఏపీ తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా నిర్దేశిత వ్యవధిలో ఈ కార్యక్రమాలు చేపట్టింది. తాజా విద్యాసంవత్సరం నుంచి నూతన మార్పులు ఉన్నత విద్యావ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి స్వయం పర్యవేక్షణ చేస్తున్నారు.ఇందులో భాగంగా గురువారం తన వ్యక్తిగత మజిలీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఉన్నత విద్యా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని భర్తీ చేసామని సీఎం జగన్ అన్నారు.ఈ ఖాళీల భర్తీపై దృష్టిపెట్టి కోర్టు కేసులను పరిష్కారం చేయాలన్నారు. ఈ జూన్ కల్లా పోస్టులు భర్తీ కావాలన్నారు.
కళాశాలల్లో కోర్సులన్ని నైపుణ్యత్తో ఉండాలన్నారు, రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 సిల్క్ డెవలప్‌మెంట్ కాలేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో మొదటి అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో మన రాష్ట్ర యూనివర్శిటీలుండాలన్నారు. ఆయా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు మేలు చేసే విధంగా ప్రమాణాలను పెరగడంతో పాటుగా, అన్ని మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు కార్యచరణను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీలు ఐఐటీల స్దాయిలో తీర్చిదిద్దాలన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)లో విశ్వవిద్యాలయాలను ఉన్నత స్దాయికి తీసుకుని వెళ్లేదిశలో అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు. కాకినాడ, అనంతపురం రెండు జెఎన్టీయూ విశ్వవిద్యాలయాలు, ఆంధ్రా విశ్వవిద్యాలయలం, ఎస్వీ యూనివర్శిటీ, పద్మావతి మహిళా యూనివర్శిటీతో పాటు, ట్రిపుల్ ఐటీలను ఇప్పుడున్న పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితుల్లోకి తీసుకునివెళ్లడంపై కార్యాచరణ రూపొందించాలన్నారు.ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను ≫2



గురువారం గవర్నర్‌ను కలిసిన ఉద్యోగుల సంఘం నాయకుడు సూర్యనారాయణ తదితరులు

# నిస్సహాయ స్థితిలో ప్రభుత్వ ఉద్యోగులు

## గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన ఉద్యోగుల సంఘం

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులంతా నిస్సహాయ స్థితిలో ఉన్నారని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ అన్నారు.సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను ఉద్యోగ సంఘాల నేతలు కలిసారు.సూర్యనారాయణ,ఆస్కారరావుతో పాటు మరో ఆరుగురు నేతలు వెళ్ళి గవర్నర్ వినతి పత్రం అందజేసారు.
ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదని ఫిర్యాదు చేసారు. పెన్షదారులు ఆర్థికంగా ఇక్కట్ల పాలవుతున్నారన్నారు. ఉద్యోగుల అవసరతలకనుగుణంగా నెలవారి వేతనాలు చెల్లించక పోవడం రాజ్యాంగ విరుద్దమన్నారు. పెన్షన్‌దారుల ≫2

## ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటుపై
# హైకోర్టులో విచారణ

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి హైకోర్టులో రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ ఏర్పాటుపై విచారణ జరిగింది.ఫైనాన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని న్యాయస్థానంలో తెలిపిన తరువాత కుడా మాట తప్పడం సరికాదని ఈ కేసులో ఫిర్యాదుదారు తరపు న్యాయవాది వాదించారు. ఇది రాజ్యాంగ విరుద్దమని పిటిషనర్ జీవీరెడ్డి న్యాయవాదులు వాదించారు. మూడు నెలల్లో కమీషన్ ఏర్పాటు చేస్తామని గతంలో హైకోర్టు ముందు చెప్పిన ప్రభుత్వ న్యాయవాది తెలిపినా ప్రభుత్వం అమలు చేయలేదని వాదించారు.చెప్పిన గడువు ముగిసినా కమీషన్ ఏర్పాటు చేయలేదని పిటిషనర్ తరపు హైకోర్టు దృష్టికి తెచ్చారు.కమిషన్ ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రభుత్వ న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది.ఇందుకు సంబంధించిన దస్త్రం సిద్దమైందని, గవర్నర్ పరిశీలనలో ఉందని ప్రభుత్వ న్యాయవాది స్పష్టం చేసారు. గవర్నర్ వద్ద ఫైల్ ఉన్నప్పుడు ఈ అంశంపై ఆదేశాలు ఎలాఇస్తామని హైకోర్టు వ్యాఖ్యానించింది. కేసు విచారణ ఫిబ్రవరి20కి వాయిదా పడింది.

# ఇద్దరు పంచాయతీ అధికారులకు జైలు

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇద్దరు జిల్లా పంచాయతీ అధికారులకు జైలు శిక్ష విధించింది రాష్ట్ర హైకోర్టు. జలవనరుల శాఖ స్థలంలో గ్రామ సచివాలయ నిర్మాణంపై గతంలో హైకోర్టు స్టే ఇచ్చింది. స్టే ఉన్నా ఈవోఆర్‌డీద్వారా చెల్లింపుఏలు చెయ్యడంతో సుమోటోగా కోర్టు ధిక్కార కేసు నమోదు చేసారు.గతంలో కర్నూలు జిల్లా డీపీవోగా పని చేసి ప్రస్తుతం అనంతపురంలో ఉన్న ప్రభాకర రావుకు వారం రోజుల జైలు శిక్ష, రూ.రెండు వేలు జరిమానా విధించింది.చిత్తూరు జిల్లా పంచాయతీ అధికారి దశరద రామిరెడ్డికి 15 రోజులు జైలు శిక్ష, రూ.2 వేల జరిమానాను హైకోర్టు విధించింది. ఈ కేసులో న్యాయవాదులద్వారా క్షమాపణ కోరిన నిందితుల విజ్ఞప్తిపై హైకోర్టు స్పందించలేదు. అయితే తీర్పు అమలును వారంపాటు నిలిపివేసింది.ఈ సమయంలోపు అప్పిల్‌కెళ్లే అవకాశం ఇచ్చింది.

# నేటినుంచి ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** నేటి నుంచి ఆధార్ బయోమెట్రిక్ అప్ డేట్ చేయనున్నది. గ్రామ.వార్డు సచివాలయాలు, పాఠశాలల్లో ప్రత్యేక కౌంటర్లును ఇందుకోసం ఏర్పాటు చేస్తున్నారు. నేటి నుంచి 24వ తేది వరకు .ఈ అప్‌డేట్ జరిగే అవరాశం ఉంది. రెండు విడుతగా పిబ్రవరి 7 నుంచి 10వరకు కొనసాగుతుంది. పదేళ్లుగా అప్డేట్ చేసుకుని వారి కోసం ప్రత్యేకంగా ఈ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు.ఆధార కార్డులో ≫2

## ఓటు బ్యాంకు కాదు..
# అభివృద్ధే బిజెపి ధ్యేయం



గురువారం కర్ణాటకలోని యాద్గిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ప్రధాని మోడీ

## కర్ణాటకలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని
## ఎన్నికల్లో విజయం తథ్యం: మోడీ

**యాద్గిరి(కర్ణాటక), జనవరి 19:** బిజెపి ప్రభుత్వ ప్రాధాన్యం కేవలం అభివృద్ధిమాత్రమేనని ఇతర పార్టీలు కర్ణాటకలో ప్రభుత్వాల్లో కొనసాగినపుడు కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలే చేసాయని ప్రధానిమోడీ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల వెనుకబాటు తనాన్ని అభివృద్ధిలోకి తీసుకునిరాలేక పోయారన్నారు. బిజెపి ప్రభుత్వం ఇపుడు కేంద్రం, రాష్ట్రం రెండింటా డబుల్ ఇంజన్ శక్తితో ఉందని, రాష్ట్రప్రజలకు డబుల్ ప్రయోజనాలు ఇస్తుందని, డబుల్ సంక్షేమ లబ్ధి, వేగవంతమైన అభివృద్ధి నమోదుచేస్తోందని, కర్ణాటక ఇందుకు మంచి ఉదాహరణ అని మోడీ పేర్కొన్నారు. ఈ ఏడాది మేనెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. స్వాతంత్ర్యం నమోదయిన తర్వాత 75 ఏళ్లపాటు అభివృద్ధిని చూస్తున్నామని రానున్న 25 ఏళ్లలో మరింత వేగవంతమైన అభివృద్ధి నమోదవుతుందని అన్నారు. ఈ 25 ఏళ్ల ప్రతి పౌరునికి అమృత్‌కాల్ వంటిదని, ఈకాలం మొత్తం నవీనభారతావని నిర్మాణం జరుగుతుందన్నారు. కర్ణాటక పర్యటనలో అనేక అభివృద్ధి ప్రాఎక్టులను ప్రారంభించారు. సాగునీరు, తాగునీరు ప్రాజెక్టులతోపాటు కోడెకల్ ప్రాంతంలో హైవే అధునీకరణ పనులకు కూడా శంకుస్థాపనచేసారు.
పొలాల్లోని రైతు, ఫ్యాక్టరీల్లో కార్మికుడు మంచి జీవితం కొనసాగిస్తేనే భారత్ అభివృద్ధిచెందినట్లు భావించాలని వ్యవసాయంలో మంచి పంటలు వస్తే పరిశ్రమలు కూడా విస్తరణకు వస్తాయని ఆయన అన్నారు. గడచిన కొన్ని దశాబ్దాలుగా తప్పుడు విధానాలవల్ల అభివృద్ధి మందగించిందని, భవిష్యత్తులో ఇలాంటివి ఎంతమాత్రం పునరావృతం కావన్నారు. యాద్గిరి ఉత్తర కర్ణాటక ప్రాంతాలు తమ హయాంలో ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వాలు యాద్గిరితో సహా అనేక జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి అభివృద్ధిని విస్మరించాయన్నారు. విద్యుత్, రోడ్లు, తాగునీటి మౌలికవనరులు ఏర్పాటుకు ప్రభుత్వాలు పార్టీలు కలిసిరావాలన్నారు. కల్యాణ కర్ణాటకలో భాగంగా యాద్గిరి అభివృద్ధిచేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఈ ప్రాంతం హైదరాబాద్ కర్ణాటక ప్రాంతంగా వ్యవహరించేవారు. ఈ జిల్లాలు ≫2



## సలహాదారుల నియామకం
# చాలా ప్రమాదకరం
## హైకోర్టు సంచలన వ్యాఖ్యలు
## వేర్వేరు పిటిషన్లపై విచారణ

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుల నియామకంపై ఏపీ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వ సలహదారుల నియామకం అత్యంత ప్రమాదకరమైన అంశమని అభిప్రాయపడింది. ఏపీ ప్రభుత్వ సలహదారుల వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలు మార్లు ప్రభుత్వ విధానాన్ని తప్పుపట్టింది.దేవాదాయ సలహాదారు శ్రీకాంత్, ఉద్యోగుల సలహదారు చంద్రశేఖర్ నియామకాలపైన దాఖలైన వేర్వేరు పిటిషన్లపై కలిపి ఉన్నత న్యాయస్దానం ఇవాళ విచారణ చేపట్టింది. నిష్ణాతులైన వారినే సలహాదారులూ నియమిస్తున్నామని ప్రభుత్వం తరపున అడ్వోకేట్ జనరల్ రామ్ వాదనలను విన్పించారు. ప్రభుత్వం తుది నిర్ణయానికి ముందు సలహాదారుల అభిప్రాయం తీసుకుంటుందని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. మెరిట్స్‌పై వాదనలు వినిపిస్తామని ధర్మాసనానికి తెలిపారు.వాదనలు విన్న ధర్మాసనం.ఉద్యోఉల టీఏ,డీఏ కోసం మరో సలహదారుడిని నియమిస్తారా? అని ప్రశ్నించింది. సలహదారుల నియామకం ప్రమదకరమైన వ్యవహారమని వ్యాఖ్యానించింది.
ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికంటే బాగుంటుంది తప్పించి శాఖ కొక సలహదారు ఏమిటని ఈ పిటిషనులపై గతంలో హైకోర్టు వ్యాఖ్యానించింది. అసలు సలహదారుల వలన ప్రయోజనం ఏమిటో అని నిష్టూరపడింది. ఉన్నత ఉద్యోగులు. ప్రభుత్వంలో కార్యనిర్వహక వర్గాలకు చెందిన వారుండగా రూ.లక్షల వేతనాలు,ఇతన అలవెన్సు చెల్లిస్తూ సలహదారులు ఎందకని హైకోర్టు గతంలోనే ప్రభుత్వం ప్రశ్నించింది.కౌంటర్ దాఖలను కోరింది.



గురువారం సికిందరాబాద్‌లో భగ్గుమన్న ఆరంతస్తుల భవనం

# భగ్గుమన్న మాల్

## సికిందరాబాద్‌లోని 'డెక్కన్ స్పోర్ట్స్' దుకాణంలో భారీ అగ్నిప్రమాదం
## షార్ట్ సర్క్యూట్‌తో షోరూంలో మంటలు
## దొరకని ఇద్దరు వ్యక్తుల ఆచూకీ

**హైదరాబాద్, జనవరి 19,ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట పరిధిలోని ఓ షాపింగ్ మాల్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది.డెక్కన్ నైట్ వేర్ స్పోర్ట్స్ షోరూంలో గురువారం ఉదయం 11గం.ల సమయంలో షోరూం గోదాంలో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆరు అంతస్తుల భవనంలో భారీ గా మంటలు వ్యాపించాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 27ఫైరింజన్లతో రాత్రి సుమారు 9 గం.ల సమయంలో మంటలను అగ్నిమాపక సిబ్బంది శ్రమించి అదుపులోకి తీసుకు వచ్చారు. అర్ధరాత్రి వరకు పూర్తి స్థాయిలో మంటలు అదుపులోకి వచ్చే అవకాశం ఉంది.అయితే అగ్ని ప్రమాదానికి గురైన ఈ భవనాన్ని మంటలు అదుపులోకి వచ్చాక ప్రమాదం జరగకుండా ముందస్తుగా ≫2



# ఉద్యోగులకు ఏదీ 'బహుమానం'?

## తిరుమల బ్రహ్మోత్సవాలు ముగిసి నాలుగు నెలలు దాటినా తీసుకోని చర్యలు
## బోర్డు ఆమోదించినా అమలుకాని నిర్ణయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రసిద్ధ హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పలురకాలుగా విధులు నిర్వహిస్తూ, భక్తులకు సేవలందిస్తున్న శాశ్వత ఉద్యోగులతో బాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు బ్రహ్మోత్సవాల బహుమానం కోసం ఎదురుచూస్తున్నారు. ఏడుకొండలస్వామి బ్రహ్మోత్సవాలు ముగిసి నాలుగునెలలపైగానే కావస్తున్నా బహుమానం అందలేదనే అంతర్మథనం చెందుతున్నారు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి సమావేశంలోనే ఉద్యోగులకు ప్రతి ఏడాది లాగే ఈసారి బ్రహ్మోత్సవ బహుమానం అందించేందుకు ఆమోదించింది.
తిరుమలకు రోజూ వచ్చే లక్షమంది వరకు భక్తులకు వసతి, దర్శనం, లడ్డూ ప్రసాదాలు, కల్యాణకట్ట , ఆరోగ్యవిభాగం, భద్రత వంటి ముఖ్య విభాగాల సిబ్బంది నాలుగువేల మంది వరకు ఉంటారు. అలాంటిది బ్రహ్మోత్సవాల రోజుల్లో అశేషసంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఇతోధికసేవలందించేందుకు రోజువారీగా 6వేలమంది వరకు ఉద్యోగులు, సిబ్బంది అవసరమవుతుంది. దీంతో తిరుపతిలోని పరిపాలన విభాగంలో పనిచేసే ఉద్యోగులను డిప్యూటేషన్‌పై తిరుమలకు తీసుకుంటారు. అలాగే పోలీసుశాఖ, ఆరోగ్య శాఖల నుంచి అదనపు సిబ్బంది సేవలందుతాయి. ఇలా టిటిడిలోనే తిరుమల, తిరుపతిలో పలు ఆలయాల్లో, విద్యాసంస్థల్లో, ఇతరత్రా అనుబంధ విభాగాల్లో వివిధ హోదాలలో పనిచేస్తున్న 7వేలమందివరకు శాశ్వత ఉద్యోగులకు 14వేల రూపాయలు నగదు, వీరికి చేదోడువాదోడుగా సేవలందిస్తున్న పలు కీలక విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 14వేలమంది వరకు వారికి 6,850 రూపాయలు బహుమానంగా అందించేందుకు నిర్ణయించారు.
గత ఏడాది అక్టోబర్ 4వతేదీతో దేవదేవుడి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. దాదాపు రెండేళ్ళ తరువాత గత ఏడాది సెప్టెంబర్‌నెలలో వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలై అక్టోబర్‌లో ముగిశాయి. తొమ్మిదిరోజులు పాటు జరిగిన బ్రహ్మోత్సవాల వాహనసేవల వీక్షణతోబాటు ఏడుకొండలవాడి మూలవిరాట్టు దర్శనంకోసం తరలి వచ్చిన భక్తులకు ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో సంతృప్తికర సేవలందించిన విషయం విదితమే. తొమ్మిది రోజులు పాటు సుమారుగా 6లక్షల ≫2



గురువారం ఢిల్లీ కంటోన్మెంట్‌లోని ఆర్మీ క్యాంప్‌ను సందర్శించిన కేంద్రమంత్రి అజయ్‌భట్

# మహిళా రెజ్లర్లకు లైంగిక వేధింపులు

**న్యూఢిల్లీ, జనవరి 19:** రెజ్లింగ్ సమాఖ్య భారత చీఫ్, పలికొందరు కోచ్‌లు మహిళా క్రీడాకారులపట్ల అనుసరిస్తున్న లైంగిక వేధింపులపై మొదలయిన నిరసన తీవ్రస్థాయికి చేరింది. మీటూ ఉద్యమం స్థాయికి చేరింది. అయితే ఇందుకు సంబంధించిన క్రీడా మంత్రిత్వశాఖ మధ్యవర్తిత్వానికి మాజీ రెజ్లర్ ఒలింపియన్ బబితాఫోగాట్‌ను పంపించింది. రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ ప్రస్తుతం బిజెపి ఎంపిగా ఉన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు అన్నినిరాధారం అని కొట్టిపేసారు. తనపై చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు అవాస్తవమని, అవన్నీ నిజమైన పక్షంలో తాను ఆత్మహత్యకుసైతం సిద్ధమేనని ప్రకటించారు. కుస్తీక్రీడాకారులతో తాను టచ్‌లోనే ఉన్నానని, బజరంగ్‌పూనియాతోకూడా తాను మాట్లాడినట్లు తెలిపారు.66 ఏళ్ల బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌పై మహిళా క్రీడాకారిణి తనను లైంగికపరంగా వేధించారని తీవ్రస్వరంతో తనను ఆజీవిస్తున్నారని ఆరోపించింది. 28 ఏళ్ల వినేష్ ఫోగాట్ సింగ్‌పై ఈ ఆరోపణలుచేసింది. సింగ్‌తోపాటు శిక్షకులు కూడా తమపట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని, మహిళా కుస్తీక్రీడాకారులను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారని, జాతీయ శిబిరాల్లో కోచ్‌లుసైతం ఇదే తీరులో వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. సుమారు 10నుంచి 20 మంది బాలికలకు జాతీయ శిబిరాల్లో ఇదేపరిస్థితి ఎదురవుతున్నదని, వీరంతా కూడా వచ్చి తనతో తమ బాధను వెళ్లగక్కారని అన్నారు. ఫొగాట్ మాట్లాడుతూ తాను ఇలాంటి వేధింపులు ఎప్పుడూ ఎదుర్కొనలేదని, కొందరు క్రీడాకారులు అయితే ఎంతో గొప్పకుటుంబాలనుంచి వచ్చినవారుకావడంతో వారి కుటుంబనేపథ్యం కారణంగా ముందుకురాలేకపోతున్నారని ఫొగాట్ చెప్పింది. కుస్తీ క్రీడ అనేది తమకు జీవనోపాధిగా మారిందని, తమను మమ్మల్ని కొనసాగనీయడంలేదని, ఇందులో ముందుకువెళ్లలేకపోతే చనిపోవడం ఒక్కటే తమకు మార్గమని ఫొగాట్ వెల్లడించింది. అయితే చనిపోయేముందు అయినా కూడా తమకు జరిగిన వేధింపులను వివరిస్తున్నట్లు ఆమెచెప్పింది. సహ కుస్తీక్రీడాకారిణి ఒలింపిక్ రజతపతక విజేత సాక్షిమాలిక్‌కూడా నిరసనల్లో పాల్గొని ఈ ఆరోపణలతో ఏకీభవించింది. దేశం కోసం క్రీడాకారులు ఎంతోకష్టపడి పతకాలుతెస్తారని, సమాఖ్యమంత్రి తమకు ఏమీ సాయం చేయడంలేదని, తమను ఎప్పటికీ తమకిందనే ఉండేట్లు చూస్తున్నదని ఆరోపించారు. ఢిల్లీ మహిళాకమిషన్ ఛైర్పర్సన్ స్వాతి మలివాల్ ఈ ఆరోపణలపై క్రీడా మంత్రిత్వశాఖకు నోటీసులు జారీచేసింది. నగరపోలీసులు వెంటనే కేసునమోదుచేయాలని కోరారు.

# బయోమెట్రిక్ అప్‌డేట్

>> ఏవైనా తప్పులు దొర్లితే నేటి నుంచి అప్‌డేట్ చేసుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించింది. జనవరి19,20,21,23,24 తేదిల్లో వరుసగా ఐదు రోజుల పాటు ఆధార్ అప్‌డేట్ చేయనున్నారు.ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని సచివాలయాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు ఏపీ సర్కారు వెల్లడించింది.అనంతరం మళ్ళీ ఫిబ్రవరి7 నుంచి 10వ తేది వరకు నాలుగు రోజులపాటు రెండో విడుత క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిసింది.

# జూన్‌లోగా విద్యా ఖాళీల భర్తీ

>> సిద్ధం చేసి ఎన్ని నిధులు అవసరమో చెప్పాలన్నారు.కడపలో రానున్న ఆర్కిటెక్ విశ్వవిద్యాలయంపైన కుడా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 19వ స్థానంలోను, ఎస్వీ విశ్వవిద్యాలయం 38వ స్థానంలో ఉన్నాయన్నారు. రాబోయే రెండేళ్లలో వీటి ర్యాంకులను అనుహ్యంగా వృద్ధి చేయాలన్నారు. అందుకు అనుగుణంగా కార్యచరణ చేపట్టాలన్నారు.ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లో ఉత్తమస్థానాల్లో ఉన్న విశ్వవిద్యాలయాల్లో పద్ధతులను అధ్యయనం చేయాలన్నారు.మౌలిక సదుపాయాలు, బోధనా పద్ధతులు, బోధనా సిబ్బంది తదితర అంశాల్లో తీసుకోవాల్సిన పద్ధతులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిభఉన్న వారినే యూనివర్శిటీల్లో బోధనా సిబ్బందిగా నియమించాలన్నారు. ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.రిక్రూట్‌మెంట్ కోసం పటిష్టమైన పద్ధతులను రూపొందించాలన్నారు. విదేశాల్లోని అత్యుత్తమ యూనివర్శిటీల పద్దతులను,విధానాలను కుడా అధ్యయనం చేసి వాటిని మన యూనివర్శిటీల్లోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేయాలన్నారు.వారి పాఠ్య ప్రణాళికలను ఎక్కడ అనుసంధానం చేసుకోవడంపైనా దృష్టిని కేంద్రీకరించాలన్నారు. బోధనతోపాటు, కోర్సులకు సంబంధించి విదేశీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు.ట్రిపుల్ ఐటీలపై సీఎం జగన్ ఇదే సమావేశంలో సమీక్షను నిర్వహిస్తూ రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో 22,946మంది విద్యార్ధులున్నారన్నారు. శ్రీకాకుళం, ఒంగోలులో ట్రిపుల్ ఐటీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.గత ప్రభుత్వ హయంలో ట్రిపుల్ ఐటీలకు సంబంధించి రూ.180 కోట్లుకు పైగా నిధులను మళ్లించారు. మళ్లీ ట్రిపుల్ ఐటీలు మెరుగు పడాలన్నారు. ఇప్పుడున్న మౌలిక సదుపాయాలను మరింత మెరుగు పర్చాలన్నారు.దీని కోసం ప్రత్యేకంగా ఒక కార్యచరణ అవసరమన్నారు. ట్రిపుల్ ఐటీల్లో మంచి బిజినెస్ కోర్సులను ప్రవేశపెట్టడంపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కోర్సులు అత్యుత్తమంగా ఉండాలన్నారు.ఇంజినీరింగ్ కోర్సులనుకుడా మంచి నైపుణ్యం ఉన్న మానవవనరులను అందించే విధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయన్నారు. కొత్తగా 16 మెడికల్ కాలేజీలను తీసుకుని వస్తున్నామన్నారు. దీని వలన మెడికల్ సీట్ల సంఖ్య గణనీయంగా పెరగబోతుందన్నారు.ఆ కాలేజీలను మెరుగ్గా నిర్వహించడానికి చక్కటి విధానాలు పాటించాలన్నారు. ఆ కాలేజీల్లో 70శాతం సీట్ల కన్వీనరు కోటాలోను, మిగిలిన 30శాతం సీట్లు పేమెంటు కోటాలో ఉండే విధంగా ఆలోచన చేయాలన్నారు. సీట్ల సంఖ్య పెరుగుతుండటంతో పేద విద్యార్ధులకు మరిన్ని సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతికాలేజీ కుడా స్వయం సమృద్ధితో నడుస్తుందన్నారు.దీంతో నిర్వహణ ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు.విద్యావ్యవస్థ,ఆరోగ్య వ్యవస్థ బాగుపడాలనే తపనతో రూ.వేల కోట్లుతో ఖర్చు చేస్తున్నామన్నారు.అందుకోసం పెద్ద ఎత్తున నాడు,నేడు కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ఏయే పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారన్న దానిపై మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలన్ని అందమైన ఆకృత్తుల్లో ,రంగులతో ఆకర్షణీయంగా ఉండాలని.ఇవి మా బడులంటూ విద్యార్థులు గర్వపడే విధంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,విద్యాశాఖ సలహాదారులు శివారెడ్డి, ఉన్నత విద్యాశాఖా ముఖ్యకార్యదర్శి శ్యామలరావు, ప్రొపెసర్ కెసిరెడ్డి, ప్రొపెసర్ కె.హేమచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే బిజెపి ధ్యేయం

>> నిజామ్ పాలనలోని ప్రాంతంగా పరిగణించారు. బీదర్, బళ్లారి, కలాబురాగి, కొప్పల్, రాయ్‌చూర్, యాద్గిర్ ప్రాంతాలు వెనుకబడిన జిల్లాలుగా గుర్తించారు.ఈసందర్భంగానే మోడీ మాట్లాడుతూ బిజెపి ప్రాధాన్యతలు ఓటుబ్యాంకు కానేకాదని, అభివృద్ధి వేగవంతంచేయడమేనన్నారు. ఏ ఒక్కజిల్లా వెనుకబడినా అభివృద్ధికూడా వెనుకబడినట్లేనని మోడీ అన్నారు. స్వాతంత్ర్యదాయక జిల్లాల అభివృద్ధిపథకం కింద ప్రధానిమోడీ స్వయంగా వందజిల్లాలను వెనుకబడిన జిల్లాలు ప్రకటించారు. వాటిలో యాద్గిరి కూడా ఉందని పీఎం అన్నారు. సుపరిపాలనతోనే అభివృద్ధిపథం కొనసాగుతుందని, యాద్గిరి నూరుశాతం వ్యాక్సినేషన్ జరిగిందని, పౌష్టికాహారలోపం తగ్గిందని, గ్రామాలకు రోడ్ల కనెక్టివిటీపెరిగిందన్నారు. టాప్ పది స్వాతంత్ర్యదాయక జిల్లాల్లో యాద్గిరికూడా నమోదయిందన్నారు. ఎన్నికలకు వస్తున్న కర్ణాటకలో తన పర్యటనలను ప్రధానిమోడీ పెంచారు. గత వారంలోనే 12వతేదీ హుబ్బళ్లిలో జాతీయ యువజనోత్సవాలను ప్రారంభించారు. ఈ సారి కూడా పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలుచేసారు. ఈసారి 224 సీట్లలో 150స్థానాలు గెలుచుకునే లక్ష్యంతో కర్ణాటక బిజెపిని మరింత ఉత్తేజపరుస్తున్నారు. కర్ణాటక గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్, ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మయి, కేంద్ర మంత్రి భగవంత్ కూబా, రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు పలువురు అధికారులు ఈకార్యక్రమంలోపాల్గొన్నారు.




# టిటిడిలో విద్యుత్ ఆదా చర్యలు

## వందపంపుసెట్లు స్థానంలో కొత్తవి : టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో విద్యుత్ ఆదా చర్యలు చేపట్టాలని ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు. విద్యుత్ ఆదా చర్యల్లో భాగంగా అన్ని విభాగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నూతన పరికరాలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఎపిఎస్ఇసిఎం సంస్థ ఎస్కో తరహాలో టిటిడిలోని తాగునీటి పంపింగ్ స్టేషన్‌లలో వున్న వంద మోటార్లను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయనుందన్నారు. నెడ్‌క్యాప్ సంస్థ ఆధ్వర్యంలో టిటిడిలో అన్నప్రసాదాల తయారీకి సోలార్ సిస్టమ్ కుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ విధానంద్వారా వంటగ్యాస్ ఆదా అవుతుందన్నారు. ఈ సమావేశంలో టిటిడి సిఇ నాగేశ్వరరావు, ఎపిఎస్ఇసిఎం సిఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, నెడ్‌క్యాప్ జిఎం జగదీశ్వర్‌రెడ్డి, ఏరియామేనేజర్ ఆంజనేయలురెడ్డి, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, వాటర్‌వర్క్సు ఇఇ శ్రీహరి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు

>> హక్కును హరిస్తున్నారన్నారు.వారికి పెన్షన్‌ను ఆపకూడదన్నారు.అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. దీనిపై న్యాయపోరాటానికి దిగవచ్చునన్నారు. ఉద్యోగులకు వేతనాలను ప్రతి నెలా మొదటి తేదినే ఇవ్వాలని ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదని ఫిర్యాదు చేసారన్నారు. ఉద్యోగుల అనుమతి లేకుండా జీపీఎస్‌ను విత్‌డ్రా చేసారన్నారు.90వేల మంది ఉద్యోగుల ఖాతాలనుంచి డబ్బులు తీసుకున్నారన్నారు. మేం ప్రశ్నిస్తే సాంకేతిక సమస్య వల్ల జరిగిందని అధికారులు చెబుతున్నార వారు ఆరోపించారు,.అనంతరం రాజ్ భవన్ వెలుపల ఉద్యోగుల సంఘం నాయకులు సూర్యనారాయణ, ఆస్కారరావులు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతో ఉద్యోగులు,పెన్షనర్ల జీవితాలు చిత్రమవుతున్నాయన్నారు,గవర్నర్‌ను కలిసి తమ సమస్యలు వివరించామన్నారు.ఆయన వాటి పట్ల సానుకూల రీతిలో స్పందించారు. న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల నేతలతో ప్రభుత్వ అవమానకర రీతిలో వ్యవహరిస్తోంది.మేమేమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు,రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులను సమాయత్తం చేస్తామన్నారు.ఏప్రిల్ నుంచి రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయంప్రకారం ఆందోళన చేపడతామన్నారు. ఆర్థిక శాఖ అధికారులు,మంత్రి వర్గ ఉప సంఘానికి సమస్యలు చెప్పామన్నారు,వారు స్పందించకపోవడం వల్లె గత్యంతరం లేని పరిస్థితుల్లో గవర్నర్‌ను కలిసి అన్ని సమస్యలు చెప్పుకున్నామన్నారు.

## వారం - వర్జ్యం

**20-1-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
త్రయోదశి ఉ.07-42; త.చతుర్దశి తె.05-31
మూల ఉ.11-04;
వర్జ్యం ఉ.09-34 ల 11-04
తి.వర్జ్యం రా.08-03 ల 09-32
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రారంభించిన పనులు వాయిదా. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**వృషభం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. కుటుంబ ఖర్చులధికం.

**మిథునం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** వృధా ఖర్చులుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** కుటుంబంలో మనస్పర్ధలుంటాయి.వృత్తి కళాకారులకు బాగుంటుంది.

**కన్య:** క్రీడాకారులకు సన్మాన యోగం. హోల్ సేల్ వ్యాపారులకు లాభాలధికం.

**తుల:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** కుటుంబ వివాదాలు తీరుతాయి. వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** ప్రయాణం లాభిస్తుంది. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**మకరం:** వృద్ధుల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. సామాన్య ధన లాభం.

**కుంభం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. భూ వివాదాలు తీరుతాయి.

**మీనం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:19/01/23

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:170 | DAY - KUIL SERIES Dr No:170 |
| 1st Prize Rs.100000/- 149367 | 1st Prize Rs.100000/- 276734 |
| 2nd Prize Rs.7000/- 18245 | 2nd Prize Rs.7000/- 61093 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07254 22493 31175 33668 37006 | 21763 48734 53565 66886 74786 |
| 39777 59090 63399 78683 88071 | 83235 83988 85929 87400 92473 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1560 1898 3470 3803 5286 7408 7703 | 0113 0697 2335 4058 4229 4962 5235 |
| 7716 8391 9839 | 5893 6044 9796 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0524 0955 1555 4353 4522 4648 5598 | 0425 0544 4377 4517 5267 5293 5558 |
| 6422 7639 8241 | 8716 8718 9030 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0017 1987 2776 4134 5792 7661 9153 | 0121 1354 2880 5207 6425 7941 8958 |
| 0473 1998 2819 4163 6085 7718 9243 | 0139 1687 2951 5223 6942 7944 9023 |
| 0665 2092 2921 4167 6118 7794 9335 | 0148 1758 3035 5279 6959 7987 9115 |
| 0690 2157 2970 4238 6169 7841 9562 | 0158 1804 3290 5303 7028 8012 9211 |
| 0829 2159 3111 4295 6245 7883 9593 | 0250 1896 3398 5485 7168 8085 9323 |
| 0832 2169 3231 4427 6458 7996 9613 | 0256 1917 3703 5507 7285 8091 9566 |
| 0854 2193 3364 4481 6549 8064 9679 | 0290 2022 3772 5623 7310 8095 9822 |
| 1295 2243 3378 4629 6648 8274 9836 | 0521 2097 3925 5655 7312 8158 9854 |
| 1404 2292 3573 4982 6714 8368 9850 | 0657 2135 3931 5810 7354 8185 9953 |
| 1762 2337 3629 5181 7061 8415 9873 | 0751 2160 4038 5873 7439 8186 9996 |
| 1765 2344 3800 5207 7078 8725 | 0849 2450 4501 5966 7654 8452 |
| 1825 2456 3840 5281 7188 8740 | 0854 2498 4594 6004 7741 8577 |
| 1863 2516 3945 5330 7248 8861 | 0948 2660 4655 6079 7851 8849 |
| 1869 2619 3954 5345 7480 8932 | 1206 2748 4893 6091 7870 8866 |
| 1978 2633 4073 5428 7658 8981 | 1240 2837 4947 6189 7894 8887 |

## ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:19/01/23

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:170 | DAY - DEER SERIES Dr No:170 |
| 1st Prize Rs.100000/- 834495 | 1st Prize Rs.100000/- 653529 |
| 2nd Prize Rs.7000/- 91866 | 2nd Prize Rs.7000/- 43815 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11087 27362 33648 38059 49267 | 18440 21375 28437 50137 55150 |
| 53329 81830 89830 92074 96937 | 71523 79294 83725 87909 88828 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0240 0625 1791 2505 2703 4115 4443 | 0132 1444 2738 2768 3017 3948 4273 |
| 4679 5270 5678 | 5422 8218 9168 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0808 1551 1872 2891 3969 4619 5771 | 0001 0240 2318 3871 6383 6696 7698 |
| 7603 8642 9986 | 8026 8696 9381 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1605 2683 4299 6131 7865 9461 | 0196 1536 2923 4161 6529 7328 9137 |
| 0068 1612 2893 4366 6159 7886 9489 | 0328 1798 2982 4341 6676 7357 9181 |
| 0158 1628 2928 4597 6431 7890 9503 | 0352 1911 2996 4393 6684 7367 9190 |
| 0186 1658 2940 4783 6489 7954 9506 | 0514 2007 3000 4797 6723 7405 9405 |
| 0187 1718 3031 4835 6494 8024 9668 | 0617 2102 3182 4873 6768 7621 9446 |
| 0212 1939 3046 4855 6720 8186 9675 | 0626 2117 3349 4974 6770 7642 9501 |
| 0452 1944 3140 5372 6764 8514 9850 | 0953 2198 3470 5615 6801 7712 9686 |
| 0530 1949 3221 5381 7089 8674 9863 | 0981 2277 3513 6002 6840 7761 9883 |
| 0782 2123 3527 5426 7274 8832 9870 | 1000 2501 3574 6014 6860 7839 9910 |
| 0789 2288 4035 5610 7419 8917 9954 | 1119 2514 3657 6050 6898 7990 9941 |
| 0897 2304 4120 5611 7446 8935 | 1252 2555 3716 6154 6948 8530 |
| 0987 2458 4189 5827 7452 9030 | 1321 2571 3735 6218 7026 8764 |
| 1248 2459 4256 5858 7548 9255 | 1362 2724 3907 6221 7203 8808 |
| 1305 2525 4286 6091 7686 9305 | 1390 2760 3976 6311 7207 9117 |
| 1558 2602 4288 6102 7774 9335 | 1448 2919 4153 6327 7234 9119 |

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:19/01/23

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:170 | DAY - VAIRAM SERIES Dr No:29 |
| 1st Prize Rs.100000/- 882146 | 1st Prize Rs.50000/- 523472 |
| 2nd Prize Rs.7000/- 19941 | 2nd Prize Rs.7000/- 70055 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07796 15395 15947 32994 33438 | 09423 28595 38682 48695 55165 |
| 37910 47782 61996 66191 91244 | 61490 65688 73563 84871 88740 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0892 1024 1428 2089 2814 5360 5829 | 0190 0452 2653 4289 6052 6542 6649 |
| 9582 9640 9663 | 7451 8346 9035 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0206 0836 3528 6192 6339 6591 8152 | 0000 0329 0851 1419 2860 3812 3821 |
| 8297 8558 8851 | 8170 8987 9575 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0371 1909 3482 4804 5869 7358 8910 | 0056 1832 3360 5105 6116 7521 9201 |
| 0388 2014 3508 4992 5977 7480 9246 | 0145 1890 3405 5346 6199 7936 9305 |
| 0394 2017 3614 5095 5990 7648 9280 | 0449 1931 3426 5476 6374 7939 9326 |
| 0418 2024 3731 5127 6198 7669 9323 | 0457 1984 3441 5510 6389 8102 9335 |
| 0591 2098 3744 5179 6234 7676 9398 | 0532 2020 3445 5520 6507 8228 9351 |
| 0598 2469 3853 5405 6257 7699 9549 | 0547 2062 3450 5564 6648 8300 9670 |
| 0765 2493 3887 5413 6530 7734 9683 | 0569 2484 3741 5567 6738 8311 9707 |
| 0909 2628 4128 5460 6538 7871 9879 | 0925 2774 3791 5742 6791 8334 9782 |
| 1139 2767 4314 5472 6559 7924 9882 | 0949 2810 4323 5792 6884 8655 9836 |
| 1230 2854 4383 5515 6653 7981 9962 | 1015 2843 4497 5859 7019 8657 9913 |
| 1259 3081 4480 5567 6763 8350 | 1181 2929 4800 5885 7064 8674 |
| 1408 3162 4599 5576 6852 8601 | 1223 3167 4802 5929 7148 8697 |
| 1524 3235 4623 5748 6911 8692 | 1321 3254 5069 5964 7241 8754 |
| 1569 3278 4765 5795 7039 8743 | 1334 3309 5088 6076 7275 8879 |
| 1587 3389 4792 5826 7317 8834 | 1773 3355 5101 6106 7339 8887 |

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:19/01/23

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:170 | DAY - MANI SERIES Dr No:29 |
| 1st Prize Rs.50000/- 138752 | 1st Prize Rs.50000/- 652867 |
| 2nd Prize Rs.7000/- 08238 | 2nd Prize Rs.7000/- 56710 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02454 13481 26982 29509 39789 | 29178 34176 34716 44784 46827 |
| 45843 51543 55976 62402 89661 | 50495 51308 54645 57118 63007 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0812 2358 2525 3199 4079 4092 5015 | 1632 1828 2092 4369 4876 6413 8250 |
| 7961 8709 8815 | 9217 9294 9415 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0064 3367 5105 5504 5913 6379 7374 | 0004 1656 1722 2294 2968 3277 6160 |
| 7814 9528 9810 | 8606 8789 8998 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1861 3462 4787 5785 7838 9048 | 0019 1603 3046 4607 6374 7711 8950 |
| 0329 1876 3526 4850 5827 7886 9136 | 0081 1730 3274 4713 6683 7910 9127 |
| 0684 1902 3646 4860 6028 7918 9269 | 0099 1759 3275 4883 6874 7929 9181 |
| 0773 2035 3665 4872 6527 7980 9364 | 0117 1791 3317 4899 6940 7972 9225 |
| 0805 2047 3688 4882 6805 8078 9370 | 0241 1803 3401 4911 6967 8084 9329 |
| 0961 2145 3713 4897 6835 8156 9401 | 0465 1849 3460 5026 6975 8145 9338 |
| 0989 2167 3876 4950 6864 8176 9493 | 0554 1882 3490 5104 7006 8252 9601 |
| 1170 2234 4023 4955 6918 8199 9545 | 0627 1958 3577 5296 7060 8363 9646 |
| 1192 2703 4075 5224 6967 8205 9722 | 0707 2241 3708 5337 7071 8382 9743 |
| 1414 2861 4171 5333 7063 8575 9990 | 1162 2476 3838 5543 7196 8568 9930 |
| 1569 2943 4306 5342 7204 8744 | 1233 2641 4000 5611 7401 8693 |
| 1613 3007 4347 5384 7407 8882 | 1246 2826 4079 5800 7424 8702 |
| 1615 3083 4599 5480 7611 8936 | 1322 2859 4239 5907 7531 8779 |
| 1682 3214 4631 5532 7688 8939 | 1407 3002 4415 6182 7547 8867 |
| 1806 3426 4691 5657 7786 8944 | 1579 3030 4419 6292 7601 8877 |

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:19/01/23

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:170 | DAY - VISHNU SERIES Dr No:170 |
| 1st Prize Rs.50000/- 435935 | 1st Prize Rs.50000/- 334889 |
| 2nd Prize Rs.7000/- 25747 | 2nd Prize Rs.7000/- 54490 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16663 21735 24114 40034 47679 | 15862 21745 22362 27462 30817 |
| 52575 59060 68364 68538 91826 | 37671 49371 59896 76949 98352 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0711 1051 1055 1887 4353 5913 7750 | 1596 3314 3885 4206 6035 6588 6671 |
| 9045 9281 9837 | 6912 7059 7954 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1653 2129 2944 3235 3433 5900 6754 | 0642 1149 1541 1657 1827 2471 2957 |
| 7383 9562 9901 | 6523 8009 8915 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0041 1480 2747 4132 5636 7640 8909 | 0044 1619 2669 4228 5946 7092 8919 |
| 0160 1694 2763 4203 5860 7677 9094 | 0308 1667 2806 4342 5957 7121 9113 |
| 0254 1700 2802 4352 5979 7723 9177 | 0385 1693 2843 4453 5971 7703 9120 |
| 0281 1778 3135 4486 5988 7770 9251 | 0608 1806 2856 4671 6143 7769 9184 |
| 0484 1834 3279 4494 6182 7840 9306 | 0640 1956 2919 4726 6160 7772 9260 |
| 0563 1892 3329 4509 6324 8016 9589 | 0664 1992 3222 4730 6183 7878 9273 |
| 0569 1998 3344 4673 6486 8043 9685 | 0711 2039 3262 4751 6229 7879 9447 |
| 0653 2034 3365 4790 6611 8110 9695 | 0956 2052 3614 4756 6252 8287 9641 |
| 1026 2156 3509 4861 6739 8259 9723 | 0992 2169 3635 4766 6333 8423 9682 |
| 1046 2180 3876 4869 7320 8302 9992 | 1054 2259 3671 4820 6596 8446 9959 |
| 1052 2304 3910 5152 7426 8343 | 1216 2291 3821 5012 6725 8456 |
| 1137 2348 3994 5338 7455 8426 | 1320 2295 3895 5109 6755 8610 |
| 1145 2469 4055 5436 7456 8768 | 1344 2321 3946 5559 6821 8627 |
| 1437 2701 4064 5457 7532 8808 | 1580 2394 3965 5607 7012 8801 |
| 1478 2740 4102 5590 7639 8907 | 1611 2510 4023 5746 7023 8838 |

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:19/01/23

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:170 | DAY - LION SERIES Dr No:29 |
| 1st Prize Rs.50000/- 831528 | 1st Prize Rs.50000/- 728905 |
| 2nd Prize Rs.7000/- 64218 | 2nd Prize Rs.7000/- 41193 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18606 29414 31205 31932 53328 | 17624 28293 39387 41738 52640 |
| 64543 75200 75747 86905 97249 | 63145 63414 74809 85419 96207 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0777 1606 3496 3781 4910 6539 6807 | 0735 1460 3344 3403 4359 4748 4793 |
| 8259 8426 8721 | 7329 7503 9877 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0054 1071 1831 4117 4213 4879 6168 | 1007 2350 3474 4779 5646 6454 6474 |
| 7467 8428 9188 | 6785 8444 8727 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1866 3186 4319 5981 7290 8882 | 0080 2113 3950 5254 6055 7915 9023 |
| 0052 2034 3191 4327 6127 7327 8916 | 0270 2396 3953 5356 6416 7960 9048 |
| 0209 2145 3239 4392 6148 7349 9036 | 0360 2598 4011 5398 6583 7970 9139 |
| 0250 2303 3358 4423 6181 7540 9075 | 0381 2620 4019 5483 6642 7997 9259 |
| 0343 2332 3396 4612 6198 7614 9103 | 0450 2799 4093 5532 6693 8186 9360 |
| 0377 2362 3478 5010 6324 7735 9381 | 0506 2891 4193 5620 6773 8242 9635 |
| 0540 2396 3635 5057 6331 7983 9684 | 0574 2917 4195 5652 6877 8307 9731 |
| 0560 2470 3669 5176 6538 8016 9727 | 0883 3030 4263 5723 6881 8362 9780 |
| 0656 2631 3687 5210 6787 8403 9849 | 0992 3043 4547 5810 6887 8410 9825 |
| 0679 2734 3730 5400 6887 8491 9951 | 1198 3087 4707 5826 7011 8478 9900 |
| 0712 2760 3963 5468 6899 8777 | 1309 3326 4762 5841 7054 8491 |
| 0713 2832 3977 5582 6973 8778 | 1470 3532 4947 5845 7074 8632 |
| 0785 2896 4074 5635 7111 8817 | 1542 3659 5103 5869 7400 8713 |
| 1492 3016 4077 5738 7122 8851 | 1809 3782 5152 5893 7498 8859 |
| 1510 3046 4113 5961 7143 8877 | 1877 3788 5221 5982 7834 8940 |

# భగ్గుమన్న మాల్

>> కూల్చేందుకు సైతం అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. అగ్ని ప్రమాదంతో రాంగోపాల్‌పేట ప్రాంతం అంతా దట్టమైన పొగతో నిండిపోయింది.సమాచారం అందుకున్న అగ్ని మాపక శాఖ అధికారులు మొత్తం 27 ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకు వచ్చాయి.ఈ అయిదు అంతస్తుల భవనం పెంట్ హౌజ్ లో డెక్కన్ నైట్‌వేర్ పేరుతో క్రీడా సామా గ్రి,బట్టల దుకాణం నిర్వహిస్తున్నారు.ఈభవనంలోనే మంటలు వ్యాపించాయి.సెల్లార్‌లోని కార్ డెకార్స్ గోదాంలో పొగలు వ్యాపించాయి.క్రమ క్రమంగా మంటలు చెలరేగాయి.భారీగా వచ్చిన మంటలు అయిదు అంతస్తుల భవనంతో పాటు పెంట్ హౌజ్ కు విస్తరించాయి.సమీపంలోని మరో నాలుగు భవనాలకు కూడా మంటలు వ్యాపించాయి. దీంతో ఈ ప్రాంతం అంతా భయంకరంగా మారింది.సమీపంలోని భవనం పైన చిక్కుకున్న కొందరిని అగ్ని మాపక సిబ్బంది బయటకు తీసుకు వచ్చారు.అయితే మంటలు వ్యాపించిన భవనంలో ఇద్దరు ఉన్నట్లుగా స్థానికులు అధికారులకు సమాచారం ఇస్తున్నారు.అయితే మంటలతో పాటు పొగలు దట్టంగా వ్యాపించడంతో అగ్ని ప్రమాదం జరిగిన భవనం వద్ద సహాయక చర్యలకు కొంత అంతరాయంగా మారింది.ముందుగా ఆరు ఫైరింజన్లతో అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు అగ్ని మాపక శాఖ అధికారుల చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.మంటల ఉధృతి ఎక్కువగా ఉండటంతో పాటు భవనంలో నుంచి పేలుడు శబ్దాలు వస్తుండటంతో సమీపంలో నివసించే వారు తీవ్ర భయాందోళణలకు గురయ్యారు.ఈ సంఘటనతో మినిస్టర్ రోడ్డు మార్గంలో అధికారుల వాహనాల రాకపోకలను సైతం నిలిపి వేసారు.విద్యుత్ సరఫరాను సైతం నిలిపి వేసారు.భవనం సమీపంలోకి ఎవరూ రాకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేసారు.ఈ భవనానికి అతి సమీపంలో ఉన్న కాచిబౌలి బస్తీలోని నివాసాల్లో గ్యాస్ సిలెండర్లను తరలించడంతో పాటు బస్తీ వాసులను సైతం అక్కడి నుంచి ఖాళీ చేయించారు.సహాయక చర్యలను అగ్నిమాపక శాఖ తో పాటు డిఆర్‌ఎఫ్,జీహెచ్‌ఎంసీ,పోలీస్,రెవెన్యూ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.ఈ ఘటనపై ఇప్పటికే రాంగోపాల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసారు.సంఘటన ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు అగ్ని మాపక సిబ్బంది దట్టమైన పొగ కారణంగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.వారిని హుటా హుటిన సమీపంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఉదయం గం 11ల ప్రాంతంలో ప్రారంభమైన అగ్ని కీలలు రాత్రి గం 9ల వరకు అదుపులోకి వచ్చాయి.

**ఈ ఘటనపై విచారణ జరిపిస్తాం...హోంమంత్రి మహమూద్ ఆలీ...**

భారీ అగ్ని ప్రమాదం సంభవించిన భవనాన్ని హోంమంత్రి మహమూద్ ఆలీ గురువారం సాయంత్రం సందర్శించారు.అక్కడికి చేరుకున్నాక పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంటలు అదుపులోకి వచ్చిన తరువాత ఈ ఘటనపై విచారణ జరిపిస్తాం అని అన్నారు.మంటలు వ్యాపించకుండా రక్షణ చర్యలు తీసుకుంటున్నారని,అన్నారు.మంటలు 80శాతం అదుపులోకి వచ్చాయని, మరికొద్ది సేపటిలో మంటలు పూర్తిస్థాయిలో అదుపులోకి వచ్చే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు.ప్లాస్టిక్ వస్తువులు,రసాయనాల వల్లే మంటలు వచ్చాయన్నారు.ఇద్దరి ఆచూకి మాత్రం తెలియడం లేదన్నారు.ఇప్పటి వరకు అగ్ని ప్రమాదంలో ఎవరూ చనిపోలేదని హోంమంత్రి మహమూద్ ఆలీ అన్నారు.

**ఇళ్ల మధ్య గోదాంలు,పరిశ్రమల వల్లే ఇలాంటి ఘటనలు.**

అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సహాయక చర్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల మధ్య గోదాంలు,పరిశ్రమలు ఉండటం వల్ల ఇలాంటి భారీ ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు.ఈ ప్రమాదంలో ఇప్పటి వరకూ ఎవరూ గాయపడలేదన్నారు.భవనంపై చిక్కుకున్న ఐదుగురిని సిబ్బంది సురక్షితంగా కాపాడారని చెప్పారు.దుకాణం లోపల ఇద్దరు చిక్కుకుని ఉన్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని,వారిద్దరి ఆచూకి కోసం చూస్తున్నామన్నారు.సమీపంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు.గత ప్రభుత్వాలు అవగాహనా లోపం వల్లే ఇలా నివాసాల మధ్య గోదాములు,పరిశ్రమలు వచ్చాయని ఇది (30,సంవత్సరాలు)నుంచి అలాగే కొనసాగుతుందన్నారు.ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్న సమయంలో ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంటుందన్నారు.

# ఏదీ 'బహుమానం'?

>> మంది వరకు భక్తులు వెంకన్నను దర్శించుకుని, వాహనసేవలు వీక్షించారు. భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీ ఆదాయం కూడా దాదాపు 22కోట్ల రూపా యలు చేకూరింది. 2.50లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పిం చారు. ఇంతమందికీ ఆలయంతో బాటు ఆలయ మాఢ వీధుల్లో, తిరుపతి అలిపిరి వద్ద ఎక్కడా అసౌకర్యం కలగకుండా సేవలందించడంలో టిటిడి ఉద్యోగుల కృషి అభినందనీయం. ఈ స్థాయిలో భక్తులకు సేవలందించడంలో ఉద్యోగుల పనితీరు అభినందనీయమని కూడా అటు పాలకమండలి ఇటు అధికారులు పేర్కొన్నారు. సహజంగానే ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత విడతల వారీగా డిసెంబర్, జనవరి మాసాల రెగ్యులర్ వేతనంతో బాటు బ్రహ్మోత్సవ బహుమానం కూడా అదనంగా విడుదలయ్యేది. అయితే ఇప్పుడు వెంకన్న ఆదాయం కూడా భారీగానే పెరిగింది. గత ఏడాది ఆరేడునెలల ఆదాయమే సుమారు 1,200కోట్ల రూపాయల వరకు లభించింది. ఇలాంటపుడు బ్రహ్మోత్సవ బహుమానం జనవరినెల వేతనంతో అయినా కలిపి విడుదల చేస్తే ఫిబ్రవరి మాసంలో అందుకునే వీలుంటుందనేది ఉద్యోగుల ఆశలు. ఈ విషయంగా ఇప్పటికే టిటిడి ఉద్యోగుల సంఘాల ఐక్యకార్యాచరణ సంఘం నాయకులు టిటిడి ఉన్నతాధికారులను కలసి విజ్ఞప్తి చేశారు. అందరి ఆశలు బ్రహ్మోత్సవ బహుమానంపైనే ఉండటంతో టిటిడి పెద్దల స్పందన కోసం ఎదురుచూస్తున్నారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 67.17 కోట్లు
మరణాలు-67.32 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 134
మరణాలు -0

**తెలంగాణలో**

తాజా కేసులు- 3
మృతులు -0

### రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో
# ఎస్ఆర్ఎం రన్నర్స్




**మంగళగిరి, జనవరి 19, ప్రభాతవార్త :** తెలంగాణాలోని ఖమ్మం పట్టణంలో ఈనెల 13నుంచి 18వరకు యూనివర్సిటీ విద్యార్థులకు జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఏపి ఎస్ఆర్ఎం బాలుర జట్టు రన్నర్స్‌గా నిలిచింది. సెమీ ఫైనల్స్‌లో ఖమ్మం జట్టుపై 3-2 పాయింట్ల తేడాతో విజయం సాధించిన ఏపి ఎస్ఆర్ఎం జట్టు ఫైనల్లో సర్వీసెస్ జట్టుతో తలపడి 5పాయింట్ల తేడాతో ఓటమి పాలై ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ ట్రోఫీని దక్కించుకుంది. రెండు రాష్ట్రాలకు చెందిన 42టీములు పోటీల్లో పాల్గొనగా ఎస్ఆర్ఎం జట్టు ఆడిన ప్రతి మ్యాచ్ లోను ఆధిక్యతను కనబర్చింది. జట్టు కెప్టెన్ గణేష్ సారధ్యంలో క్రీడాకారులు జ్ఞానసాయి కిరణ్, వివేక్, భరద్వాజ్, యశ్వంత్, భువనేష్ లు చాకచక్యంగా ఆడి జట్టును విజయపంధాన నడిపించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల బృందానికి నేతృత్వం వహించిన యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ విజయకుమార్ ఉపాధ్యాయ, మేనేజర్ అబ్దుల్ మోమిన్ ను క్రీడాకారులను యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా, రిజిస్ట్రార్ ప్రేమ్ కుమార్‌లు అభినందించారు.

### సంక్రాంతికి అత్యధిక ఆదాయం సాధించిన జగ్గయ్యపేట ఆర్టీసి డిపో

**జగ్గయ్యపేట, జనవరి 19, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఏపిఎస్ ఆర్టీసి బస్‌డిపో సంక్రాంతి పండుగ సందర్భంగా రూ.19 లక్షల ఆదాయం గడించినట్లు డిపో మేనేజర్ ఎంవి ప్రసాదు శుక్రవారం వెల్లడించారు. డిపో నుండి 34 స్పెషల్ బస్సులను జగ్గయ్యపేట నుండి హైదరాబాద్‌కు, హైదరాబాద్ నుండి జగ్గయ్యపేటకు నడుపటం ద్వారా రూ.5.75 లక్షల ఆదాయం వచ్చిందని, కేవలం బుధవారం డిపో అత్యధికంగా రూ.15.46 లక్షలు సంపాదించటం జరిగిందన్నారు. ఖమ్మంకు ఏర్పాటుచేసిన 15 బస్సుల ఆదాయంతో మొత్తం రూ.19 లక్షలు వచ్చిందని, జగ్గయ్యపేట డిపో చరిత్రలో ఇది కొత్త రికార్డని పేర్కొన్నారు. ఈసందర్భంగా పట్టుదలతో విధులు నిర్వర్తించిన సిబ్బందిని ఆయన అభినందించారు.

### పంచాయత్ సమావేశాలకు
# రాష్ట్ర ప్రతినిధిబృందం

**జగ్గయ్యపేట, జనవరి 19, ప్రభాతవార్త :** అఖిలభారత్ పంచాయితీ పరిషత్ ఈనెల 20, 21వ తేదీల్లో పాట్నాలో జరుపతలబెట్టిన జాతీయస్థాయి కౌన్సిల్ సమావేశాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ పరిషత్ ప్రతినిధి బృందం శుక్రవారం తరలివెళ్ళింది. అఖిలభారత పంచాయితీ పరిషత్ న్యూఢిల్లీ సెక్రటరీ జనరల్ ఎస్ఎస్ విజయమిశ్రా ఆహ్వానం మేరకు ఏపి పంచాయితీ రాజ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపు మునిరెడ్డి పాట్నా చేరుకున్నారు.

ఈసందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏపిలోని స్థానిక సంస్థల సమస్యలపై చర్చించి సలహాలు స్వీకరించి నిధులు, విధులు, హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి గ్రామ పంచాయితీలను బలోపేతం చేయటమే లక్ష్యంగా ఈసమావేశాలు జరుపుతున్నట్లు వివరించారు.

### జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల
# పోస్టర్ల ఆవిష్కరణ



గరికపాడు చెక్‌పోస్టు వద్ద జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**జగ్గయ్యపేట, జనవరి 19, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై గరికపాడు చెక్‌పోస్టు వద్ద గురువారం 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణలో చెక్‌పోస్టు ఇన్‌ఛార్జి శేఖర్, ఎంవిఐ బండారు చల్లారావు, ఏఎంవిఐ, హోమ్‌గార్డు రామకృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా డ్రైవర్లకు ఏర్పాటు చేసిన సదస్సులో చెక్‌పోస్టు అధికారి శేఖర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనం నడుపరాదని, అతి వేగం ప్రమాదకరమని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా ద్విచక్రవాహనాలను నడుపకూడదని, కార్లలో ప్రయాణించేప్పుడు తప్పనిసరిగా సీటుబెల్ట్ ధరించాలని వాహన చోదకులకు సూచనలిచ్చారు. కాగా రోడ్డు భద్రతా వారోత్సవాల్లో జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి, జగ్గయ్యపేట ఎస్ఐ బి వెంకట రామరావు కూడా పాల్గొని పోస్టర్లను విడుదలచేశారు.

### గణతంత్ర దినోత్సవాలు తిలకించేందుకు
# కేవలం 45 వేల మందికి అనుమతి



**న్యూఢిల్లీ, జనవరి 19:** గణతంత్ర దినోత్సవాలకు గాను ఈ ఏడాది సందర్శకుల్లో భారీ కోతను విధించారు. ప్రభుత్వం ఈసారి కేవలం 45 వేలమందిని మాత్రమే వీక్షించేందుకు అనుమతించింది. కొవిడ్‌కుముందు 1.25 లక్షలమంది వరకూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించేవారు. కరోనా తీవ్రస్థాయిలో ఉన్న సమయంలో కేవలం 25 వేలమంది మాత్రమే వచ్చారు. కర్తవ్యపథ్‌ను సందర్శకులకోసం ఉచితంగా అనుమతిస్తారు. ఆరోజు మొత్తం సందర్శకులు రావచ్చు. కొత్త సీటింగ్ ఏర్పాట్లుకూడా ఉన్నాయని జాయింట్ సెక్రటరీరాజేశ్ రంజన్ తెలిపారు. 45వేల సీట్లలో 32 వేలసీట్లు ప్రజలకే కేటాయించినట్లు తెలిపారు. ఈసారి ప్రజల భాగస్వామ్యం ఉండాలన్న లక్ష్యంతో సీట్లను పెంచామన్నారు. రక్షణరంగ కార్యదర్శి గిరిధర్ అరమణే మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ థీమ్ ఈసారి జన్‌భాగీదరి అని అన్నారు. సెంట్రల్ విస్టా ప్రాజెక్టుల కార్మికులు, వారి కుటుంబసభ్యులు, కర్తవ్యపథ్ నిర్వహణ కార్మికులు, పాల బూత్ విక్రేతలు, కూరగాయలు, చిన్న చిన్న కిరాణా విక్రేతలు కూడా ఈసారి ప్రత్యేక ఆహ్వానితులుగా వస్తారని ఆయన తెలిపారు. ఈసారి వివిఐపి కార్డులను భారీగా తగ్గించామన్నారు. అంతకుముందు 50 వేల ఆహ్వానాలు ఇచ్చేవరామని, ఇపుడు 12 వేలకు తగ్గించినట్లు రంజన్ తెలిపారు. పేరేడ్‌మొత్తం మేకిన్‌ఇండియా ఉత్పత్తులపైనే ఉంటుందని, ప్రధాన యుద్ధట్యాంకు ఎన్ఎజి మిసైల్ వ్యవస్థ, బ్రహ్మోస్, ఆకాష్ క్షిపణి, తేలికపాటి ఆధునిక హెలికాప్టర్ వంటివి ఉన్నాయన్నారు. ఈసారి ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా లొసిసి గణతంత్ర దినోత్సవ ప్రత్యేక అతిథిగా వస్తున్నట్లు జాయింట్‌కార్యదర్శి తెలిపారు. 120 మందిసభ్యులున్న ఈజిప్టు మిలిటరీ కూడా కర్తవ్యపథ్‌లో మొదటిసారి పెరేడ్‌లో పాల్గొంటుందని చెప్పారు.

# రూ.150 కోట్లతో హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీస్ సెంటర్ ఏర్పాటు

### అమెరికాలోని ఫీనిక్స్ కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి
### దావోస్‌లో మంత్రి కెటిఆర్ సమక్షంలో ఒప్పందం

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** మరో అంతర్జాతీయ సంస్థ హైదరాబాద్‌లో వ్యాపార కేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఔట్ పేషెంట్ రిహాబిలిటేషన్ థెరపికి అవసరమయ్యే సాఫ్ట్‌వేర్ సేవలను అందించడంలో అంతర్జాతీయంగా పేరున్న వెబ్‌పిటీ సంస్థ హైదరాబాద్‌లో తన గ్లోబల్ కేపబిలిటీస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తుంది. కండరాలు, ఎముకలకు సంబంధించిన సమస్యలతో బాధపడే రోగులకు మరింత మెరుగైన పద్ధతుల్లో రిహాబిలిటేషన్ థెరపీని అందించడానికి వైద్య సంస్థలకు అవసరమయ్యే ఎండ్ టు ఎండ్ సాఫ్ట్‌వేర్ సోల్యుషన్‌ను వెబ్ పిటీ సాఫ్ట్‌వేర్ అందిస్తుంది.

2008లో అమెరికాలోని ఫీనిక్స్ కేంద్రంగా ప్రారంభమయ్యే వెబ్‌పిటీ సాఫ్ట్‌వేర్‌కు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతుంది. వెబ్‌పిటీ సిఈఓ ఆప్లే గ్లోవర్, చీఫ్ అపరేటింగ్ ఆఫీసర్ పాల్ షుగా, సమ్మిత్ కన్సల్టింగ్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు, సీఈఓ సందీప్ శర్మ, మంత్రి కెటిఆర్ ఐటి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, తెలంగాణ ప్రభుత్వ లైఫ్ సైన్సెస్ డైరక్టర్ శక్తి ఎం నాగప్పన్‌తో దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో సమావేశమయ్యారను. తమ విస్తరణ ప్రణాళికలను చర్చించారు.

రిహాబిటిలిటేషన్ థెరపినీ మరింత సులభతరం చేయడమే వెబ్‌పిటీ లక్ష్యం అని సిఈఓ ఆప్టే గ్లోవర్ అన్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఇండియాలో తన వ్యాపార విస్తృతిని పెంచుకునే వ్యూహంలో భాగంగా గ్లోబల్ కేపబిలిటీస్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కండరాలు, ఎముకలకు సంబందించి వ్యాధులతో బాధపడే రోగులకు అందించే రిహాబిలిటేషన్ థెరపికి మరింత సాధికారత కల్పించే లక్ష్యంగా హైదరాబాద్ కేంద్రం పనిచేస్తుందని ఆప్టే స్పష్టం చేశారు. రూ.150కోట్ల రూపాయలతో హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీస్ కేంద్రం ఏర్పాటు చేస్తున్న వెబ్ పిటీకి మంత్రి కెటిఆర్ దన్యవాదాలు తెలిపారు.

వెబ్‌పిటీ విజయాల్లో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామిగా ఉంటుందని హామి ఇచ్చారు. ప్రతిభావంతమైన మానవ వనరులు, సమర్థ, సుస్థిర ప్రభుత్వం, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కలిగిన నగరం అయినందునే తమ గ్లోబల్ కేపబిలిటీస్ సెంటర్‌ను వెబ్‌పిటీ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తుందన్నారు.

లైఫ్ సైన్సెస్ హబ్ ఆఫ్ ఆసియాగా హైదరాబాద్ ఎదుగుతున్న వైనానికి ఇది మరో నిదర్శనం అన్నారు. గ్లోబల్ కెపబిలిటీస్ సెంటర్ ఏర్పాటు కోసం వెబ్‌పిటీతో కలిసి పనిచేస్తు న్నామని సమ్మిత్ కన్సల్టింగ్ సర్వీసెస్ సిఈఓ సందీప్ శర్మ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం కార్యకలాపాల నిర్వహణలో ప్రతిభావంతులైన మానవ వనరులను ఆకర్షించడంలో సమ్మిత్ కన్సల్టింగ్ సర్వీసెస్ సహాయ పడుతుందన్నారు.

# ఉసేన్‌బోల్ట్ ఖాతా నుంచి 103 కోట్లు మాయం!




**కింగ్‌స్టన్, జనవరి 19:** ప్రపంచంలోనే అత్యంత వేగ వంతమైన స్ప్రింటర్ ఒలింపిక్ వీరుడు ఉసేన్‌బోల్ట్‌కు అత్యంత ఆశ్చర్యకరమైన అనుభవం ఎదురయింది. ఉసేన్‌బోల్ట్ ఒక ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలో పెట్టుబడి ఖాతాను కొనసాగి స్తున్నాడు. జమైకాకు చెందిన ఆ సంస్థపేరు స్టాక్స్ అండ్ సెక్యూరిటీస్. బోల్ట్ రిటైర్మెంట్, జీవితకాలపు సేవింగ్స్ కేటగిరీలో ఆ ఖాతాను తెరిచాడు. అయితే ఆ ఖాతానుంచి అనూహ్యరీతిలో 103 కోట్ల రూపాయలు మాయం అయినట్లు ఇటీవలే గుర్తించారు. ఈ ఖాతాలో 12.8 మిలియన్ డాలర్లు ఉండాలి. కానీ కొన్ని రోజుల కిందటచూస్తే కేవలం 12 వేల డాలర్లుమాత్రమే ఉన్నాయి. దీనిపై స్టాక్స్ అండ్ సెక్యూరిటీస్ సంస్థ దర్యాప్తుసంస్థలకు ఫిర్యాదు చేసింది. కంపెనీ మాజీ ఉద్యోగి ఈమోసానికి పాల్పడినట్లు వెల్లడి అయింది. దాంతో ఆ డబ్బును తిరిగి ఇచ్చేయాలంటూబోల్ట్ న్యాయవాదులు ఆమాజీ ఉద్యోగికి పదిరోజుల గడువుపెట్టారు. లేకుండా న్యాయపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉసేన్‌బోల్ట్ ఒక్కడి ఖాతాలోనేకాదు. ఇంకా 29 మంది ఖాతాల్లో నగదు మాయమైనట్లు గుర్తించారు. ఈఉదంతాన్ని జమైకా ప్రభుత్వం తీవ్రంగాపరిగణిస్తోందని దేశ ఆర్థిక మంత్రి నిగెల్ క్లార్క్ తెలిపారు. అటు స్టాక్స్ అండ్ సెక్యూరిటీసంస్థ తన ఖాతాదారుల ఆర్థిక భద్రతను కాపాడటంలో విఫలం అయిందంటూ ప్రభుత్వం ఆసంస్థను తాత్కాలికంగా స్వాధీనం చేసుకుంది.

# అటవీశాఖ ప్రజలకు మరింత చేరువ కావాలి



### మంగళగిరిలో రాష్ట్ర అటవీశాఖ నూతన కార్యాలయం ప్రారంభం
### చంద్రబాబు,పవన్ ఎన్ని దూషణలు చేసినా దాన్ని ఆశీర్వాదంగానే తీసుకుంటాం: మంత్రి పెద్దిరెడ్డి

**మంగళగిరి, జనవరి 19, ప్రభాతవార్త :** మంగళగిరిలో రాష్ట్ర అటవీశాఖ నూతన కార్యాలయం అరణ్యభవన్‌ను గురువారం రాష్ట్ర అటవీ, ఇంధన, పర్యావరణం, శాస్త్ర-సాంకేతిక, గనులశాక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...అటవీశాఖ నూతన భవనాన్ని మంగళగిరిలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రానున్నరోజుల్లో అటవీశాఖ ప్రజలకు మరింత చేరువ కావాలని, తన పనితీరును మరింత మెరుగు పర్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ...రాష్ట్రంలో వైఎస్ జగన్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ప్రతి కుటుంబానికి మేలు చేయాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ పనిచేస్తున్నా రన్నారు. ప్రజాస్వామ్యయుతంగా, ప్రజలకు మేలు చేసేలా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు ఈ పాలనను నియంత పాలన అని విమర్శించడం విడ్డూరంగా ఉందని వారి దూషణలను ఆశీర్వాదంగా తీసుకుంటామని అన్నారు. ప్రజల ఆశీస్సులతో జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. అయ్యన్న పాత్రుడికి పోయేకాలం దాపురించిందని, ముఖ్యమంత్రిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలా మాట్లాడేవారికి త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. అరణ్యభవన్ ప్రారంభోత్సవంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్, అటవీదళాల అధిపతి వై.మదుసూదన్‌రెడ్డి, పలువురు అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ముస్లింలను నమ్మించి వంచించిన జగన్ ప్రభుత్వం



విలేకరులతో మాట్లాడుతున్న తెలుగుదేశం ముస్లిం మైనార్టీ నాయకులు

**జగ్గయ్యపేట, జనవరి 19, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముస్లింలను నమ్మించి వంచించారని, ఓటు బ్యాంక్‌గా ముస్లింలను ఎవరు వాడుకున్నారో అందరికీ తెలుసునని తెలుగుదేశం ముస్లిం మైనార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ముస్లింలకు ఈప్రభుత్వం ఎన్ని కార్పొరేషన్ లోన్లు ఇచ్చారు, ఎన్ని మసీదులకు మరమత్తులు చేయించారు, ఎన్ని షాదీఖానాలు నిర్మించారు, ఎంతమందికి రంజాన్ తోఫా ఇచ్చారు, ఎవరిని విదేశీ విద్యా పథకం ద్వారా విదేశాలకు పంపారో వైఎస్ఆర్‌సిపి ముస్లిం మైనార్టీ నాయకులు చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక ఇస్లామిక్ బ్యాంక్ నిర్మిస్తామన్న నేటి పాలకులు ఇస్లామిక్ బ్యాంక్ ఎక్కడుందో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి మైనార్టీ నాయకులు తెలుపగలరా అంటూ నిగ్గదీశారు. రూ.80 లక్షలు మంజూరైనాయని, త్వరలో పనులకు శంకుస్థాపన చేస్తామని, జిఓ కాపీని పత్రికల ద్వారా తెలిపి పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేయాలిగాని ప్రగల్బాలు పలుక తగదని విమర్శించారు.

రంజాన్ సమయంలో ఈద్‌గా వద్ద ముస్లింల షెడ్ నిర్మాణానికి వక్ఫ్‌బోర్డు ద్వారా రూ.10 లక్షలు మంజూరు చేయిస్తామని ఇచ్చిన హామీని గాలికి వదిలివేశారని, పట్టణంలోని షాదీఖానా శిధిలావస్థకు చేరుకోవడాన్కి మీరు కారకులు కారా అంటూ ప్రశ్నించారు. పట్టణంలో 7 వేల వరకు ఉన్న ముస్లిం సోదరులకు ఛైర్మన్ పదవిని ఇవ్వాల్సిందిపోయి వైస్‌ఛైర్మన్ పదవి ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ముస్లిం మైనార్టీలకు చంద్రబాబు అమలుచేసిన పథకాల జాబితాను వివరించారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ సత్తార్, మాజీ జామియా మసీదు ఛైర్మన్ సయ్యద్ అన్వర్, విజయవాడ పార్లమెంటరీ ముస్లిం సీనియర్ నాయకులు అక్బర్, ఉమర్, హుస్సేన్, మున్సిపల్ కౌన్సిలర్లు గొట్టె నాగరాజు, నకిరికంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



సిఎం జగన్‌తో ఎన్జీఓల నాయకులు

### సిఎం జగన్‌ను కలిసిన ఎన్జీఓల
# అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

### ఉద్యోగుల సమస్యలపై గవర్నర్‌ను కలవడం తప్పన్న ఎన్జీఓనేతలు

**విజయవాడ, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రిని ఎన్జీవోస్ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు గురువారం కలుసుకున్నారు. శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కేవి శివారెడ్డి, కార్యవర్గ సభ్యులు పి.పురుషోత్తం నాయుడు, డివి రమణ, పి.కృష్ణ, సిహెచ్ శ్రీనివాసరావు, ప్రభుత్వ సలహదారు(ఉద్యోగుల సంక్షేమం) ఇతరులతో కలిసి తాడేపల్లిలోని సిఎం మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌ను కలుసుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, సత్కరించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సిఎం జగన్ అభినందించారు, అనంతరం ఉద్యోగుల సంఘం నాయకులు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తానన్న మూడు డిఎల్లో ఒక డిఎను వెంటనే విడుదల చేస్తామని సిఎం హామీ నిచ్చారన్నారు. ఉద్యోగుల వేతనాలు, పెన్షనర్ల పెన్షన్ వెంటనే జమచేయాలని సిఎం జగన్ కోరారు. జీపీఎఫ్. ఏపీజీఎల్ఐసీ. సరండర్ లీవులు దాదాపు ఏడాదిగా పెండింగ్‌లో ఉన్నా వాటిని ప్రభుత్వం వెంటనే తమకు చెల్లించాలన్నారు. 11 పిఆర్సీలో జరిగిన నష్టాన్ని 12వ పిఆర్సీలోనైనా న్యాయం చేయాలని అడిగామన్నారు. తమ సంఘం ప్రభుత్వంపై ఘర్షణకు దిగే అవసరంలేదన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమిస్తామన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశలో తమ ప్రయత్నం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉద్యోగుల సమస్యలపై నేడు గవర్నర్‌ను కలవడం తప్పన్నారు. చట్టాన్ని అనుసరించి అలా చేస్తే సంఘాన్ని రద్దు చేస్తారన్నారు. ఇప్పటి వరకు ఆ సంఘం చర్యలను సహించామని, ఇకముందు సహించమన్నారు.

# విద్య ద్వారానే అసమానతల కట్టడి

### తమిళనాడు విట్ ఛాన్సలర్ డా.విశ్వనాధన్ వెల్లడి
### విద్యా విషయక అంశాల్లో ఏఎన్‌యుతో ఎంఓయు



ఎంఓయు పత్రాలను మార్చుకుంటున్న డా॥ విశ్వనాథన్, ఏఎన్‌యు విసి ఆచార్య రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 19, ప్రభాతవార్త:** భారతదేశంలో రోజురోజుకు అసమానతలు పెరుగుతున్నాయని అది సమాజ అభివృద్ధికి చేటుగా ఉందని వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) ఛాన్సలర్, తమిళనాడు మాజీ మంత్రి డా॥ జి. విశ్వనాధన్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గురువారం నూతనంగా యూనివర్సిటీకి వచ్చిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న విశ్వనాథన్ మాట్లాడుతూ తాను చిన్న మధ్యతరగతి రైతు కుటుంబంనుంచి వచ్చిన వ్యక్తిగా గుర్తుచేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాక ముందూ వచ్చిన తర్వాత కూడా అసమానతలు ఉంటూనే ఉన్నాయన్నారు. అసమానతలకు అసలు కారణం నిరక్షరాస్యతఅని, రెండోది పేదరికం అని పేర్కొన్నారు. అసమానతలు పోవాలన్నా, పేదరికం రూపుమాపాలన్నా దానికి ప్రధాన ఆయుధం విద్య మాత్రమే అన్నారు. విద్య ద్వారానే అన్ని సాధ్యమౌతాయని అన్నారు. నేటి యువత పాత్ర దేశాభివృద్ధికి ఎంతో విలువైనదన్నారు. అటువంటి యువత తమ చేతుల్లోని భవితను కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తద్వారా వ్యక్తిగత వృద్ధి, సమాజ అభ్యున్నతి, దేశాభివృద్ధి సాధ్యపడతాయని సూచించారు. చాలా మంది వ్యసనాలకు పాల్పడి వారి ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని అటువంటి వాటిని దూరం పెట్టాలన్నారు. వృధాను అరికట్టినపుడే సంపద పెరుగుతుందన్నారు. 1960-70 నుంచి చూసుకుంటే దేశం ఆర్థికంగా ఎదుగుతున్నా పేదరికం కూడా అంతేస్థాయిలో ఉందని వివరించారు. అప్పట్లో 12శాతం సంపద ఉంటే నేడు 6శాతం మాత్రమే అన్నారు. పేదరికం బీహార్‌లో 52శాతం, యు.పి.రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో 25-35శాతం, తమిళనాడు 5శాతం, ఏపి, తెలంగాణలలో 15శాతం వరకు ఉన్నట్లుగణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. పేదరికం పోవాలంటే ప్రతీ కుటుంబంలో అక్షరాస్యత పెరగాలని అదీ కూడా ఉన్నత విద్య ముఖ్యంగా ఉండాలన్నారు. ఉన్నతవిద్య ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. తమ విట్ విశ్వవిద్యాలయం నుంచి గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గురువులను గౌరవించాలని, అప్పుడే క్రమశిక్షణతోపాటు నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఒక ఉన్నత విశ్వవిద్యాలయంగా విరాజిల్లుతోందని కొనియాడారు. అందులోభాగంగా విద్య, విషయక అంశాల్లో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. విట్ ఏపి వీసి ఆచార్య ఎస్.వి.కోటా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు అనుబంధ నైపుణ్యాల్లో అవగాహన ఉండాలన్నారు. ఏఎన్‌యు వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ ఏఎన్‌యులో విద్యార్థులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నామన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి దోహదపడే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులోభాగంగా సినీ ప్రముఖులైన మెగాస్టార్ చిరంజీవి, సూపర్‌స్టార్ రజనీకాంత్, విజయ్, సూర్యలను సంప్రదిస్తున్నామని త్వరలో వారిని వర్సిటీకి తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిద్దయ్య, డీన్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో 95 పదోతరగతి పరీక్షాకేంద్రాలు

### జిల్లా విద్యాధికారి డా.పి.రమేష్



జెడ్డంగి ఆశ్రమ స్కల్‌రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా విద్యాధికారి డా. పి. రమేష్

**రాజవొమ్మంగి, జనవరి 19, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈఏడాది 95 పరీక్షాకేంద్రాల్లో 255 వివిద యాజమాన్య ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న సుమారు 11,588 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదోతరగతి పరీక్షలను వ్రాయనున్నట్లు జిల్లా విద్యాధికారి డా.పి.రమేష్ తెలిపారు. పదోతరగతి పరీక్షా పత్రాలను 22 ప్రాంతాలుల్లో భద్రపర్చనున్నామని అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండలంలో జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి నాడు.నేడు పనులపై ఆరా తీసారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరుని చూసారు. 30శాతం విద్యార్థులు హాజరయినట్లు హెచ్ఎం. ముంగారి త్రిమూర్తులు తెలిపారు. జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలల్లో పదోతరగతి పరీక్షా కేంద్ర నిర్వహణలో గదులను పరిశీలించారు. బోర్నగూడెం, జెడ్డంగి ఆశ్రమపాఠశాలలు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 120 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదోతరగతి పరీక్షలను ఈ కేంద్రంలో వ్రాయనున్నారని ప్రధానోపాధ్యాయురాలు వారాతి శైలజ డిఇఓకు తెలిపారు. ఉపాధ్యాయులు హాజరుని చూసారు. పదోతరగతి ఫలితాలుల్లో నూరుశాతం ఉత్తీర్ణత కావాలని హెచ్ఎం వారాతి శైలజకు సూచించారు. ఉత్తీర్ణత తగ్గితే సబ్జెక్ట్ టీచర్లుకు చర్యలు ఉంటాయన్నారు.


వార్త

మూర్ఖులు స్వీయానుభవం ద్వారా మాత్రమే తెలుసుకుంటారు.
-బెంజమిన్ ఫ్రాంక్లిన్

# ఈశాన్యాన మోగిన ఎన్నికల నగారా

ఈశాన్యంలో ఎన్నికల నగారా మోగించడంతో దేశంలో రాజకీయ వేడికి ఎన్నికల కమిషన్ శ్రీకారం చుట్టింది. ఈశాన్య భారతంలోని మూడు రాష్ట్రాలకు ఎన్నికల కమిషన్ బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల వివరాలను కేంద్ర ఎన్నికల కమిషన్ బుధవారం విలేకరుల సమావేశంలో షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీంతో రాజకీయ పార్టీలు ఎన్నికల గోదాలో దిగేందుకు సమాయత్తం అవుతున్నాయి. ఒక్కొక్క రాష్ట్రంలో అరవై చొప్పున మూడు రాష్ట్రాల్లోనూ 180 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వాస్తవంగా చూస్తే ఆ మూడు రాష్ట్రాలు చాలా చిన్నవనే చెప్పొచ్చు.కానీ వాటి ఫలితాలు రాబోయే సాధారణ ఎన్నికలతోపాటు ఈ యేడాది చివరిలోగా జరగనున్న మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మిజోరం, తెలంగాణ తదితర ఆరు రాష్ట్రాల ఎన్నికలపై ప్రభావం చూపుతుందనే కారణంతో అన్ని పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాకరంగా తీసుకుంటు న్నాయి. మూడు రాష్ట్రాల్లో కలిపి మొత్తం 63లక్షలకుపైగా ఓటర్లు ఉండగా అత్యధికంగా త్రిపురలో 28లక్షల 23వేల మంది ఉన్నారు. మేఘాలయాలో 21లక్షల 64వేలు కాగా, నాగాలాండ్‌లో 13లక్షల 17వేలు మాత్రమే ఉన్నారు. మూడు రాష్ట్రాల్లో కలిపి ఒక లక్షా 17వేల 850మంది కొత్త ఓటర్లు తొలిసారి తమ ఓటును వినియోగించబోతున్నారు. రాజకీయంగా పరిశీలిస్తే ప్రస్తుతం ఈ మూడు ఈశాన్య రాష్ట్రాలు బిజెపి పాలనలోనే ఉన్నాయి. త్రిపురలో బిజెపి సొంతగా ప్రభుత్వం ఏర్పాటు చేయగా మిగతా రెండు రాష్ట్రాలు అధికార సంకీర్ణంలో మైనార్టీ భాగస్వామం ఉంది. రాష్ట్రాల వారీగా చూస్తే త్రిపురలో దాదాపు రెండున్నర దశాబ్దాల పాటు వామపక్షాలకే అక్కడి ప్రజలు పట్టం కట్టారు. 2018లో మొదటిసారిగా బిజెపి అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది. త్రిపురలోని మొత్తం 60 స్థానాల్లోకుగాను 33 స్థానాలు కైవసం చేసుకొని బిజెపి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. సిపిఎం 15 శాతం, బిజెపి మిత్రపక్షమైన గిరిజన పార్టీ ఇండియన్ జినసస్ పీపుల్స్ ఫ్రంట్ త్రిపుర నాలుగు స్థానాలు దక్కించుకోగా కాంగ్రెస్ కేవలం ఒకే ఒక స్థానానికి పరిమితమయింది. బిజెపి అధికార పగ్గాలు చేపటగానే బిప్లవ్‌దేబ్ సిఎంగా పగ్గాలు చేపట్టారు. అయితే ఆయన పనితీరు ఆశించినంత మేర ఉండడం లేదని, 2022లో ఆయనను తొలగించి డాక్టర్ మానిక్‌సాహును బిజెపి అధిష్టానం ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టింది. ఆయన కూడా తీవ్రమైన అసంతృప్తిని ఎదుర్కొంటున్నారు. పరిస్థితి అంత సజావుగా లేకపోవడంతో అసమ్మతిని చల్లార్చేందుకు, పార్టీని ఐక్యంగా ఉంచేందుకు ఇటీవల కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆ రాష్ట్రంలో పర్యటించారు. జనవిశ్వాస్ యాత్రకు జెండా ఊపి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మరోవైపు సిపిఎం గత ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకొని హోరాహోరీగా పోరాడినా ఫలితం లేకుండాపోయింది. ఈసారి కూడా రెండు పార్టీలు కలిసే పోటీకి సంసిద్ధమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇక తృణమూల్ మాజీ కాంగ్రెస్ నాయకురాలు సుస్మితదేవ్‌పైనే ఆశలు పెట్టుకున్నది. ఇక మేఘాలయాలో మొత్తం 60 సీట్లలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇరవై స్థానాలు గెలిచి ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి20) తృణమూల్ 9,యూడీపీ 8, బిజెపి కేవలం రెండు సీట్లు మాత్రమే దక్కించుకున్నది.ఎన్‌పిపి,యూడీపీ, బిజెపి కలయికతో మేఘాలయ డెమోక్రటిక్ అలయన్స్ పేరుతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. ఎన్‌పిపి నేత కాన్రాడ్ సల్మాన్ ముఖ్యమంత్రి అయ్యారు. అనంతరం పన్నెండు మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాజీ సిఎం ముకుల్‌సంగ్మా ఎన్‌సిపిలో చేరడంతో అది ప్రధాన పార్టీగా అవతరించింది. ఎమ్మెల్యేల మూకుమ్మడి రాజీనామాతో ప్రస్తుతం 18 అసెంబ్లీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. చిన్న రాష్ట్రమైనా కప్పదాట్లకు అంతేలేకుండాపోతున్నది. ఈసారి పోటీకూడా ఎలా ఉంటుందో, ఎవరు ఏపక్షంలో ఉంటారో చెప్పలేని పరిస్థితి. ఇక నాగాలాండ్‌లో యునైటెడ్ డెమోక్రటిక్ అలయన్స్ పేరుతో బిజెపి, నేషనల్ డెమోక్రటిక్ ప్రోగ్రేసివ్ పార్టీ నాగా పీపుల్స్‌ఫ్రంట్ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఎన్‌డిపిపి నేత నిపురియో ముఖ్యమంత్రిగా ఉన్నారు. గత ఎన్నికల్లో 26 సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా నిలిచిన ఎన్‌పిఎఫ్ కూడా సంకీర్ణంలో చేరిపోవడంతో ఆ రాష్ట్రంలో ప్రతిపక్షమే లేదని చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో మూడు రాష్ట్రాల ఎన్నికలు హోరాహోరీగా సాగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కోల్పోయిన తమ వైభవాన్ని తిరిగి సంపాదించేందుకు కాంగ్రెస్ సర్వశక్తులొడ్డేందుకు ప్రయత్నం చేస్తున్నది. అందుకోసం హస్తినలోని అధిష్టానవర్గం గత రెండు నెలలుగానే పావులు కదుపుతున్నది. సీనియర్ నేతలను అక్కడికి పంపించి పార్టీలో ఉన్న అంతర్గత వివాదాలను, ముఖ్యంగా పార్టీ వీడిపోయిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇక పశ్చిమబెంగాల్ బయట పట్టుసాధించే ప్రయత్నంలో మమతాబెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాకరంగా తీసుకుంటున్నది. పశ్చిమబెంగాల్‌లోనే కాదు తమ పార్టీ ప్రాబల్యం ఇతర ప్రాంతాలకు విస్తరించే దిశగా అడుగులు వేసేందుకు ఈ ఎన్నికలను ఉపయోగించుకోబోతున్నారు. 2024లో జరగబోయే సాధారణ ఎన్నికలతోపాటు ఈ యేడాది చివర జరగబోయే మరో ఆరురాష్ట్రాల ఎన్నికలకు ఇది సెమీఫైనల్‌గా భావిస్తుండడంతో అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాకరంగా తీసుకుంటున్నాయి. ఎన్నికల ముందు, తర్వాత కప్పదాట్లు కూడా భారీగానే ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు. ఆశ్చర్యపరిచేవాడు మేధావి.



డేవిడ్ మెకాలే

## ప్రజావాక్కు



### బస్సుల సంఖ్యను పెంచాలి

రాష్ట్రప్రజలు ఆర్టీసీ బస్సు ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఆర్టీసీబస్సును కదిలేదేవాలయంలా భావిస్తారు ప్రయాణికులు. ఆర్టీసీల అభివృద్ధికి ప్రజలు ఇచ్చినసహకారం ఎంతో ఉంది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వంతో విలీనంతో ఆర్టీసీ కార్మికులు,ఉద్యోగులు ఎన్నోహక్కులను కోల్పోయారు. ఉదాహరణకు ఒక వేతన ఒప్పందాన్ని సైతం నష్టపోయారు. రివర్స్ పిఆర్సీ కారణంగా ప్రతి ఒక్కరు 20 శాతానికిపైగా వేతనాలను కోల్పోయారు. మిగితా ప్రభుత్వ ఉద్యోగుల కంటే అనేక పారామీటర్లలో ఎంతో ముందడుగులో ఉంటూ, ఆర్టీసీ ఉద్యోగులు రేయింబవళ్లు శ్రమిస్తున్నాబోనస్‌లను ప్రభుత్వం వర్తింపచేయలేదు. విలీనం తర్వాత వెంటనే విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామన్న ప్రభుత్వ వాగ్దానం ఇప్పటివరకు నెరవేర్చలేదు.నేడు రవాణా రంగంలోయేటా 16శాతంకొత్త బస్సులుడిమాండ్ పెరుగుతోందని కేంద్రప్రభుత్వ రవాణా మంత్రిత్వ శాఖ ఇటీవల అంచనా వేసింది. మన రాష్ట్ర ప్రజలకు ఇప్పుడున్న బస్సులు ఏమాత్రం సరిపోవు సరికదా కొత్తగా కనీసం 30వేల బస్సులు అవసరం ఉంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వేళపాళ లేని నీటి సరఫరా

నేడు పట్టణప్రాంతాల్లో కొన్నిచోట్ల మున్సిపల్ అధికారులు తాగునీటిని ప్రజలు నిద్రించే వేళల్లో ఇస్తున్నారు. ఉదాహరణకు గుంటూరు బ్రాడీపేట వంటి ప్రాంతాల్లో అర్ధరాత్రి 1.30నుండి తెల్లవారుజామున 4.30 వరకు ఇస్తున్నారు. అర్ధరాత్రి సమయాల్లో నిత్యం మేల్కొని ఉండటం కూడా అసాధ్యం. కనుక వాడకందారులు, ఆ అర్ధరాత్రి మోటార్ స్విచ్ వేసి పడుకుంటే ట్యాంకులు నిండి నీరు వృధాగా పోవటమేగాకఅనవసర విద్యుత్ వినియోగం, కాలుష్యాలు కూడా పెరిగిపోతున్నాయి. కనుక ప్రజలకు తీవ్ర అసౌకర్యంగాఉన్న ఈ అర్ధరాత్రి సమయాలను మార్చి ఉదయం, సాయంత్రం వేళల్లో నీటిని సరఫరా చేయాలి.

-ఎ. రాజేష్, హైదరాబాద్

### ప్రభుత్వ బడులకు సౌరవిద్యుత్

తెలంగాణలో మన ఊరు-మనబడి అభివృద్ధి పనులు చేపట్టిన పాఠశాలల్లో సౌర విద్యుత్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. పాఠశాల గదులపై సౌర ఫలకలు ఏర్పాటు చేసి రెండు కిలో వాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నారు. పాఠశాలల్లో విద్యుత్ నిర్వహణ భారాన్ని తగ్గించేందుకు ఈ చర్య ఎంతగానో ఉపయోగపడుతుంది.

-జి. నవీన్, హైదరాబాద్

### రోడ్డుపక్కన బావులతో ప్రమాదాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో రహదారుల వెంబడి ఉన్నటువంటి బావులు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు జరిగి బావిలో పడి మృత్యువాతపడుతున్న సంఘటనలు కోకొల్లలు. రహదారుల వెంట ఉన్నటువంటి బావులలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంవల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా మూలమలుపు వద్ద చెట్లు పెరిగి బావులు కనిపించకుండాపోవడంతోవాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపక్కన గల బావుల వద్ద హెచ్చరికలు బోర్డులు ఏర్పాటు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్,భూపాలపల్లిజిల్లా

### ఆర్‌విఎంతో చిక్కులు

వలస కార్మికులు తాము నివసిస్తున్న చోటు నుంచి రిమోట్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటు వేసే విధానాన్ని ఎటువంటి చర్చ లేకుండానే ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా ఆమోదించడం మంచి సాంప్రదాయం కాదు. దేశంలో 30 కోట్ల మంది వరకూ ఉన్న వలస కార్మికులు ఓటుహక్కు వినియోగించుకోలేకపోతున్నారని, వారందరినీ ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేసి, ఓటింగ్ శాతాన్ని మెరుగుపరించేందుకే ఆర్‌విఎం అన్న ఇసి వాదనను విపక్షాలన్నీ వ్యతిరేకిస్తూ ఉద్యమబాట పడుతున్నాయి. అసలు రాజకీయ పార్టీలతో ఎటువంటి చర్చపెట్టకుండా ఆర్‌విఎంను ఒక్కసారిగా ముందుకుతేవడం వెనుకున్న కారణాలేమిటనే ప్రశ్నకు సైతం ఇసి నుండి సమాధానం కరవైంది. ఇటువంటి అతి ముఖ్యమైన ప్రతిపాదనలలో సమాజంలో అన్ని వర్గాలతో కూలంకషంగా చర్చలుజరిపి ఏకాభిప్రాయ సాధన తర్వాతే అమలు చేయడం ప్రజాస్వామ్యస్ఫూర్తికి చిహ్నంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యంలోఓటింగ్‌శాతంపెరగడంఅవసరమే.అదే సమయంలో అత్యుత్సాహంవల్ల తప్పులు జరగకుండా చూడడం అవసరం.

-సి.సాయి, కోటివీధి, శ్రీకాకుళంజిల్లా

### కల్తీని అరికట్టాలి

దేశంలో విచ్చలవిడిగా వినియోగంలో ఉన్న గ్లైఫోసేట్ వలన కాన్సర్ పెరిగే అవకాశాలు 30శాతం ఉన్నందున దాని వినియోగాన్ని తక్షణం నియంత్రించాలన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం తక్షణం పాటించాలి.పరిశోధనల ప్రకారం గ్లైఫోసేట్‌ను కేవలం తేయాకు తోటల్లో కలుపు నివారణకే అనుమతులివ్వగా, వాటిని బేఖాతరు చేసి కూరగాయలు, పండ్ల తోటలు వంటి సాగుకు అక్రమంగా వినియోగిస్తున్నారు.

-పి.ఆంజనేయులు, వరంగల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక అసమానతలే అసలైన సమస్య

భారతదేశంలోని టాప్ 10 మంది కుబేరుల సంపదపై ఐదు శాతం పన్ను లేదా వంద మంది కుబేరుల సంపదపై 2.5 శాతం పన్ను వసూలుచేస్తే 1.37 లక్షల కోట్లు సమకూరుతుంది. ఈ మొత్తంలో ఇప్పటివరకు పాఠశాలల ముఖం చూడని విద్యార్థుల ఖర్చుకు సరిపోతుంది. 2017-21 మధ్యకాలంలో అదాని ఆర్జించిన లాభాలపై పన్ను వేస్తే 1.79 లక్షల కోట్ల రూపాయలు సమకూరుతుంది. ఈ మొత్తంతో 50 లక్షల మంది ఉపాధ్యాయులను నియమించి వారికి ఒక సంవత్సరం పాటు వేతనాలు చెల్లించవచ్చు. అంటే దేశంలోని అపర కుబేరులపై పన్నులు పెంచడం ద్వారా పెరిగిపోతున్న ఆదాయ అసమానతలను తగ్గించవచ్చునని ఆక్స్‌ఫామ్ నివేదిక అభిప్రాయపడుతుంది.

శ్రీరామ్

దావోస్‌లో 53వ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు జరుగుతున్న నేపథ్యంలో ఆక్స్‌ఫామ్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగాను, భారతదేశంలోనూ ధనిక పేదల మధ్య అంతరాలు పెరుగుతున్నాయని సర్వైవల్ ఆఫ్ రిచెస్ట్ అనే పేరుతో తన నివేదికను విడుదల చేసింది. ధనిక, పేదల మధ్య అంతరాలు ఇదేవిధంగా కొనసాగితే అది ఆర్థిక హింసకి దారితీస్తుందని గత సంవత్సరం విడుదల చేసిన తన ఇనీక్వాలిటీ కిల్స్ అనే నివేదికలో ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌పిజి మోడల్ ఆఫ్ డెవలప్‌మెంట్ ప్రారంభమైన తరువాత ఆర్థిక అసమానతలు మరింత పెరిగినాయి. నూతన ఆర్థిక విధానాలు ప్రాచుర్యంలోకి వచ్చిన తర్వాత పైవర్గాలకు చెందిన ఒక్క శాతం ప్రజల సంపద 20 రెట్లు పెరిగింది. ఆర్థిక అసమానతలు పేదరికానికి కారణమై సమాజంలో ఒక విషయ వలయాన్ని సృష్టిస్తుంది.ఇప్పటికే ప్రపంచంలో ప్రతి నిమిషానికి ఆకలితో 11 మంది, ఆర్థిక అసమానతలతో ప్రతి నాలుగు సెకండ్లకు ఒకరు మరణిస్తున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. జాతి, లింగ, ప్రాంతీయ, కుల, మత, అసమానతల కంటే ఆర్థిక అసమానతలు చాలా ప్రమాదకరమైనవిగా భావించాలి. ఈ ఆర్థిక అసమానతలు సమాజాన్ని రెండు వర్గాలుగా విభజించి ఆ రెండు వర్గాల మధ్య ఐక్యతను దెబ్బతీసి వైషమ్యాలను పెంచుతుంది. కాబట్టి ప్రభుత్వాలు ఆర్థిక సంపద అసమానతలను రూపుమాపడానికి చర్యలు చేపట్టాలి. భారతదేశం పేద ప్రజలు ఉన్న సంపన్న దేశం అనే మాటను ఆక్స్‌ఫామ్ నివేదిక బలపరుస్తున్నట్లుగా కనిపిస్తుంది. అమెరికా చైనాల తర్వాత అత్యధికంగా కుబేరులు ఉన్న మూడవ దేశం భారతదేశమే. భారతదేశంలో 2020లో 102గా ఉన్న కుబేరుల సంఖ్య 2021 నాటికి 142కి 2022 నాటికి 166కి పెరిగిందని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది. అలాగే భారతదేశంలోని ఒక శాతం సంపన్నుల చేతిలో 40 శాతం పైగా సంపద కేంద్రీకృతమై ఉన్నది. దేశంలోని వంద మంది సంపన్నుల మొత్తం సంపద 660 బిలియన్ డాలర్లు అంటే 54 లక్షల కోట్ల రూపాయలు. ఈ మొత్తం భారతదేశ బడ్జెట్ కంటే ఎక్కువ. (2022-23 భారత్ బడ్జెట్ 39 లక్షల కోట్ల రూపాయలు). ప్రపంచ కుబేరులలో రెండవస్థానంలో ఉన్న గౌతమ్ అదాని ఒకరోజు సంపాదన 1612 కోట్ల రూపాయలుగా ఉంటే అదే పేదవాని ఒక రోజు సగటు ఆదాయం కేవలం 150 రూపాయలు.అలాగే ఒక రైతు ఒక రోజు సగటు ఆదాయం 340 రూపాయలు మాత్రమే. 2020-22 మధ్యకాలంలో భారత్‌లోని బిలియనీర్ల సంపద 121 శాతం పెరిగింది. అంటే రోజుకి 368 కోట్లకు పెరిగిందని ఆక్స్‌ఫామ్ తన నివేదికలో వెల్లడించింది. భారతదేశంలోని వ్యవస్థ ధనికులను మరింత ధనికులుగా పేదవారిని మరింత పేదవారిగా మారుస్తుందని ఆక్స్‌ఫామ్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అమితాబ్ బెహర్ అభిప్రాయపడ్డారు. భారతదేశంలో అసమానతలు పెరగడానికి పన్నుల వ్యవస్థతో పాటు కరోనా కూడా ఒక కారణంగా కనిపిస్తుంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సామ్యవాద రీతి సమాజ స్థాపన లక్ష్యంగా ప్రభుత్వరంగాన్ని బలోపేతం చేయడం ప్రైవేట్ రంగాన్ని నియంత్రణలో పెట్టడమే కాదు పేద, ధనికుల మధ్య అంతరాలను తగ్గించడానికి పురోగామి పన్నుల వ్యవస్థను కూడా తీసుకువచ్చారు. కానీ నూతన సరళీకరణ ఆర్థిక విధానాలలో భాగంగా ప్రభుత్వాలు సంక్షేమ భావన నుండి తప్పుకుం



టున్న క్రమంలో ప్రభుత్వాలు పన్నులను అసమానతలను తొలగించే సాధనంగా కాకుండా ఆదాయ వనరుగా భావించడం వలన భారతదేశంలో అసమానతలు మరింత పెరుగుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. 2021-22లో వసూలైన 14.83 లక్షల కోట్ల రూపాయల జిఎస్టీలో 62 శాతం పన్నులు కింది వర్గాలైన 50 శాతం ప్రజల నుండి వచ్చిందే. ఇందుకు భిన్నంగా 10 శాతం పైవర్గాల నుండి వచ్చింది కేవలం మూడు శాతం మాత్రమే. అంటే పన్నుల ద్వారా ముఖ్యంగా పరోక్ష పన్నుల ద్వారా పేదల నుండే ప్రభుత్వాలు ఎక్కువ ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. అంటే ఇలాంటి పన్నుల వ్యవస్థ మరింత అంతరాలను పెంచడానికి దోహదపడుతుంది. భారత్‌లో పేదలు ఎక్కువ పన్ను, సంపన్నులు తక్కువ పన్నులు చెల్లించడాన్ని వైపరీత్యంగానే భావించాలి. ఉచితాలవలన పన్ను చెల్లింపుదారులు బాధపడుతున్నారు. పన్ను చెల్లింపుదారుల ప్రయోజనాలు కాపాడాలని ప్రధాన మంత్రి భావిస్తున్నారు. కానీ వాస్తవంగా పన్ను చెల్లింపుదారులలో పేద ప్రజలే ఎక్కువగా ఉన్నారనే వాస్తవాన్ని ఆక్స్‌ఫామ్ సంస్థ తన నివేదికలో వెల్లడి చేసింది. కరోనా సంక్షోభ సమయంలో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు కుదేలైతే కుబేరులలో సంపద మాత్రం రెట్టింపు అయింది. కొవిడ్ లాంటి విపత్కర పరిస్థితులు బిలియనీర్లకు కల్పతరువుగా కామధేనువుగా మారిపోయినాయి. పేదలు వైరస్ బారినపడి అనారోగ్యంతో లక్షలాదిగా మరణించడమే కాకుండా ఉపాధిని కోల్పోయి కుటుంబాల ఆదాయాన్ని ఛిద్రం చేసింది. కొవిడ్ సమయంలో ఎనభై నాలుగు శాతం కుటుంబాల ఆదాయం తగ్గింది.అలాగే అసంఘటిత రంగంలో పనిచేసే 12 లక్షల మంది ఉపాధిని కోల్పోయారని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తన నివేదికలో పేర్కొంది. భారతదేశంలో అనుసరిస్తున్న పన్నుల విధానం కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న కార్పొరేట్ పన్ను తగ్గింపు లాంటి రాయితీలు ప్రోత్సాహకాలు పేద, ధనికుల మధ్య అంతరాన్ని పెంచుతున్నాయి. కాబట్టి అపర కుబేరులపై మరింత పన్నులు వేయడం ద్వారా సంపద ఆదాయ కార్పొరేటర్ పన్నులు, వారసత్వ ఆస్తిపై వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న భూమిపై పన్నులు పెంచడం ద్వారా సంపదను అపర కుబేరుల వద్ద నుండి వెనుకకు తీసుకువచ్చి పేద ప్రజల సంక్షేమంపై ఖర్చు చేయడం ద్వారా అసమానతలను తగ్గించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయగలమని ఆక్స్‌ఫామ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గాబ్రియాల బుచర్ అభిప్రాయపడినారు. భారతదేశంలోని టాప్ 10 మంది కుబేరుల సంపదపై ఐదు శాతం పన్ను లేదా వంద మంది కుబేరుల సంపదపై 2.5 శాతం పన్ను వసూలుచేస్తే 1.37 లక్షల కోట్లు సమకూరుతుంది. ఈ మొత్తంలో ఇప్పటివరకు పాఠశాలల ముఖం చూడని విద్యార్థుల ఖర్చుకు సరిపోతుంది. 2017-21 మధ్యకాలంలో అదాని ఆర్జించిన లాభాలపై పన్ను వేస్తే 1.79 లక్షల కోట్ల రూపాయలు సమకూరుతుంది. ఈ మొత్తంతో 50 లక్షల మంది ఉపాధ్యాయులను నియమించి వారికి ఒక సంవత్సరం పాటు వేతనాలు చెల్లించవచ్చు. అంటే దేశంలోని అపర కుబేరులపై పన్నులు పెంచడం ద్వారా పెరిగిపోతున్న ఆదాయ అసమానతలను తగ్గించవచ్చునని ఆక్స్‌ఫామ్ నివేదిక అభిప్రాయపడుతుంది. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్‌మెంట్, ఇన్నోవేషన్, ఇంక్లూషన్ లాంటి నాలుగు 'ఐ'లపైనే కాకుండా ఐదవ 'ఐ' అయిన ఇనీక్వాలిటీ రెడక్షన్‌పై ప్రభుత్వం దృష్టిపెడితే నవభారత నిర్మాణం జరిగే అవకాశం లేకపోలేదు. ఆక్స్‌ఫామ్ నివేదికతోనైనా పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఉచితాలుగాభావించకుండా వాటిపై విషం చిమ్మకుండా పేద, ధనికుల మధ్య అంతరాలను తొలగించి సమానత్వ సాధనకోసం ప్రభుత్వాలు మరిన్నిచర్యలు చేపట్టాలి.●

# అంధత్వ నివారణకు 'కంటి వెలుగు'



డా. సంగని మల్లేశ్వర్

అభివృద్ధి చెందుతున్న దేశాలలో అంధత్వానికి గల కారణాలను అన్వేషించి, ఈ ప్రపంచాన్ని చూడలేని అభాగ్యులకు దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో నిర్దేశిత కాలంలో పెద్ద సంఖ్యలో కంటి పరీక్షలు నిర్వహించి కెసిఆర్ కంటి వెలుగు జీవితాల్లో వెలుగు నింపింది. ఈ పథకాన్ని ఆగస్టు 15,2018న మెదక్ జిల్లా మల్కాపూర్‌లో ముఖ్యమంత్రి ప్రారంభించారు. మొదటి దఫాలో857బృందాలతో 1.54 కోట్ల మందికి స్క్రీనింగ్ చేసి, 50 లక్షల కళ్లద్దాలు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ పథకం ఎనిమిది నెలలపాటు నిరవధికంగా కొనసాగింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక కంటి పరీక్షల కార్యక్రమంగా మన్ననలు పొందింది. ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.106 కోట్లు కేటాయించింది. ఈ పథకం ద్వారా ఉచితంగా తెలంగాణలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందచేసింది.కంటి వెలుగు పథకాన్ని జనవరి 18వ తేదీ నుంచి తెలంగాణలో మళ్లీ ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం 200 కోట్లు మంజూరు చేసింది. 100 పనిదినాల్లో పూర్తిచేసి గిన్నిస్‌బుక్‌లో రికార్డు చేయాలని, రెండవ దఫాలో 1500 వైద్యబృందాలకు పెంచింది. కంటి వెలుగు పర్యవేక్షణకు రాష్ట్రస్థాయిలో క్వాలిటీ కంట్రోల్ టీంలను ఏర్పాటు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంధులలో వృద్ధులతోపాటు ఎక్కువగా పిల్లల్లో కూడా అంధత్వం అభివృద్ధి చెందుతున్న దేశాలలో ముఖ్యంగా కనిపిస్తుంది. ప్రపంచంలో ప్రతి ముగ్గురు అంధుల్లో ఒకరు మనదేశంలో ఉన్నారు. భారతదేశంలో 50 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో నాలుగింట ఒకవంతు కంటే ఎక్కువ మంది దృష్టి లోపం ఉన్నవారిలో అంధత్వం ప్రాబల్యం గురించి గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో 4.95మిలియన్ల మంది అంధులు 35మిలియన్ల మంది దృష్టిలోపం,0.24 మిలియన్ల కంటిచూపు లేని పిల్లలు ఉన్నారు. కంటిశుక్లం, వక్రీభవన దోషం భారత



దేశంలో వరుసగా అంధత్వం,దృష్టిలోపానికి ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. అంధత్వాన్ని ముందస్తుగా గుర్తించడం, చికిత్సచేయడం, అంధత్వ నివారణ, నిర్వహణ, నియంత్రణ రంగంలో గత రెండు దశాబ్దాలుగా అమలు చేయబడిన విజన్ 2020 దృష్టి హక్కు నుండి అంధత్వాన్ని పూర్తిగా కాపాడలేకపోయింది. ప్రపంచ అంధుల్లో 35 శాతం మనవారే. రెటీనా మార్పు వలన మనదేశ అంధుల్లో దాదాపు 10 శాతం చూపుపొందవచ్చు. దాదాపు 50వేల మంది ప్రతి సంవత్సరం నేత్రదానం చేస్తున్నారు. కరోనా కారణంగా వర్క్‌ఫ్రం హోం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఆన్‌లైన్ క్లాసులతో విద్యార్థులు ఎక్కువ సమయం పాటు కంప్యూటర్లకు అతుక్కుపోయే పరిస్థితిలో ఇలా అధిక సమయంపాటు స్క్రీన్ల మీద దృష్టి నిలపడం మూలంగా కళ్లు అలసటకు గురవడం, పొడిబారడం లాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అందువల్ల వృద్ధుల కంటే ఎక్కువగా కంటి సమస్యలు ఆన్‌లైన్ తరగతుల వల్ల వచ్చాయనే భావం అందరిలో ఉంది.మనదేశంలో దాదాపు 15 మిలియన్ల అంధులు ఉన్నప్పటికీ ఇందులో ఐదు శాతం మాత్రమే విద్యార్థులు ఉన్నారు. కరోనా కారణంగా వయస్సుతో సంబంధం లేకుండా కళ్లలో పొరల కారణంగా యేటా మూడు మిలియన్ల మంది కంటిచూపు కోల్పోతున్నారనీ జాతీయ ఆరోగ్యసంస్థ గణాంకాలు చెబుతున్నాయి. కరోనా సమయంలో కంటికి సంబంధించిన సమస్యలు తలెత్తినప్పుడు కరోనా సోకుతుందనే భయంతో కంటి వైద్యులను కలవడానికి ఇష్టపడలేదు. ఒమిక్రాన్ కొంత రిలీఫ్ ఇచ్చిన తర్వాత రెక్కాడితే దొక్కాడని జీవితాలు కంటి సమస్యలతో బాధ పడుతున్న చాలామంది ప్రైవేట్ ఆస్పత్రుల్లో పరీక్షలు చేయించుకుంటున్నారు. అంధకారంలో ఉన్న జీవితాలను చక్కదిద్దేందుకు కళ్లద్దాలతోపాటు కంటి ఆపరేషన్ల కోసం క్యూ కడుతున్నట్టు ప్రభుత్వం గుర్తించి అధికారులు ఇచ్చిన రిపోర్టులను పరిగణనలోకి తీసుకున్న సిఎం తెలంగాణలో మళ్లీ కంటి వెలుగు పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. వయసుతో సంబంధం లేకుండా మధుమేహం ఉన్నవారు తప్పనిసరిగా క్రమం తప్పకుండా రెటీనా పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. లేజర్లు, ఇంజెక్షన్లు, రెటీనా సర్జరీల అవసరమున్నవారు వైద్యులను కలిసి చికిత్స తీసుకోవడం ఆలస్యం చేయకూడదు. ఈ సమస్యలను ఆలస్యం చేస్తే వాటి మూలంగా కంటిచూపుతగ్గిపోయి, సరిదిద్దే వీలుండదని కంటి నిపుణులు అభిప్రాయపడ్డారు.నిత్యజీవితంలో మనం తీసుకునే ఆహారపు అలవాట్లు, వ్యక్తుల జీవనశైలి, వారి ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణమైంది.పౌష్టికాహార లోపం మూలంగా దృష్టి మాంద్యంతోపాటు ఇతర వ్యాధులు కలుగుతాయని గ్రహించి,క్షీణించిన కంటి చూపును ఇది పునరుద్ధరించేలా సృష్టించిన అద్భుతమైన పథకంఇంటింటికి కంటి వెలుగు. ●

# భారత్ సత్తా తెలుసుకున్న పాక్

కనుమ ఎల్లారెడ్డి

చాలా రోజులకు పాక్‌కు జ్ఞానోదయం అయింది. పాక్‌కు భారత్ సత్తా ఏమిటో తెలిసొచ్చినట్లు ఉంది. భారత్‌తో మూడు యుద్ధాలు, మొదటి యుద్ధం 1948లోను, తర్వాత 1965లోను, 1971లోనూ యుద్ధం చేసి తీవ్రంగా నష్టపోయామని ఇటీవల పాక్ ప్రధాని షెహబాజ్ చెప్పడం గమనార్హం. ప్రస్తుతం పాక్ పేదరికం, నిరుద్యోగంతో కుంగిపోయి ఉంది. పరిస్థితులు ఇబ్బందికరంగా మారాయి. యుద్ధాల వల్ల ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువ అని, యుద్ధంతో దేశంలోని అన్ని వ్యవస్థలు నాశనమవుతాయని ముఖ్యంగా పౌరుల సంక్షేమం, దేశ భద్రత కరవవుతుందని చాలా ఆలస్యంగా తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఎటువంటి కష్టాలు, అనర్థాలు తెచ్చిందో, తెస్తోందో తెలుస్తోందన్నారు. పేదరికం, నిరుద్యోగంతో తాము కూరుకుపోయామని, దేశాలను రుణం అడుగుతామని, ఏదేశాన్ని అర్థించాలన్నా మనసురావడం లేదని పాక్ ప్రధాని ఆవేదనతో అన్నారు. దక్షిణ ఆసియాలోనే భారత్ బలమైన దేశం. దానికంటే ముందు ఆసియాలోనే కాక ప్రపంచంలోనే ఓ మహత్తర శక్తి భారత్‌ది. భారత్‌తో మేము మూడుసార్లు యుద్ధం చేసి తగిన గుణపాఠం నేర్చుకున్నామని పాక్ ప్రధాని పశ్చాత్తాపం చెందారు. రెండు దేశాల మధ్య కశ్మీర్ సమస్య ఇప్పటికీ సమస్యగానే ఉందని, కశ్మీర్ సమస్య చర్చల ద్వారానే పరిష్కారం చేసుకోవాలనే తలంపుతో ఉన్నామని పాక్ ప్రధాని చెప్పడం చూస్తే, భారత్ అంటే ఓ మంచి అభిప్రాయం కలిగి ఉన్నాడని అర్థం అవుతోంది. రెండు దేశాలు వైషమ్యాలు వీడి కలిస్తే విశ్వయవనికలోనే అది ఓ నూతన శకం అవుతుందని, రెండు దేశాలలో వివిధ రంగాలలో అసమాన ప్రతిభ కలిగిన డాక్టర్లు, ఇంజినీర్లు, మేధావులు ఉన్నారు. దేశానికి వీరే అభివృద్ధి ప్రధాతలని అభిప్రాయపడ్డారు. భారత్‌తో మేము మిత్రత్వం కోరుకుంటున్నామని, కొన్ని పరిస్థితుల వల్ల భారత్‌ను దూరం చేసుకున్నాము కానీ భారత్‌ను ఏనాడూ నిధులు అడగలేదని, అడిగినా భారత్ ఇవ్వడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, మాకే పొరుగుదేశాన్ని అడగాలంటే ఆత్మాభిమానం అడ్డువస్తోందని పాక్ ప్రధాని తీవ్ర ఆవేదనతో చెప్పారు. పాక్‌లో ఒకపక్క ఆకలి,గోధుమ పిండి కొరత, పేదరికం ఇవన్నీ చుట్టుముడుతుంటే, మరోపక్క నిషేధిత ఉగ్రసంస్థ తెహ్రిక్ -ఎ- తాలిబన్ పాకిస్థాన్ తలనొప్పి ఒకపక్క పాక్‌ను అతలాకుతలం చేస్తోంది. నిషేధిత ఉగ్రసంస్థ పేట్రేగిపోవడానికి కారణం పాక్ పాలకులే. వాళ్లను నెత్తిన పెట్టుకోవడంలో వాళ్ల సమాంతర ప్రభుత్వం నడుపుతున్నారు. పాక్‌లో మా మూలాలే ఉండాలనే వారి యోచన. ఇదే పాక్‌ను చాలాదెబ్బ



తీస్తోంది. పైగా ప్రపంచ దేశాలు కూడా పాక్‌ను ఓ ఉగ్రదేశంగా అభివర్ణించాయి. ఉగ్రవాద నిర్మూలనకు మేము కట్టుబడి ఉన్నామనే పాక్ మాటలు నీటి మూటలయ్యాయి. కరుడుగట్టిన ఉగ్రవాదులకు సైతం ఆశ్రయం కల్పించింది పాకిస్థానే. దాన్ని మొగ్గలోనే తుంచి వేస్తుంటే పరిస్థితి ఇంతవరకు రాదు. నేడు ఉగ్రవాద చర్యలు పాక్‌ను అగమ్యగోచరం వైపు నడిపిస్తున్నాయి. ఉగ్రవాదాన్ని ముందు పాక్ అంతం చేస్తేనే కాని తగిన వృద్ధి కనపడదు. నేడు పరిస్థితి అలా తయారుకావడానికి కారణం ఉగ్రవాదమే. పాక్‌లో ప్రస్తుత పరిస్థితులు భయానకం. గోధుమ పిండి కోసం పౌరులు కలియబడటం, ప్రాణాలు పోగొట్టుకోవడం చూస్తుంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం అవుతుంది. అందుకే దేశాలతో చక్కని సహకారం, మైత్రి ఉండాలి అని పాక్ అభిలషిస్తోంది. యుద్ధం వలన దేశాలు నష్టపోవడం, వనరులు దెబ్బతినడం, ముఖ్యంగా పౌరుల జీవన చిత్రం మారిపోవడం, ఆర్థిక పరిస్థితులు దిగజారడం చూసి పాక్‌కు తెలిసి వచ్చినట్లు ఉంది. అందుకే భారత్‌తో పోరు కాకుండా స్నేహాన్ని వాంఛిస్తున్నామని, యుద్ధం తాము కోరుకోవడం లేదని, శాంతికే మా ప్రథమ స్థానమని, గత మూడు యుద్ధాల వలన మేము తగిన మూల్యం చెల్లించుకున్నామని, మరి తెలిసి, తెలిసి భారత్‌తో వైరి పెంచుకోమని, కశ్మీర్ సమస్యను చర్యల ద్వారానే పరిష్కరించుకుంటామని చెప్పడం చూస్తే భారత్ అంటే ఏమిటో పాక్‌కు తెలిసి వచ్చినట్లు ఉంది. ఇప్పటికైనా పాక్ కళ్లు తెరవడం శుభపరిణామం. ఇంతవరకు పాక్‌ను పాలించిన ప్రధానులు ఎవరూ ఇలా మాట్లాడలేదు. చాలా వరకు అందరూ కశ్మీర్ విషయం భారత్‌తో అమీతుమీ తేల్చుకుంటామని చెప్పినవారే. ముఖ్యంగా పాక్ మాజీ ప్రధాని, రెండుసార్లు పాక్ ప్రధానిగా గద్దెనెక్కి బెనజీర్ భుట్టో కశ్మీర్‌ను సాధించుకోవడానికి భారత్‌తో వేయేళ్లు యుద్ధం చేస్తామని చెప్పారు. అయితే భారత్ వారికి తగట్లుగా కాశ్మీర్ ఎప్పుడు భారత్‌లో అంతర్భాగం అని ధీటుగా చెప్పడంతో పాక్ వెనుకంజ వేసింది. కానీ కాశ్మీర్‌లో ఉగ్రచర్యలు పెరగడంతో భారత్ జోక్యం చేసుకోవలసి వచ్చింది. అలా కాశ్మీర్ రెండుదేశాల మధ్య ఓ పరిష్కారం కాని సమస్యగా ఉంది. ఇప్పుడు పాక్‌ప్రధాని మేల్కొని కశ్మీర్ విషయంలో భారత్, పాక్ శాంతియుతంగా పరిష్కరించుకుంటామని, యుద్ధానికి తాము వ్యతిరేకమని,యుద్ధంవల్ల దేశం అస్థిరతతోపాటు, ఆర్థికంగా నష్టపోతుందని చాలా ఆలస్యంగా తెలుసుకుని భారత్‌వైపు శాంతి కోసం చేతులు చాచడం శుభప్రదం. భారత్,పాక్‌ల మధ్య కశ్మీర్ సమస్య ఒక కొలిక్కివచ్చి, కాల్పుల విరమణ జరిగి, ఉగ్రచర్యలు ఆగిపోతే రెండు దేశాలు అభివృద్ధి పథంలో నడుస్తాయి.చక్కని మైత్రి కూడా చిగురిస్తుంది.రెండు దేశాలు సహకారం,సౌభ్రాతృత్వంతో ముందుకు సాగుతాయని తద్వారా ఆసియా ఖండంలోనే కాక ప్రపంచంలోనే అత్యున్నత దేశాలుగా నిలబడతాయని ఆశిద్దాం. ●

# స్టాఫ్ నర్సుల సమస్యలను పరిష్కరించాలి

## - గవర్నర్‌కు అసోసియేషన్ అధ్యక్షురాలు మంజులా దేవి వినతి

విజయవాడ, జనవరి 19, ప్రభాతవార్త : స్టాఫ్ నర్సుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజులాదేవి గురువారం విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నర్ బిశ్వభూషణ్‌ను కలిసి వినతి పత్రాలు అందచేశారు. ఈ క్రమంలో వైద్య ఆరోగ్యశాఖలో ఆరోగ్య కార్యకర్తలుగా విధులు నిర్వర్తించే ఎఎన్ఎమ్‌లను స్టాఫ్ నర్సులుగా సర్దుబాటు చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల



అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజులాదేవి డిమాండ్ చేశారు. ఆరోగ్యకార్యకర్తలైన ఎన్ఎమ్‌లను 2సంవత్సరాల ట్రైనింగ్ ఇచ్చి నర్సింగ్ కౌన్సిల్‌లో రిజిష్టర్ చేయకుండా స్టాఫ్ నర్సులుగా ఆసుపత్రుల్లో సర్దుబాటు చేయడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. 30 సంవత్సరాలు అవుతున్నా స్టాఫ్ నర్సులకు హెడ్ నర్సులుగా పదోన్నతులు ఇవ్వకపోగా 10,12 సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ పద్ధతిలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో జిఎంఎం మరియు బిఎస్సీ నర్సెస్, ఎమ్మెస్సీ నర్సెస్, చదివిన వారు మాత్రమే స్టాఫ్ నర్సులుగా విధులు నిర్వహిస్తున్నారని, రాష్ట్రంలో నర్సింగ్ వ్యవస్థకు న్యాయం చేకూర్చాలని, ట్రైనింగ్ ఇచ్చి స్టాఫ్ నర్సులుగా పోస్టులు ఇవ్వడం ఎంతవరకు సబబని అన్నారు. పై చదువులు చదవడానికి ప్రభుత్వ ఉద్యోగికి అనుమతివ్వండి కాని, ఈ కొత్త నిర్ణయాన్ని ఉపసంహరించుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## 'ఉద్యోగుల మన్ననలు కోల్పోయిన నేతల ఫీట్లు, పాట్లు'



విజయవాడ, జనవరి 19, ప్రభాతవార్త : ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను లక్ష్యాలను ప్రజలకు చేరువ చేసేందుకు వారదులుగాఉన్న ప్రభుత్వ ఉద్యోగులంటే గతంలో చాలా గౌరవం ఉండేదని, గత పిఆర్సీలో నాయకులు ఆడిన ఆదిపత్యపు ఆటలో సాధారణ ఉద్యోగి నలిగిపోయాడని ఉద్యోగులంటే ప్రజల్లో ఉన్న గౌరవభావం పోగొట్టారని, ఉద్యోగులకు రావల్సిన రాయితీలు ఇప్పించలేకపోయారని, పిఆర్సి కమిటీ రిపోర్టు లేకుండా ప్రభుత్వంతో చర్చలకు వెళ్లి చారిత్రాత్మక తప్పిదం చేసి దానిని కప్పి పుచ్చుకోవడానికి ఉద్యోగులను ప్రభుత్వానికి చులకన చేశారని, ఒక రాయితీని కూడా ఇప్పించలేని సంఘనాయకులకు ఓడిలెందుకని, ఆ ఓడి సౌకర్యాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని నాయకులు వారివారి విధులకు వెళ్లే విధంగా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు డిమాండ్ చేశారు.

## 'దిశ యాప్ మహిళలకు రక్షణ కవచం'

ఎ కొండూరు, జనవరి 19, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ యాప్ మహిళలకు రక్షణ కవచం అని దిశ యాప్ ఎస్సై పి.నారాయణమ్మ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు తిరువూరు సర్కిల్ పరిధిలో ఎ కొండూరు



పోలీస్‌స్టేషన్‌లోని చీమలపాడు, కంభంపాడు, గ్రామాల సెంటర్లలో గురువారం సాయంత్రం చేరువ వెహికల్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ దిశ యాప్‌ను మహిళలు, యువతులు ఆపద సమయంలో ఇంకా ఇతర ప్రాణాయామ పరిస్థితుల్లో ఆత్మరక్షణ కోసం దిశ యాప్‌ను వినియోగించుకోవాలని కోరారు. అలాగే గుట్కా, గంజాయి తదితర మత్తు పదార్ధాల వినియోగంపై అనర్ధాలు 18 సంవత్సరాల పిల్లలపై నేరాలు, ఘోరాలు, పిల్లల అక్రమ రవాణాపై ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో అవగాహన కల్పించి చైతన్యం కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎ కొండూరు కానిస్టేబుల ఎస్‌కె బాషా, మహిలా కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# విజయవాడ వార్త



## ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



గుంటూరు కల్చరల్, జనవరి 19, ప్రభాతవార్త : ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో బృందావన్‌గార్డెన్స్ లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో ఎన్టీఆర్ శతజయంతి తృతీయ సంబరాలు జనరంజకంగా సాగుతున్నాయి. గురువారం సంస్థ ప్రధాన కార్యదర్శి కాట్రగడ్డ రామకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ అభిమాని అన్నాబకు_ని శ్రావణ్ కుమార్‌ను ఎన్టీఆర్ శతజయంతి పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఎం.వి.ఎల్. నరసింహారావు, పి.వెంకటేశ్వరరెడ్డి,ఎర్రా ఈశ్వరరావు ,పి.ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.నాటక సప్తాహంలో భాగంగా సుమిత్రా కల్చరల్ అసోసియేషన్,మధిర కళాకారులు యయాతి పద్యనాటకాన్ని రసవత్తరంగా ప్రదర్శించారు.

# ముగిసిన ఇంటిలిజెన్స్ సిబ్బంది శిక్షణా తరగతులు

## హాజరైన సిపి క్రాంతిరాణా టాటా

విజయవాడ క్రైం,జనవరి 19,ప్రభాతవార్త: ఆరు వారాలుగా ఇంటలిజెన్స్ సిబ్బందికి జరుగుతున్న శిక్షణా తరగతులు గురువారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపి క్రాంతి రాణా టాటా హాజరై వారికి మెమెంటోలను బహూకరించారు. రాష్ర ం లోని అన్ని జిల్లాల లోని ఇంటలిజెన్స్ సిబ్బందికి ఏలూరు డిటిసి నందు 45 రోజుల పాటు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు పోలీస్ కానిస్టేబుల్ నుండి ఆర్ఎస్ఐ వరకు 45 మంది అన్ని జిల్లాల నుండి హాజరయ్యారు. ఈ క్రమంలో తొలిసారిగా 8 మంది మహిళా సిబ్బందిని బాంబ్ డిస్పోజబుల్ టీం లోకి తీసుకొని శిక్షణనిచ్చారు. శిక్షణ అనంతరం ఎన్టీఆర జిల్లా బందరు రోడ్డు లోని వ్యాస్ కాంప్లెక్స్‌లో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఓఎస్‌డి శశిధర్‌రెడ్డి,సిఎం సెక్యూరిటీ వింగ్ ఎస్‌పి సిహెచ్ అప్పలనాయుడు,ఐఎస్‌డబ్ల్యు ఎస్‌పి సూర్య భాస్కర రెడ్డి,సుబ్రహ్మణ్యస్వామి,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యతోనే అసమానతలకు కట్టడి

## - తమిళనాడు 'విట్' ఛాన్సలర్ డాక్టర్ విశ్వనాధన్ వెల్లడి
## - విద్యా విషయక అంశాల్లో ఏఎన్‌యుతో ఎంఓయు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి19, ప్రభాతవార్త: భారతదేశంలో రోజురోజుకు అసమానతలు పెరుగుతున్నాయని అది సమాజ అభివృద్ధికి చేటుగా ఉందని వెళ్ళూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్ ) ఛాన్సలర్, తమిళనాడు మాజీ మంత్రి డా॥ జి. విశ్వనాధన్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గురువారం నూతనంగా యూనివర్సిటీకి వచ్చిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశ్వనాధన్ మాట్లాడుతూ తాను చిన్న మధ్యతరగతి రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా గుర్తుచేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాక ముందూ వచ్చిన తర్వాత కూడా అసమానతలు ఉంటూనే ఉన్నాయన్నారు. అసమానతలకు అసలు కారణం నిరక్షరాస్యతఅని, రెండోది పేదరికం అని పేర్కొన్నారు. అసమానతలు పోవాలన్నా, పేదరికం రూపుమాపాలన్నా దానికి ప్రధాన



ఆయుధం విద్య మాత్రమే అన్నారు. విద్య ద్వారానే అన్ని సాధ్యమౌతాయని అన్నారు. నేటి యువత పాత్ర దేశాభివృద్ధికి ఎంతో విలువైనదన్నారు. అటువంటి యువత తమ చేతుల్లోని భవితను కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తద్వారా వ్యక్తిగత వృద్ధి, సమాజ అభ్యున్నతి, దేశాభివృద్ధి సాధ్యపడతాయని సూచించారు. చాలా మంది వ్యసనాలకు పాల్పడి వారి ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని అటువంటి వాటిని దూరం పెట్టాలన్నారు. వృదాను అరికట్టినపుడే సంపద పెరుగుతుందన్నారు. 1960-70 నుంచి చూసుకుంటే దేశం ఆర్థికంగా ఎదుగుతున్నా పేదరికం కూడా అంతేస్థాయిలో ఉందని వివరించారు. అప్పట్లో 12శాతం సంపద ఉంటే నేడు 6శాతం మాత్రమే అన్నారు. పేదరికం బీహార్‌లో 52శాతం, యు.పి.రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో 25 -35శాతం, తమిళనాడు 5శాతం, ఏపి, తెలంగాణలలో 15శాతం వరకు ఉన్నట్లుగణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. పేదరికం పోవాలంటే ప్రతీ కుటుంబంలో అక్షరాస్యత పెరగాలని అదీ కూడా ఉన్నత విద్య ముఖ్యంగా ఉండాలన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఒక ఉన్నత విశ్వవిద్యాలయంగా విరాజిల్లుతోందని కొనియాడారు. విట్ ఏపి వీసి ఆచార్య ఎస్.వి.కోటా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు అనుబంధ నైపుణ్యాల్లో అవగాహన ఉండాలన్నారు. ఏఎన్‌యు వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లా డుతూ ఏఎన్‌యులో విద్యార్థులలకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నామన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి దోహదపడే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులోభాగంగా సినీ ప్రముఖులైన మెగాస్టార్ చిరంజీవి, సూపర్‌స్టార్ రజనీకాంత్, విజయ్, సూర్యలను సంప్రదిస్తున్నామని త్వరలో వారిని వర్సిటీకి తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిద్దయ్య, డీన్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జపాన్ పర్యటనకు ఫార్మశీ విద్యార్థులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి19, ప్రభాతవార్త: వర్సిటీలోని ఫార్మశీ కళాశాల విద్యార్థులు ఇంటర్నేషనల్ ఎఫైర్స్ డివిజన్ ఆఫ్ ది టొయోమా ప్రిఫెర్చ్ గవర్నమెంట్ సకురసైన్స్ ఎక్ఛేంజ్ ప్రోగ్రామ్-2023లో భాగంగా జపాన్ వెళ్ళనున్నారు. ఫార్మశీ కళాశాలకు చెందిన నాల్గవ



సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సన్నిధి శ్రావణి, గురజాల తేజేష్, ఆచంట కృష్ణ తేజశ్విలు జపాన్ పర్యటనకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీళారాణి తెలిపారు. ఈనెల 22 -28వరకు విద్యార్థులు జపాన్‌లో సందర్శించనున్నారు. అక్కడ జరుగుతున్న వివిధ విద్యావిషయక పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకుని వారి భవిష్యత్‌కు మంచి మార్గాలు వేసుకోవాలని వీసి ఆచార్య పి.రాజశేఖర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.


ఫారం నెం.14 (రెగ్యులేషన్ 33(2) చూడవలెను)
**రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం - II**
**డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్**
(ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము)
31-31-21, నారాయణ భవనం, సాయి బాబా స్ట్రీట్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020.

**డిమాండ్ నోటీసు**

అప్పులు & దివాలా చట్టం 1993 నందలి రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961 నందలి రెండవ షెడ్యూలు 2వ నియమము ప్రకారం

ఆర్‌పి/606/2019 23-12-2022

యూకో బ్యాంక్, అత్తిలి బ్రాంచ్
వర్సెస్
శ్రీ కె.మధు కిరణ్ మరియు ఇతరులు

దిగువ వారికి
(సిడి 1) శ్రీ కె.మధు కిరణ్, నివాసం : 22-14-12, సోమంచివారి వీధి, పవర్‌పేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా
(సిడి 2) శ్రీమతి కె.నవీన, నివాసం : 22-14-12, సోమంచివారి వీధి, పవర్‌పేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా
(సిడి 3) శ్రీ జి.వెంకటేశ్వర రావు, విశ్వనాద్రిపాలెం, పెదగొన్నూరు, ముదునేపల్లి, కృష్ణా జిల్లా

జారీ చేయబడిన రికవరీ సర్టిఫికేట్ దృష్ట్యా గౌరవనీయ ప్రెసిడింగ్ అధికారి, డెట్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం ద్వారా ఓ.ఎ.నెం.127/2016 ఆమోదించబడింది. మొత్తం రూ.20,07,876/- (అక్షరాల ఇరవై లక్షల ఏడు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) వడ్డీతో పాటుగా ఏడాదికి @ 16.50% వడ్డీతో పాటు పైన పేర్కొన్న మొత్తంపై తేది.28.07.2015 నుండి నెలవారీ వడ్డీతో పాటు చెల్లింపు తేదీ వరకు / ఖర్చులతో రియలైజ్ అవుతుంది.
2. మీరు ఈ నోటీసు అందుకున్న తేది నుండి 15 రోజుల లోపు మొత్తం చెల్లించవలసి ఉంటుంది. లేని యెడల "బ్యాంకు మరియు ఆర్థిక సంస్థల" చట్టం ప్రకారం ఋణాల రికవరీలోని 1993 నియమము ప్రకారం వసూలు చేయబడుతుందని ఆదేశించడమైనది.
3. దీని ప్రకారము మీరు కలిగియున్న ఆస్తుల మొత్తం వివరాలను అఫిడవిట్‌లో ప్రకటించాలని ఆదేశించడమైనది.
4. పై ఆదేశానుసారం, ది.03-02-2023 ఉదయం గం.10.30 ని.లకు తదుపరి చర్యలు నిమిత్తం అధోసంతకం చేసిన అధికారి వారి ముందు హాజరవ్వాలని ఆదేశించడమైనది.
5. పైన పేర్కొనిన మొత్తానికి అదనంగా మీరు నిబంధనల ప్రకారం ఈ క్రింది విధంగా చెల్లించవలసి ఉంటుంది.
ఎ) సర్టిఫికెట్ / ప్రొసీడింగ్ ప్రకారం జారీ చేయబడిన నోటీసు తేది తరువాత నుండి అయ్యే ఖర్చులు గాని, విధించబడే వడ్డీలు గానిన అదనంగా వసూలు చేయబడుతుంది.
బి) ఈ నోటీసు తయారీ, వారంట్ పంపుట (విడుదల) మరియు ఇతర సేవా ప్రక్రియలకు అయ్యే ఖర్చులు, ఛార్జీలు మీ వద్ద నుండి వసూలు చేయబడునని అని మీకు తెలియపరచడమైనది.
(నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది.23-12-2022న ఇవ్వబడినది)
(బి.యస్.యస్.వి.యస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్


## అధికధరలకు ఎరువులు, పురుగు మందుల విక్రయాలు!

ఎ కొండూరు, జనవరి 19, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలోని కంభంపాడు పట్టణంలో ఎరువులు, పురుగు మందుల షాపుల యజమానులు ప్రభుత్వ ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తూ తమకు తీవ్రంగా నష్టం కల్గిస్తున్నారని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన సన్న, చిన్నకారు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ షాపుల యజమానులు ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసినపుడు బిల్‌బుక్ ద్వారా రశీదులు ఇవ్వడం లేదని ఒకవేల అప్పు రూపేణ ఇస్తే అధిక ధరలు, వడ్డీతో సహా ముక్కుపిండి వసూలు చేస్తున్నారని పై వర్గాల రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల గొల్లమందల తండాకు చెందిన ఒకరైతు దంపతులు తమ మిర్చి పంటకు స్థానికంగా కంభంపాడులో ఒక ఎరువులు, పురుగు మందుల వ్యాపారి వద్ద కొనుగోలు చేసి ఆ మందు మిర్చి తోటకు కొట్టగా మిర్చిపైరు పూర్తిగా మాడిపోవడంతో ఆర్థికంగా తీవ్ర నష్టపోయానని, ఈ వ్యాపారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆ గిరిజన పేద రైతు దంపతులు ఆ వ్యాపార షాపు ముందు పురుగు మందుతో తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా, కొందరు గిరిజనులు బాధిత గిరిజన మహిళ వద్ద పురుగు మందు డబ్బా లాక్కొని ఆమెను 108లో తిరువూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మండలంలోని కంభంపాడు పట్టణంలోని ఈ ఎరువులు, పురుగు మందుల షాపుల యజమానులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయిస్తూ, సన్నచిన్నకారు రైతులకు ఆర్థికంగా నష్టం కల్గిస్తూ వారి ప్రాణాలు సైతం హరించే విధంగా ఈ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత వ్యవసాయ శాఖ ఉద్యానవనశాఖ, విజిలెన్స్ శాఖకు చెందిన అధికారులు ఈ షాపులను తనికీ చేయడం యజమానులపై చర్యలు తీసుకొని బాధిత రైతులకు న్యాయం చేయాలనే ఆలోచన చేయడం లేదని పలువురు ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ సన్నచిన్నకారు రైతులు అధికారులు ఉదాసీన వైఖరిని విమర్శించారు.


ఫారం నెం.14 (రెగ్యులేషన్ 33(2) చూడవలెను)
**రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం - II**
**డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్**
(ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము)
31-31-21, నారాయణ భవనం, సాయి బాబా స్ట్రీట్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020.

**డిమాండ్ నోటీసు**

అప్పులు & దివాలా చట్టం 1993 నందలి రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961 నందలి రెండవ షెడ్యూలు 2వ నియమము ప్రకారం

ఆర్‌సి/626/2019 23-12-2022

యూకో బ్యాంక్, అత్తిలి బ్రాంచ్, పశ్చిమ గోదావరి జిల్లా
వర్సెస్
శ్రీ పి. వీర రవి కుమార్ మరియు ఇతరులు

దిగువ వారికి
(సిడి 3) శ్రీ డి. కృష్ణ మూర్తి, ఫ్లాట్ నెం.10, రాజ అపార్ట్‌మెంట్, కైకలూరు, కృష్ణా జిల్లా.

జారీ చేయబడిన రికవరీ సర్టిఫికేట్ దృష్ట్యా గౌరవనీయ ప్రెసిడింగ్ అధికారి, డెట్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం ద్వారా ఓ.ఎ.నెం.124/2016 ఆమోదించబడింది. మొత్తం రూ.19,93,778/- ([illegible]) వడ్డీతో పాటుగా ఏడాదికి @ 16.50% వడ్డీతో పాటు పైన పేర్కొన్న మొత్తంపై తేది.28.07.2015 నుండి నెలవారీ వడ్డీతో పాటు చెల్లింపు తేదీ వరకు / ఖర్చులతో రియలైజ్ అవుతుంది.
2. మీరు ఈ నోటీసు అందుకున్న తేది నుండి 15 రోజుల లోపు మొత్తం చెల్లించవలసి ఉంటుంది. లేని యెడల "బ్యాంకు మరియు ఆర్థిక సంస్థల" చట్టం ప్రకారం ఋణాల రికవరీలోని 1993 నియమము ప్రకారం వసూలు చేయబడుతుందని ఆదేశించడమైనది.
3. దీని ప్రకారము మీరు కలిగియున్న ఆస్తుల మొత్తం వివరాలను అఫిడవిట్‌లో ప్రకటించాలని ఆదేశించడమైనది.
4. పై ఆదేశానుసారం, ది.03-02-2023 ఉదయం గం.10.30 ని.లకు తదుపరి చర్యలు నిమిత్తం అధోసంతకం చేసిన అధికారి వారి ముందు హాజరవ్వాలని ఆదేశించడమైనది.
5. పైన పేర్కొనిన మొత్తానికి అదనంగా మీరు నిబంధనల ప్రకారం ఈ క్రింది విధంగా చెల్లించవలసి ఉంటుంది.
ఎ) సర్టిఫికెట్ / ప్రొసీడింగ్ ప్రకారం జారీ చేయబడిన నోటీసు తేది తరువాత నుండి అయ్యే ఖర్చులు గాని, విధించబడే వడ్డీలు గానిన అదనంగా వసూలు చేయబడుతుంది.
బి) ఈ నోటీసు తయారీ, వారంట్ పంపుట (విడుదల) మరియు ఇతర సేవా ప్రక్రియలకు అయ్యే ఖర్చులు, ఛార్జీలు మీ వద్ద నుండి వసూలు చేయబడునని అని మీకు తెలియపరచడమైనది.
(నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది.23-12-2022న ఇవ్వబడినది)
(బి.యస్.యస్.వి.యస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్


# ఆక్రమణల చెరలో ఆర్‌అండ్‌బి రహదారులు!

చాట్రాయి,జనవరి19,ప్రభాతవార్త: రోడ్లు వెడల్పు చేసి ప్రయాణికులకు మేలు చేయాల్సిన ఆర్ అండ్ బి అధికారులు ఆక్రమణలకు గురిఅవుతున్నా పట్టించుకోని వైనమిది. చాట్రాయి మండలంలో అనేక గ్రామాలకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్లు ఆక్రమణలకు గురిఅవుతున్నా అదికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు



ఆరోపిస్తున్నారు. నర్సాపురం నుండి చాట్రాయి వచ్చే రోడ్డు దాదాపుగా అంతా ఆక్రమణకు గురికాగా ఫెన్సింగ్ వేసుకుంటున్నారు. అయితే ఈ రోడ్డు వెంటే అధికారులు తిరుగుతున్నప్పటికీ కళ్లకు గంతలు కట్టుకుంటున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆర్ అండ్ రోడ్లుకు మర్మతులు చేయించటంతోపాటు రోడ్లను పరిరక్షించుకోవాల్సిన భాద్యత కూడా అధికారులపై ఉండగా పట్టించుకోవటంలేనది పలువురు విమర్శిస్తున్నారు. అయితే మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉండగా అధికారులు ఎందుకు పట్టించుకోరని ప్రజలు నిలదీస్తున్నారు. రోడ్లు వెడల్పు చేస్తారని ప్రయాణానికి ఉన్న ఇబ్బందులు నుండి విముక్తి పొందుదామని ప్రజలు ఎదురు చూస్తుండగా అసలు రోడ్లే ఆక్రమణలకు గురి అయితే ఏలా అన్ని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తారు రోడ్డు కావటం వల్ల రోడ్లు ఆక్రమించటం లేదుకాని మట్టి రోడ్డు అయితే మొత్తం ఆక్రమించేవారని పలువురు విమర్శలు చేస్తున్నారు.గతంలో ఉన్న రోడ్డుకు ఇప్పుడు ఆక్రమణకు తేడా పరిశీలించాలని కార్పొరేట్ రైతులే ఈ విధంగా ఆక్రమణలకు గురి చేస్తున్నారని అధికారులు శ్రద్ధ చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు కళ్లు తెరిచి రోడ్లు ఆక్రమణను తొలగించి పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


ఫారం నెం.14 (రెగ్యులేషన్ 33(2) చూడవలెను)
**రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం - II**
**డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్**
(ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము)
31-31-21, నారాయణ భవనం, సాయి బాబా స్ట్రీట్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020.

**డిమాండ్ నోటీసు**

అప్పులు & దివాలా చట్టం 1993 నందలి రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961 నందలి రెండవ షెడ్యూలు 2వ నియమము ప్రకారం

ఆర్‌సి/608/2019 30-12-2022

యూకో బ్యాంక్, అత్తిలి బ్రాంచ్, పశ్చిమ గోదావరి జిల్లా
వర్సెస్
శ్రీ పి.లలిత కుమారి మరియు ఇతరులు

దిగువ వారికి
(సిడి 1) శ్రీ పి.లలిత కుమారి, నివాసం : కుమ్మర్ల వీధి, రోటరీ క్లబ్ దగ్గర, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా
(సిడి 2) శ్రీ పి.వీర రవికుమార్, నివాసం : కుమ్మర్ల వీధి, రోటరీ క్లబ్ దగ్గర, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా
(సిడి 3) శ్రీమతి ఏవిఎస్ లక్ష్మి, హిందీ పండిట్, యస్‌హెచ్‌హెచ్ ఏవిపి స్కూల్ వద్ద, 3వ వార్డు, గుడివాడ, కృష్ణా జిల్లా

జారీ చేయబడిన రికవరీ సర్టిఫికేట్ దృష్ట్యా గౌరవనీయ ప్రెసిడింగ్ అధికారి, డెట్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం ద్వారా ఓ.ఎ.నెం.122/2016 ఆమోదించబడింది. మొత్తం రూ.19,93,540/- (అక్షరాల పంతొమ్మిది లక్షల తొంభై మూడు వేల ఐదు వందల నలభై రూపాయలు మాత్రమే) వడ్డీతో పాటుగా ఏడాదికి @ 16.50% వడ్డీతో పాటు పైన పేర్కొన్న మొత్తంపై తేది.28.07.2015 నుండి నెలవారీ వడ్డీతో పాటు చెల్లింపు తేదీ వరకు / ఖర్చులతో రియలైజ్ అవుతుంది.
2. మీరు ఈ నోటీసు అందుకున్న తేది నుండి 15 రోజుల లోపు మొత్తం చెల్లించవలసి ఉంటుంది. లేని యెడల "బ్యాంకు మరియు ఆర్థిక సంస్థల" చట్టం ప్రకారం ఋణాల రికవరీలోని 1993 నియమము ప్రకారం వసూలు చేయబడుతుందని ఆదేశించడమైనది.
3. దీని ప్రకారము మీరు కలిగియున్న ఆస్తుల మొత్తం వివరాలను అఫిడవిట్‌లో ప్రకటించాలని ఆదేశించడమైనది.
4. పై ఆదేశానుసారం, ది.03-02-2023 ఉదయం గం.10.30 ని.లకు తదుపరి చర్యలు నిమిత్తం అధోసంతకం చేసిన అధికారి వారి ముందు హాజరవ్వాలని ఆదేశించడమైనది.
5. పైన పేర్కొనిన మొత్తానికి అదనంగా మీరు నిబంధనల ప్రకారం ఈ క్రింది విధంగా చెల్లించవలసి ఉంటుంది.
ఎ) సర్టిఫికెట్ / ప్రొసీడింగ్ ప్రకారం జారీ చేయబడిన నోటీసు తేది తరువాత నుండి అయ్యే ఖర్చులు గాని, విధించబడే వడ్డీలు గానిన అదనంగా వసూలు చేయబడుతుంది.
బి) ఈ నోటీసు తయారీ, వారంట్ పంపుట (విడుదల) మరియు ఇతర సేవా ప్రక్రియలకు అయ్యే ఖర్చులు, ఛార్జీలు మీ వద్ద నుండి వసూలు చేయబడునని అని మీకు తెలియపరచడమైనది.
(నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది.30-12-2022న ఇవ్వబడినది)
(బి.యస్.యస్.వి.యస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

# సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

### -మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త:** సమస్యలు పట్టించుకోని, పరిష్కరించలేని ప్రభుత్వాన్ని ఎందుకు ఎన్నుకొన్నామా..? అని ప్రజలు చర్చించుకొంటున్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు కరపత్రాలను పంపిణీ చేశారు. వార్డు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఫించన్లను వివిధ కారణాలు చూపించి తీసేస్తున్నారని నరేంద్రకుమార్‌కు ప్రజలు వివరించారు. అసలు పురపాలక సంఘం పనిచేస్తోందా..?లేదా..? అను



అనుమానం కలుగుతుందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ళు అయినప్పటికీ ఒక్క అభివృద్ధి కార్యక్రమానికి కూడా వార్డు నోచులేకపోవడం శోచనీయమన్నారు. వార్డులోని కమ్యూనిటీ హాలు ఆవరణ అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందన్నారు. మద్యం తాగడం, అక్కడే ఖాళీ బాటిళ్ళు, గ్లాసులు వేయడం వంటివి చేస్తున్నప్పటికీ మునిసిపల్ అధికారులు ఆ వైపు కన్నెతి చూడకపోవడాన్ని బట్టే పురపాలక సంఘం ఏ విధంగా పనిచేస్తోందో అర్ధమవుతుందన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తోటకూర నరేష్, గుంపుల విజేంద్రరావు, లక్ష్మీనారాయణచౌదరి, పఠాన్ అహమ్మద్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, చెన్నుపాటి భాస్కర్, చలమశెట్టి సీతారామయ్య, ఆరె వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణాలకు రూ.5లక్షలు ఇవ్వాలి

**పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త:** జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు రూ.5లక్షలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దండా లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం బృందం సభ్యులు గురువారం నిడుబ్రోలులోని జగనన్న కాలనీలను సందర్శించారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చే రూ.1.80లక్షలు సరిపోవడం లేదన్నారు. నిడుబ్రోలులో 5020మందికి ఇళ్ళ పట్టాలు ఇస్తే కేవలం 90మంది మాత్రమే ఇంటి నిర్మాణాలు పూర్తి చేసినట్లు చెప్పారు.



300మంది మాత్రమే పునాదులు వరకు వేసి డబ్బులు లేక నిర్మాణ పనులు ఆపుకొన్నారన్నారు. అదేవిధంగా టిడ్కో ఇళ్ళకు సంబంధించిన చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేసి వాటిని కూడా లబ్దిదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.రమేష్‌బాబు, శివన్నారాయణ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ అప్‌డేట్ కోసం ఈ నెల 24 వ తేదీ వరకు ప్రత్యేక క్యాంపులు

**కొల్లిపర,జనవరి 19 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆధార్ అప్‌డేట్ కోసం మండలంలోని సచివాలయాల్లో ఈ నెల 24 వ తేదీ వరకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ శ్రీనివాసులు చెప్పారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల



ప్రజలు ఆధార్‌లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని సరిచేయించుకోవాలన్నారు.పదేళ్లుగా అప్‌డేట్ చేసుకోని వారి కోసం ప్రభుత్వం కీలక నిర్ణం తీసుకున్నట్లు చెప్పారు.సమావేశంలో హౌసింగ్ ఏఈ సుబ్బారావు,ఈఓపిఆర్‌డి సమతావాణి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా, బిఆర్‌ఎస్‌ల దోస్తీ తేటతెల్లం

### టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి -ఈదర వెంకట పూర్ణచంద్

**తెనాలి, జనవరి 18, ప్రభాత వార్త :** తెలంగాణా రాష్ట్ర సాధనలో భాగంగా కెసిఆర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ద్రోహులని, తెలంగాణ వెనుకబాటుకు కారణం వారేనని, వారు తినే భోజనం కూడా అశుద్దంతో సమానమని నానా మాటలు అన్న అతని సభకు మన రాష్ట్రం నుండి ఆర్టీసి బస్సులు పంపటంలో ఆంతర్యం ఏమిటలో ప్రజలకు వివరించాలని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ అన్నారు. గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ వైసిపి మేలు కోసమే మన



రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌ను ప్రవేశపెట్టారన్నారు. బిఆర్‌ఎస్ ఆవిర్భావ సభకు మన రాష్ట్రం నుండి 150బస్సులను పంపి ఇక్కడి ప్రజలను ఇబ్బందులు పాలు చేశారన్నారు. పండ సీజన్లో సెలవులపై వచ్చిన అనేక మంది ప్రజలు వెళ్ళేందుకు సరైన బస్సు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతుంటే పక్క రాష్ట్రానికి బస్సులు పంపించడం అవివేకమైన చర్య అని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల సభలకు ఆర్టీసి బస్సులను వినియోగించరాదని జీవో ఇచ్చిన ప్రభుత్వానికి పక్క రాష్ట్రానికి సభకు బస్సులు ఎలా పంపారని ఆయన ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ సభకు వైసిపి నాయకులు ప్రత్యక్షంగా హాజరు కాకపోయినప్పటికి ఆ సభను విజయవంతం చేయడానికి అన్ని విధాల సహకరించడం ప్రజలందరూ గమనిస్తున్నారు. రానున్న రోజుల్లో ప్రజలు వీరికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టే పద్దతులను విడనాడాలి

**తెనాలి, జనవరి 19, ప్రభాత వార్త :** ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టే పద్దతులను విడనాడకపోతే ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి అధికారులకు తెలిపారు. గురువారం ఐతానగర్, ఎర్రబడి సెంటర్ వద్ద మేకల



చిట్టిబాబు ధాన్యం విక్రయం సందర్భంగా రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శివసాంబిరెడ్డి విలేఖర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ధాన్యం గింజను కొంటాం అనే ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలకు సంబంధించిన సిబ్బంది ఈ క్రాప్ నమోదు సందర్భంగా చేసిన తప్పిదాలు రైతులకు విక్రయంలో ఇబ్బందులు తలెత్తుఉన్నాయని చెప్పారు. గత సంవత్సరం చిట్టిబాబుకు సంబంధించిన ధాన్యం రవాణా చార్జీలు 60వేలు రాలేదని విషయం సివిల్ సప్లై రాష్ట్ర కమీషనర్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళినా పరిష్కారం కాకపోవడం శోచనీయమన్నారు. సకాలంలో డబ్బులు రాకపోవడం, గోతాలు వంటి కారణాల వలన చాలా మంది రైతులు బ్రోకర్లకు అమ్ముకున్నారని తెలిపారు. చిట్టిబాబు ధాన్యంను రెండు మూడు రోజుల్లో కొనుగోలు చేయకపోతే ఆందోళన చేస్తామన్నారు. చిట్టిబాబు మాట్లాడుతూ జిపి సీఎంఎస్ అధికారులు విత్తనాలు ఎపుడు కొనుగోలు చేశావు, రసీదులు చూపు, ఈ క్రాప్‌లో బీపీటి రకం నమోదయింది. ఇపుడు ఎంటియు 1262రకం చూపితే ఎట్లా తీసుకుంటామని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాండూస్ తుఫాన్ కారణంగా ఎకరాకి 10,12బస్తాలు తగ్గిందని, పెట్టుబడి 23వేలు ఖర్చు అయ్యిందన్నారు. కార్యక్రమంలో అత్తోట అక్కయ్య, కూచిపూడి బాబురావు, వేజండ్ల నాగేశ్వరరావు, మేకల చక్రవర్తి తదిరతులు పాల్గొన్నారు.

# యువకుని ఆత్మహత్య

**తెనాలి, జనవరి 19, ప్రభాత వార్త :** స్థానిక రామలింగేశ్వరపేటకు చెందిన సారధి శరత్‌కుమార్ (31)బుధవారం అర్ధరాత్రి ఫ్యాన్‌కి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఒన్‌టౌన్ సిఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ కానూరుకు చెందిన శరత్‌కుమార్‌కు తెనాలికి చెందిన నాగరాణిబాయ్‌ని వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు కలరు. వీరి ఇద్దరు ఇక్కడి ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. మృతుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# 26 నుంచి చైతన్యయాత్ర

**పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త:** బహుజన రాజ్యాధికార చైతన్య యాత్ర ఈ నెల 26వ తేదీ, గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనున్నట్లు బిఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాటి కిషోర్ తెలిపారు. మండల పరిధిలోని పెద ఇటికంపాడు, కసుకర్రు,



చింతలపూడి గ్రామాల్లో గురువారం వారు పర్యటించారు. ఆయా గ్రామాల్లో చైతన్యయాత్రకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా చైతన్య యాత్ర సాగుతుందన్నారు. చైతన్య యాత్ర అనతంరత ఫిబ్రవరి 8వ తేదీన గుంటూరులోని అంబేద్కర్ భవన్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. గోడపత్రికలు ఆవిష్కరించిన కార్యక్రమంలో మండలాధ్యక్షుడు చుక్కా కిషోర్‌కుమార్, ఉపాధ్యక్షుడు గోగులమూడి విజయ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ పరీక్షలకు పటిష్ట భద్రతా చర్యలు

### -పరిక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్,30 పోలీస్ యాక్టు అమలు

**బాపట్ల,జనవరి19,ప్రభాతవార్త :** కానిస్టేబుల్ పరీక్షలకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని,పరిక్షులు పకడ బ్బందీగా నిర్వహించెందుకు కట్టుదిట్టమైన ప్రణాళికులు రూపోందించినట్టు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కా ్యంపు కార్యాలయంలో గురువారం ఎపిఎస్ఎల్ పిఆర్‌బి కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్ల పై బాపట్ల జిల్లా పోలీస్ అధికారులు,చీఫ్ కో అర్డినేటర్ ,చీప్ ఇన్ విజిలెన్స్ తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఈ నెల 22వ తేదిన జరగనున్న కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహాణకు తీసుకోవల్సినభద్రతా ఏర్పాట్లు గురించి వివరించారు.చీరాల సబ్ డివిజన్ పరిదిలోని సెంటెన్స్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ,చీరాల ఇంజనీరింగ్ కాలేజీ,వైఏ గవర్నమెంట్ డీగ్రీ కాలేజ్,భారతీ డీగ్రీ కాలేజ్,గౌతమి జూనియర్ కాలేజ్‌లలో పరిక్షా కేంద్రాలున్నాయన్నారు. బాపట్ల సబ్ డివిజన్ పరిదిలో ని బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ,బాపట్ల పాలిటెక్నిక్ కళాశాల,బాపట్ల కాలేజ్‌అఫ్ ఫార్మసీ,బాపట్ల పబ్లిక్ స్కూల్,ఎస్ఏడబ్ల్యూ బి.జూనియర్ కాలేజ్,బాపట్ల కాలెజ్ అఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సులలో పరిక్షా కేంద్రాల ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం 15 పరిక్షా కేంద్రాల్లో 8567 మంది కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షకు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.ఈ నెల 22వ తేది ఉదయం 10 గంటలకు పరీక్షా కేంద్రాలలోకి అభ్యర్ధులను అనుమతించటం జరుగుతందని ఆయన తెలిపారు.ప్రతి విద్యార్ధిని క్షుణంగా తనిఖీ చేసి వారి హాల్ టికెట్ల్,వారి వెంట తెచ్చుకున్న గుర్తింపు



కారు ్డలను చెక ్ చేసి పంపాలన్నారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్ధులతో పాటుగా సెల్ ఫోన్స్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల వద్దకు అనుమతి లేదన్నారు. కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు,ప్రింటింగ్ సెంటర్లు,కోచింగ్ సెంటర్లు,సెల్ఫోన్ షాపులు,ఎలక్ట్రానిక్స్ సంబంధమైన షాపులను ఉదయం 8 గంటల నుంచి మద్యాహ్నం 1 గంట వరకు మూసివేయాలన్నారు. పరిక్షా కేంద్రాలు ,స్ట్రాంగ్‌రూమ్ ల వద్ద సిసి కేమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. కేం ద్రాలకు 100 మీటర్ల దూరం వరకు నిషిద్ద ప్రదేశంగా భావించి 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షాకేంద్రాలకు వచ్చే అభ్యర్ధులు హాల్‌టికెట్,ఒరిజినల్ ప్రభుత్వం జారి చేసిన ఐడి కార్డు,బ్లాకు లేదా బ్లూ పాయింట్ పెన్ వాటిని మాత్రమే అనుమతి ఉంటుందనే విషయాన్ని గమనించాలన్నారు.ఉదయం 10 గంటలకు ఒక్క నిమిషం దాటినా పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్ధులను అనుమతించటం జరుగదన్నారు. ఈ కార్యక్రమంలో అడిషల్ ఎస్పీ పి.మహేష్,బాపట్ల,చీరాల సబ్ డివిజన్ పోలీస్ అదికారులు ఎ.శ్రీనివాస రావు,శ్రీకాంత్,రీజనల్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్‌రావు,పోలీసు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**అమృతలూరు, జనవరి 19, ప్రభాతవార్తః** ప్రతి ఒక్కరికి కళ్ళు ఎంతో ప్రధానమైనవని, కళ్ళను కాపాడుకోవాలని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని ప్యాపర్రులో ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఎన్‌టిఆర్ సేవా సమితి తరపున చేపట్టిన 100 సేవా కార్యక్రమాలలో భాగంగా ఉచిత కంటి వైద్యశిభిరాన్ని నిర్వహించారు. కొరటాల శ్రీరామమూర్తి-లక్ష్మీభారతీదేవి దంపతుల జ్ఞాపకార్ధం కుటుంబ సభ్యుల ఆర్ధిక సహకారంతో సత్యసాయిమందిరంలో ఉచిత కంటి వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత కంటి వైద్యశిభిరాన్ని కొమ్మినేని నిరంజన్ ప్రసాద్ ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలుపైబడిన వృద్దులకు గూడవల్లి ఎల్‌విప్రసాద్ సంస్థ ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారన్నారు. కళ్ళజోళ్ళు అవసరమైనవారికి కొరటాల లీలాసత్యసాయి, ఈశ్వర్‌చంద్ సహకారంతో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కావూరి సాంబశివరావు, ధూళిపాళ్ళ చౌదరి, మల్లిపెద్ది సరవిజ్జి, మండవ రత్నప్రసాద్, చేకూరి నరేంద్ర, ఎల్‌విప్రసాద్ సంస్థ టెక్నీషియన్ నవీన్, పవన్‌కుమార్, బాజి, సరళ, రమేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# యానాదులకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

**పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త:** యానాదుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని యానాదులకు ఎమ్మెల్సీ ఇవ్వాలని ఎపి యానాదుల సంక్షేమ సంఘం నాయకులు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కలిసి కోరారు. యానాదులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, ఈ విషయాలను మోపిదేవి ముఖ్యమంత్రితో మాట్లాడాలని సంఘం నాయకులు కోరారు. రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో యానాదులకు ఒక ఎమ్మెల్సీ



టిక్కెట్లు ఇవ్వాలాన్నరు. యానాదులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించినటువంటి ఘనత వైకాపాకు దక్కుతుందన్నారు. అనంతరం మోపిదేవి చేతుల మీదుగా యానాదుల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఛైర్మన్ మేకల శ్రీనివాసచక్రవర్తి, ప్రధానకార్యదర్శు యందేటి వెంకటసుబ్బయ్య, అధికార ప్రతినిధి బాపట్ల బ్రహ్మయ్య, ఉపాధ్యక్షుడు కొమరగిరి సూరిబాబు, తలపల సాంబయ్య, తిరువెళ్ళ శ్రీనివాసు, తుపాకుల అనిల్, చేవూరి బాబూరావు, చౌటూరి రమేష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జయంపు కమల, గున్నం దుర్గారావు, ఏలూరి లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

# వేమన సాహిత్యం ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకం

**బాపట్ల,జనవరి19,ప్రభాతవార్త :** సమాజానికి సరళమైన రీతిలో పద్యాలు ద్వారా జీవన సారాన్ని వివరిస్తూ మార్గ నిర్దేశికత్వాన్ని అందించి శాశ్వత కీర్తించిన యోగి వేమన సాహిత్యం ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకమని ధృతి అధ్యక్షులు కళ్ళం హరినాధరెడ్డి అన్నారు.పట్టణంలోని



వివేకానంత కాలనీలో గల దృతి సంస్థ అద్యక్షులు హరినాధరెడ్డి స్వగృహంలో దృతి సాహిత్య సాంస్కృతిక సామాజిక సంస్థ అధ్వర్యంలో యోగి వేమన జయంతి సభను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సామితీ లోకంలో వేమన శతకానుకున్న ప్రాధాన్యత చాలా గోప్పదన్నారు. తర తరాలకు మార్గదర్శకంగా వేమన సాహిత్యం నిలిచి ఉంటుందన్నారు.వేమన సాహత్యాన్ని బావితరాలకు అందించే కృత నిశ్చయంతో దృతి సంస్థ అనేక సంవత్సరాలుగా వేమన జయంతిని నిర్వహిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా యోగివేమన జయతిని జనవరి 19 న ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించటం శుభపరిణామమన్నారు. విశిష్ట అతిధిలుగా వివేక సొసైటీ కార్యదర్శి అంబటి మురళి.మాజి శాసనసభ్యులు చీరాల గోవర్ధనరెడ్డి పాల్గొని వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దృతి సంస్థ కార్యదర్శి చాపల సుబ్రమణ్యం,కన్వీనర్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ,నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి సాహిత్య అభిమానులు,వేమన అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలి

**తాడేపల్లి, జనవరి 19, ప్రభాతవార్త :** మండలంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి,ఇళ్ళు నిరి ్మంచి ఇవ్వాలని సీపిఎం జిల్లా సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం కొలనుకొండ గ్రామంలో ప్రజలు



ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ తాడేపల్లి రూరల్ మండలంలో ఇళ్ళ స్థలాలు లేనివారు 2200మంది ఉన్నారని అధికారులే తేల్చారని,ఇప్పటం గ్రామంలో కొద్దిమందికి మినహా ఏ గ్రామంలో అర్హులైన వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వలేదని అన్నారు.కొండ పోరంబోకు,పిడబ్ల్యూడి స్థలాల్లో నివాసుల ఇళ్ళు రెగ్యులరైజేషన్ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సర్వేలో రూరల్ మండల సీపిఎం కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి,గ్రామ కార్యదర్శి కాట్రగడ్డ శివనా ్నరాయణ,కాట్రగడ్డ బాబు,ఎస్‌కె భాష తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలి

### -మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ

**పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలపై అన్ని సచివాలయ పరిధిలోని వార్డుల్లోని లబ్దిదారులకు అవగాహన కల్పించాలని మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ ఆదేశించారు. పట్టణంలోని 17సచివాలయాల పరిధిలోని కార్యదర్శులు, వాలంటీర్లు, నోడల్ ఆఫీసర్లకు



గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ రాధ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతి నిత్యం కొన్ని ఇళ్ళకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గృహనిర్మాణం, తదితరాలపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. వార్డుల్లోని సమస్యలను గుర్తించి వాటిని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్ఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీశక్తి కార్యక్రమంలో భాగంగా కుట్టుమిషన్లు పంపిణీ

**తాడేపల్లి, జనవరి 19, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో కొనసాగుతున్న స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా కుట్టుమిషన్‌లో శిక్షణ పూర్తిచేసుకున్న 6వ బ్యాచ్‌లో 35మంది మహిళలకు సర్టిఫికేట్‌లు, కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధే లక్ష్యంగా నారా లోకేష్ స్త్రీ శక్తి కార్యక్రమం నిర వ్రహిస్తున్నారన్నారు. నియోజక వర్గంలో నారా లోకేష్ 13రకాల సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలను ఆదుకుంటున్నారు.



వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సాయం చేస్తున్నారని చెప్పారు.స్త్రీ శక్తిలో శిక్షణ పొందిన మహిళలు,తమ తమ రంగాల్లో మరింత విజయాలు సాధించుటకు తెలుగుదేశం పార్టీ అన్ని వేళల అండగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకిదేవి,ఆకుల జయసత్య,మంచికలపూడి వైష్ణవి,యలమంచిలి పద్మజ,దామర్ల పద్మజ,దుర్గా మల్లేశ్వరీ,పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి వాసా పద్మ,అప్పల శాంతి,ఎర్రంశెట్టి సునీత,కానూరి నాగలక్ష్మీ,దివి లక్ష్మీ,గుమ్మడి కోటేశ్వరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలు నెరవేర్చకుంటే ఏపిలో బిజేపి,బిఆర్‌ఎస్‌లకు డిపాజిట్లు కూడా దక్కవు

### --నాన్ పొలిటికల్ జేఏసి కన్వీనర్ అప్పికట్ల శ్రీహరి నాయుడు

మంగళగిరి, జనవరి 19, ప్రభాతవార్త : ఏపికి ఇచ్చిన విభజన హామీలు నెరవేర్చకుంటే ఏపిలో బిజేపి,బిఆర్ఎస్ లకు రానున ్న ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవని నాన్ పొలిటికల్ జేఏసి కన్వీనర్ అప్పికట్ల శ్రీహరి నాయుడు పేర్కొన్నారు.నగరంలోని ఐబిఎన్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.విభజన ప్రక్రియలో భాగంగా ఏపికి ఇవ్వాల్సిన 9అంశాలపై నాన్ పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలను చేపట్టామని గుర్తుచేశారు.విభజన హామీలు ఆంధ్రుల హక్కు అని,కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏపికి ప్రత్యేకహోదా అమలు పర్చాలన్నారు.విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు చేయడంతోపాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలన్నారు.షెడ్యూల్ 9,10,13లలో పొందుపర్చిన అన్ని సంస్థలు తక్షణమే నెలకొల్పాలని,కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న లక్షల ఖాళీల్లో ఉద్యోగులను భర్తి చేయాలన్నారు.ఉత్తరాంధ్ర,రాయలసీమ వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయింపు విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.విభజన అనంతరం ఏపికి తెలంగాణా నుంచి రావాల్సిన వాటాలను,నిధులను కేంద్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకొని వెంటనే విడుదల





చేయాలన్నారు.ఇక స్వార ్ధపూరిత అధికార కాంక్షతో బిఆర్ఎస్ ఏపి వ్యక్తులపై దాడులకు పాల్పడటంతోపాటు ఆస్తులు సైతం ధ్వంసం చేయడం చూస్తుంటే వారికి సిగ్గూ..ఎగ్గూ..మానవత్వం లేదని అర్ధమవుతుందన్నారు.తెలంగాణా పార్టీ అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించిన కేసిఆర్ హామీ ఇచ్చి మాటతప్పారని గుర్తచేశారు.టిఆర్ఎస్ ను బిఆర్ఎస్‌గా మార్చిన కేసిఆర్ తెలంగాణా నుండి ఏపికి రావాల్సిన నిధులు,ఆస్తులు ఇచ్చిన తర్వాతే ఏపిలోకి అడుగుపెట్టాలన్నారు.విభజన హామీలు అమలు విషయంలో బిజేపి-బిఆర్ఎస్ పార్టీ నేతలు నాటకాలు ఆడుతున్నారని,విభజన హామీలు నెరవేరు ్చకుంటే రానున్న ఎన్నికల్లో నాన్ పొలిటికల్ జేఏసి తరుపున సమర శంఖం పూరించి ఆ రెండు పార్టీలకు ఏపీలో డిపాజిట్లు కూడా దక్కకుండా చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో నాన్ పొలిటికల్ జేఏసి నాయకులు ఆరేపల్లి మణికంఠ,గొడవర్తి కోటేశ్వరరావు,ఈ.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి చైర్మన్ రఘురామిరెడ్డి చర్యలు



**మాచర్ల, జనవరి 19 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని 2వ వార్డులో తాగునీటి బోరు మరమ్మతులకు గురవడంతో అక్కడకు చేరుకున్నారు. దగ్గరుండి బోరుకు మరమ్మతులు చేయించారు. వార్డుల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పుర ప్రజలు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రమణబాబు ఉన్నారు.

# యేడాదికి రూ. 399లకు రూ. 10 లక్షల జీవితబీమా

## పోస్టుమాష్టర్ వీరాంజనేయులు

మాచర్ల, జనవరి 19 ప్రభాతవార్త: పోస్టాఫీసులో యేడాదికి రూ. 399లకు గ్రూపు యాక్సిడెంట్ గార్డ్ పాలసీ ద్వారా రూ. 10 లక్షల జీవితభీమా అందిస్తున్నట్లు పోస్టుమాష్టర్ వీరాంజనేయులు తెలిపారు. గురువారం ఆయన పాలసీ వివరాలను వెల్లడించారు. ఈ పాలసీ దారులకు ప్రమాదభీమా కింద రూ. 10 లక్షలు వర్తిస్తాయన్నారు. శాశ్వత అంగవైకల్యం, ప్రమాదంలో అంగవైకల్యం, పక్షవాతంలకు కూడా రూ. 10 లక్షల బీమా అందుతుందన్నారు. ప్రమాదంలో మెడికల్ ఖర్చులకు రూ. 60 వేలు, పిల్లల చదువులకు రూ. లక్ష, ఆసుపత్రిలో పది రోజుల వరకు ఖర్చుల నిమిత్తం రోజుకు రూ. 1000, రవాణా చార్జీలకు రూ. 25 వేలు, అంతిమ సంస్కారాలకు రూ. 5 వేలు ఈ పాలసీ ద్వారా అందుతుందన్నారు.

# పురుగుమందు తాగి రైతు ఆత్మహత్య



**మాచర్ల క్రైం, జనవరి 19 ప్రభాతవార్త:** మండలంలోని కొత్తపుల్లారెడ్డిగూడెంకు చెందిన ఓ రైతు గురువారం పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన గుండెబోయిన లింగయ్య (45) తన ఎకరంన్నర పొలంతోపాటు మరికొంత పొలం కౌలుకు తీసుకొని సాగు చేశాడు. దిగుబడి సరిగా లేక, పంటలు చీడపీడలతో నష్టం వాటిల్లడంతో సుమారు రూ. 10 లక్షల మేర అప్పులయ్యాయి. దీంతో మనస్థాపం చెందిన లింగయ్య సాయంత్రం తన పొలంలోనే పురుగుమందు తాగాడు. గమనించిన రైతులు మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకురాగా అప్పటికే లింగయ్య ప్రాణాలు విడిచాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇరువురు కుమారులు ఉన్నారు.

# ప్రపంచ ఓటర్స్‌డేను ఘనంగా నిర్వహించాలి

## తహసీల్దార్ దానియేలు

**గురజాల, జనవరి 19 ప్రభాతవార్త:** ప్రపంచ ఓటర్స్‌డేను ఘనంగా నిర్వహించాలని తహసీల్దార్ దానియేలు గురువారం తన కార్యాలయంలో బీఎల్‌వోలకు సూచించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఓటర్స్‌డే రోజున 80 సంవత్సరాలు పైబడిన వారిని సన్మానించాలన్నారు. ప్రతి ఒక్కరిపై ఓటు వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు.

# వ్యవసాయ రుణాలు ఇవ్వడంలో దూసుకుపోతున్న సొసైటీ బ్యాంకు

**కారంపూడి, జనవరి 19 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమం కోసం కారంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కృషి చేస్తోంది. గతంలో సంవత్సరానికి రూ. 6 కోట్లతో వ్యవసాయ రుణాలు ఇస్తున్న బ్యాంకు 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 19 కోట్లు రుణాలిచ్చి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తోంది. మండలంలోని డ్వాక్రా మహిళలకు రూ. 6 కోట్ల రుణాలు, వ్యవసాయానికి సంబంధించి రూ. 5 కోట్ల రుణాలు, గాదెవారిపల్లె, పేటసన్నిగండ్ల గ్రామాల్లో మల్టీపర్పస్ గోడౌన్ల నిర్మాణానికి ఒక్కో దానికి రూ. 40 లక్షలతో నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. సొసైటీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి నల్ల గురవారెడ్డి రైతులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిల ఆశీస్సులతో వ్యవసాయ పరపతి సంఘాన్ని అభివృద్ధి చేశారు. రైతులు పండించిన పంట గిట్టు బాట ధర వచ్చే వరకు ధాన్యం నిల్వ చేసుకోవడానికి మల్టీ పర్పస్ గోడౌన్లు ఎంతగానో ఉపయోగపడతాయని రైతులు అంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యవసాయ సహకార పరపతి సంఘం అభివృద్ధి చెందిందని రైతులు తెలిపారు. రైతులకు రుణాలివ్వడంతో ముందస్తుగా ఉండి అధికారుల మన్ననలు పొందారు. జిల్లాలో రుణాలివ్వడంతో ఐదు బ్యాంకులు గుర్తింపు పొందగా, అందులో ఒకటి కారంపూడి పీఏసీసీ నిలిచింది. సొసైటీ అధ్యక్షుడు నల్ల గురవారెడ్డిని బ్యాంకు ఉన్నతాధికారులు అభినందించారు.



# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

## : వ్యక్తికి గాయాలు

**కారంపూడి, జనవరి 19 ప్రభాతవార్త:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమై వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రమైన కారంపూడిలోని కాష్టాలగడ్డ వద్ద బుధవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన బండారు కోటేశ్వరరావు అలియాస్ కొండ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు, రాత్రి సమయంలో నిద్రిస్తుండగా రేకుల ఇల్లు కావడంతో విద్యుత్ తీగలు తగిలి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లోని సామాగ్రి అగ్నికి ఆహుతైంది. చుట్టు పక్కల ప్రజలు మంటలు రావడంతో కోటేశ్వరరావును సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మంటల్లో కోటేశ్వరరావుకు గాయాలయ్యాయి. నరసరావుపేటలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

# అక్రమంగా మట్టి తవ్వకాలు

## అధికారులు హెచ్చరికలు జారీ చేసినా తుంగలో తొక్కుతున్న అక్రమార్కులు



**కారంపూడి, జనవరి 19 ప్రభాతవార్త:** అడ్డూ అదుపు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అధికారులు ఎన్నిసార్లు హెచ్చరికలు జారీ చేసినా వాటిని తుంగలో తొక్కి అక్రమార్కులు యధేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుపుతున్న సంఘటన మండలంలోని ఒప్పిచర్ల గ్రామం శివారులోని కాశిరాలకుంటలో జరుగుతోంది. గత కొన్ని రోజులుగా అక్రమార్కులు మట్టి మాఫియాపై పడ్డారు. జేసీబీలతో తవ్వి ట్రాక్టర్లతో వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని, గతంలో అధికారులు అక్రమార్కులు హెచ్చరికలు జారీ చేశారు. వాటిని ఏ మాత్రం పట్టించుకోకుండా సంపాదనే ధ్యేయంగా అక్రమ మట్టి మాఫియా జోరుగా సాగుతోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి మట్టి మాఫియాదారులపై చర్యలు తీసుకొని మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# యోగి వేమారెడ్డి వసతి గృహంలో వేమన జయంతి

**నరసరావుపేట టౌన్, జనవరి 19 ప్రభాతవార్త :** శ్రీ యోగి వేమారెడ్డి బాలుర వసతి గృహంలో వేమన జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ కార్యదర్శి పొలిమేర వెంకటరెడ్డి, కోశాధికారి కాపులపల్లి ఆదిరెడ్డి, కార్య నిర్వాహక కార్యదర్శి కొమ్మసాని కమలాకరరెడ్డి, దేసు రజనికుమార్, దుగ్గెంపూడి కరుణాకరరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగి వేమన్న జయంతి వేడుకలు నిర్వహించడం సంతోషమన్నారు. ఆయన జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. నేటి సమాజంలో అసమానతలను తొలగించేందుకు వేమన తన పద్యాల ద్వారా చైతన్యం తీసుకువచ్చారన్నారు. సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వేమన జయంతి వేడుకలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర హోదా కల్పించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. సరళమైన తెలుగు పదాలతో వేమన పద్యాలు విశ్వవ్యాప్తంచెందాయని కార్య నిర్వాహక కార్యదర్శి కొమ్మసాని కమలాకరరెడ్డి తెలియజేశారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# రహదారి భద్రతా వారోత్సవాలను విజయవంతం చేయాలి

## : జేసి శ్యామ్‌ప్రసాద్

**నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త :** రహదారి భద్రతా వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. గురువారం రోడ్డు సేఫ్టీ ఎన్‌జిఓ సంస్థ తరపున డ్రైవర్లకు, విద్యార్థులకు అవగాహన కోసం ఏర్పాటు చేసిన ప్రచార సామాగ్రిని జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తన కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ సంస్థ అధ్యక్షులు ఆర్.కె.దుర్గపద్మజాను అభినందించారు. జిల్లా రహదారి భద్రతా కమిటీని ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రోడ్డు ప్రమాదాల రహిత రాష్ట్రంగా ఉండేందుకు విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే ఎన్‌జిఓ సంస్థను భాగస్వామ్యం చేశారని జేసి శ్యామ్‌ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.కె.దుర్గపద్మజాతో పాటు ఎన్‌జిఓ సభ్యులు కోటేశ్వరరావు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో ఎన్టీఆర్ వర్ధంతి



**నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త :** మండలంలోని రావిపాడు, ఇక్కుర్తి, పెట్లూరివారిపాలెం, పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీ వివిధ ప్రాంతాల్లో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 27వ వర్ధంతిని నిర్వహించారు. రావిపాడు గ్రామంలోని బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామస్తులు అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగోతు ప్రకాష్, డాక్టర్ వి.మధుసూదనరావు, డాక్టర్ పువ్వాడ సూర్యనారాయణ, జి.కోటేశ్వరరావు తదితరులతో కలిసి ప్రారంభించారు. అదే విధంగా ఎన్‌జిఓకాలనీలోనూ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇకు ర్తి గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ప్రారంభించారు. పెట్లూరివారిపాలెం గ్రామంలోనూ టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలుగు ప్రజల జీవితాల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులను ఎన్టీఆర్ తీసుకువచ్చారని తెలిపారు. రూ.2కే కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టారని తెలియజేశారు. ఆస్థిలో హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ ఆశయసాధన కోసం ఆయన మనువడు నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రికార్డు అసిస్టెంట్ సూరిబాబుకు సత్కారం

**నరసరావుపేట టౌన్, జనవరి 19 ప్రభాతవార్త :**

పల్నాడు జిల్లాలో 43 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి చుందూరి సూరిబాబును గురువారం సత్కరించారు. ఆయన ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలు చేపట్టి 43 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పంచాయితీ అధికారి ఎం.విజయభాస్కరరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. 1980లో విధుల్లో చేరిన ఆయన అంచెలంచెలుగా రికార్డు అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి సాధించారని తెలిపారు. పల్నాడు జిల్లాలోని కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయన సేవలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లింగంగుంట్ల పంచాయితీ కార్యదర్శి కె.వి.ఎస్.ప్రసాద్, పంచాయితీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు



**నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త :** ప్రఖ్యాతిగాంచిన చెన్నై సంస్థలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 28 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ గురువారం తెలియజేశారు. మొత్తం 75 మంది విద్యార్థులు ఇఇఇ, ఇసిఇ, మెకానికల్ విభాగాల నుండి ఎంపికలలో పాల్గొనడం జరిగిందన్నారు. ఆయా విభాగాల నుండి 28 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని, వారికి వార్షిక వేతనం రూ.1.80 వేలు ఉంటుందని తెలియజేశారు. తమ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో కోర్ కంపెనీలో ఉద్యోగాలు సాధించడం ఎంతో సంతోషమని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, ప్లేస్‌మెంట్ అధికారి సాంబశివరావు, శ్రీకాంత్ తదితరులు అభినందించారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి ఎంపిక



**నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎస్ఎస్ఎన్ కళాశాల ఎన్‌సిసి క్యాడెట్ కుందుర్తి కిషోర్ ఎంపికయ్యారు. మేజర్ బిఎస్ఆర్‌కె రాజు ఈ సందర్భంగా గురువారం వివరాలు తెలియజేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా జనవరి 26న 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగుతాయన్నారు. ఆ వేడుకలకు నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళావాల నుండి కిషోర్ ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఎంపికైన కిషోర్‌ను కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, ప్రిన్సిపాల్ మల్లయ్య, కమిటీ సభ్యులు బత్తుల మురళి, పవన్, వెంకటేశ్వరరావు, అప్పారావు తదితరులు అభినందించారు.

# దశ్దాబాల వేప చెట్టు నరికివేత

**నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త :** పట్టణంలోని అరండల్‌పేటలో ఉన్న భారీ వేపచెట్టు నేలకొరిగింది. బ్యాంక్ స్ట్రీట్‌లో 50-60 సంవత్సరాలుగా వేప చెట్టు నీడ నిస్తుంది. బ్యాంక్ పనులపై వచ్చేటటువంటి వందలాది మందితో పాటు వివిధ పనులపై వచ్చే పరిసర ప్రాంతాల వారికి వేపచెట్టు సేద తీరుస్తుంది. ఎన్నో సంవత్సరాలుగా పచ్చగా ఉన్న వేపచెట్టును ఒక్కసారిగా కూల్చివేశారు. మొక్కలను పెంచాలి, చెట్లను నరకకూడదు అనే నిబంధన ఉన్నప్పటికీ అందుకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తులు చెట్టును తొలగించారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న చెట్టును ఏ విధంగా తొలగించారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు చెట్టు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. భారీ వృక్షాన్ని తొలగించడంతో గంటల తరబడి అటువైపు రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదాచారులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు.

# వైఎస్సార్ కుటుంబాలకు పరామర్శ

**అచ్చంపేట, జనవరి 19 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అచ్చంపేట గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త కొమరాల శ్రీనివాస్ ఇటీవల మృతిచెందారు. అదే విధంగా మరో కార్యకర్త యేలూరి పుల్లయ్య మాతృమూర్తి బసవమ్మ ఇటీవల మృతిచెందారు. దీంతో పాటు క్రోసూరు గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు పసుపులేటి శ్రీనివాస్ గుండెపోటుతో మరణించారు. ఆ కుటుంబాలను గురువారం పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పరామర్శించారు. వారి మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎమ్మెల్యే శంకరరావు తెలియజేశారు.

# ఈపూరు మండలంలో గడప-గడపకు మన ప్రభుత్వం



**ఈపూరు, జనవరి19, ప్రభాతవార్త:** మండలంలోని బోడేపూడి వారిపాలెం, కొండ్రముట్లపాలెం గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే బొల్లా సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ



**వినుకొండ, జనవరి19, ప్రభాతవార్త:** సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఆ పార్టీ నాయకులు స్థానిక చెక్కవాగు, జగన్నకాలనీ వాసులను కలిసి సమస్యల అర్జీలపై సంతకాలు, కరపత్రాలు పంపిణీ కార్యక్రమ ం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఏ. మారుతీ వరప్రసాద్, ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావులు మాట్లాడుతూ జగన్నకాలనీ లబ్ధిదారులకు ప్రభుత్వం రూ. 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక, సిమెంటు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్లు తనిఖీ



**నూజెండ్ల, జనవరి19, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల, మండలంలోని తలార్లపల్లి గ్రామ సచివాలయాల్లోని ఆధార్ సెంటర్లను డిఎల్‌డివో వెంకటరెడ్డి గురువారం పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ప్రజలు ఆధార్ సెంటర్ల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో జిలానీబాషా, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగి వేమన జయంతి



**వినుకొండ, జనవరి19, ప్రభాతవార్త:** నియోజకవర్గ శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సేవా సమితి కార్యదర్శి పి. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగి వేమన జయంతిని అధికారంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలోని ఏదో ఒక జిల్లాకు వేమన పేరు పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చల్లా రవీంద్రనాథ్‌రెడ్డి, కోశాధికారి యారం రామిరెడ్డి, గౌరవ సలహాదారులు, న్యాయవాదులు కర్నాటి చెన్నకేశవరెడ్డి, మాజీ అధ్యక్షులు మూలే వెంకటేశ్వరరెడ్డి, కేసరి ప్రకాష్‌రెడ్డి, మూలే బాల చెన్నారెడ్డి, గీతమ్స్ డైరెక్టర్ మాలపాటి కోటిరెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, పి.వి రమణారెడ్డి, సుబ్బారెడ్డి, తుమ్మా రామకృష్ణారెడ్డి, కొండా అయ్యప్పరెడ్డి, రాధాకృష్ణరెడ్డి, సంజీవరెడ్డి, లేళ్ళ అంజిరెడ్డి, అనిల్‌రెడ్డి, దుర్గారెడ్డి పాల్గొన్నారు.

# రెండు పళ్ళ విభాగంలో పిన్నెల్లి ఎడ్లజత ప్రథమం



**దుర్గి, జనవరి 19, ప్రభాతవార్త :** శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి తిరునాళ్ళ మహోత్సవాలను పురస్కరించుకొని దుర్గిలో నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల బండలాగు పోటీలలో గురువారం నిర్వహించిన రెండు పళ్ళ విభాగంలో మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన పిల్లిగడ్డ ప్రిహానా ఎడ్లజత 3,600 అడుగుల దూరం లాగి ప్రథమ బహుమతిని దక్కించుకున్నాయి. ఈ పోటీలను రిటైర్డు విద్యుత్‌లైన్ ఇన్‌స్పెక్టర్ వెలిదండి గోపాల్ ప్రారంభించారు. పత్తిపాడు మండలం గనికపూడి గ్రామానికి చెందిన కల్లూరి ప్రవీణ్‌కుమార్ ఎడ్లజత 3,300 అడుగుల దూరం లాగి రెండవ బహుమతిని, పత్తిపాడు మండలం చిన్నకొండ్రుపాడు గ్రామానికి చెందిన కండె హనుమంతరావు ఎడ్లజత 3,026 అడుగుల దూరం లాగి మూడవ స్థానాన్ని, బాపట్ల జిల్లా మాటూర మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన తోటా సుబ్బారావు ఎడ్లజత 2828 అడుగుల దూరం లాగి నాల్గవ బహుమతిని దక్కించుకోగా, మాచవరం మండలం రుక్మిణిపురం గ్రామానికి చెందిన యామంచి వెంకటేశ్వరయాదవ్ ఎడ్లజత 2743 అడుగుల దూరం లాగి 5వ బహుమతిని దక్కించుకున్నాయి. ఈ పోటీలలో 9 ఎడ్లజతలు పాల్గొన్నాయి. మిగిలిన ఎడ్లజతలకు కూడా బహుమతులను అందచేశారు. శుక్రవారం నాలుగు పళ్ళ విభాగంలో పోటీలు జరగనున్నాయి. కటకం రామారావు, గండె గోపాల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలలో మాజీ ఎంపిటిసి సభ్యులు వెలిదండి శ్రీనివాసరావు, జక్కా రమేష్ పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన అధికారులు



**నకరికల్లు, జనవరి 19 ప్రభాతవార్త :** నకరికల్లు ఉద్యాన అధికారి డి.నవీన్‌కుమార్ మండలంలోని కండ్లకుంట గ్రామంలో మిరప తోటలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరప తోటల్లో నల్లతామర పురుగు ఉధృతి తగ్గుముఖం పట్టిందన్నారు. తోటలు కాయ దశలో ఉన్నాయని, మొక్కలకు కావాల్సిన పోషకాలు ఇవ్వాలన్నారు. పోటాష్ సంబంధించిన ఎరువులను వేసుకోవడం వలన కాయ నాణ్యత, రంగు వస్తుందన్నారు. అదే విధంగా మొక్కలకు పోషకాలు అందిస్తేనే దిగుబడి పెరుగుతుందని నవీన్‌కుమార్ తెలియజేశారు.

# నర్సింగపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమం

**నకరికల్లు, జనవరి 19 ప్రభాతవార్త :** మండలంలోని నర్సింగపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జిల్లా డిఆర్‌సి డిడిఏ శివకుమారి మాట్లాడుతూ రబీలో వరినాట్లు వేసేటప్పుడు ఒక చదరపు మీటరుకు 44 కుదుళ్ళు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. వరిపంటలో కలుపు యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. వరినాటిన దగ్గర నుండి పిలకలు వచ్చేవరకు రెండు సెంటీ మీటర్లకు మించకుండా చూసుకోవాలన్నారు. సిఫార్సు ఎరువులు, పురుగు మందులు ఉపయోగించాలని, రబీలో పంట వేసిన రైతులు ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవదాసు, వ్యవసాయ ఉద్యానవనశాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాలింతలు, రోగులకు పండ్లు పంపిణీ

**నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త :** నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలు, రోగులకు గురువారం పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బొందిలి రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి బొందిలి శ్రీనివాససింగ్, కృష్ణ, శివ, సీతారామ, నవీన్ హాజరయ్యారు. ముఖ్యఅతిథులుగా డాక్టర్ మంత్రునాయక్, డాక్టర్ ఎస్.దయానిధి, వెంకటేశ్వరరావు, వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. మహారాణా ప్రతాప్‌సింగ్ 427 వర్ధంతిని పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమం నిర్వహించామని సంఘం నాయకులు తెలియజేశారు.

# మెగాస్టార్‌కు 'భోళాశంకర్' టీం గ్రాండ్‌వెల్కమ్

మెగాస్టార్ చిరంజీవి తాజాగా వాల్తేరు వీరయ్య సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా అజిత్ వేదాళం అధికారిక రీమేక్ అయిన భోళాశంకరన షూటింగ్‌ను తిరిగి ప్రారంభించారు.. భోళాశంకర్ యూనిట్ సినిమా సెట్‌లో మెగాస్టార్‌కు గ్రాండ్ వెల్కమ్ చెప్పింది.. భోళాశంకర్ వెల్‌కమ్స్ వాల్తేరు వీరయ్య అంటూ యూనిట్ జోష్‌ను నింపింది.. అంతేకాకుండా ఈ




రెండు చిత్రాలకు సంబంధించిన గెటప్‌లతోకూడినప కేక్‌ను మెగాస్టార్ చిరంజీవి కట్ చేశారు. మరింత జోష్‌తో ఈచిత్రాన్ని షురూ చేశారు.. ఈచిత్రంలో చిరంజీవికి సోదరిగా కీర్తిసురేష్ నటిస్తోంది. దర్శకుడు మెహర్ రమేష్, నిర్మాత అనిల్ సుంకర , ఇతర తారాగణం సిబ్బంది చిరంజీవికి బొకే ఇచ్చి స్వాగతం పలికారు. వాల్తేరు వీరయ్య విజయం అభినందనలు తెలిపారు.

# డబ్బింగ్ పూర్తిచేసిన అల్లు అర్హా



స్టార్ హీరోయిన్ సమంత పాన్‌ఇండియన్‌మూవీ శాకుంతలం.. ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చశారు.. దీనికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హా ఈ పౌరాణిక చిత్రంతో సినీరంగ ప్రవేశం చేస్తోంది. అల్లు అర్హా తన డబ్బింగ్ ఫార్మాలిటీస్‌ను పూర్తిచేసినట్టు మేకర్స్ తెలిపారు. ఒక చిన్న వీడియోను యూనిట్‌విడుదల చేసింది.. అల్లు అర్హా ఈ వీడియోలో తన డబ్బింగ్ గురించి చూపించటం జరిగింది. కాళిదాసు రచించిన ప్రముఖ నాటకం శాకుంతలం ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రంలో అర్లు అర్హా యువరాజు భరతుడిగా నటిస్తోంది. గుణ టీం వర్క్స్ పతాకంపై నీలిమ గుణ నిర్మిస్తున్నారు. మణిశర్మసంగీతం అందిస్తున్నారు.

# వరుణ్‌తేజ్ 'గాండీవధారి అర్జున'

డిఫరెంట్ కాన్సెప్ట్ చిత్రాలను చేసే యువ హీరో మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా బ్రిలియంట్ ఫిల్మ్ మేకర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రానికి 'గాండీవధారి అర్జున' అనే టైటిల్‌ను ఖరారుచేశారు. విటి 12గా గత ఏడాది అక్టోబర్‌లో ఈసినిమా షూటింగ్ ప్రారంభ మైంది.. గురువారం వరుణ్‌తేజ్ పుట్టినరోజు సందర్భంగా ఈసినిమా మోషన్ పోస్టర్‌ను చిత్ర



యూనిట్ విడుదల చేసింది.. మోషన్ పోస్టర్‌ను పరిశీలిస్తే మాస్క్ ధరించిన మనుషులు కొందరు ఓ రాజ భవనంలోకి ప్రవేశించటానికి ప్రయత్నిస్తుంటారు.. అలాంటి సందర్భంలో బాంబుల మోత, గన్‌ఫైరింగ్ నడుమ వరుణ్‌తజ్ యాక్షన్ మోడ్‌లో కన్పిస్తున్నారు.. ఈ మోషన్ పోస్టర్ గ్లింప్స్‌లో నే గాండీవధారి అర్జున అనే టైటిల్‌ను రివీల్ చేశారు.. ఇందులో మెగా ప్రిన్స్ సెక్యూరిటీ ఎక్స్‌పర్ట్‌గా నటిస్తున్నారు. ఎదుటివారిని ప్రమాదాల నుంచి కాపాడే రోల్‌లో వరుణ్‌తేజ్ నటించటం వల్ల ఈ టైటిల్‌ను ఎంచుకున్నట్టు తెలుస్తోంది.. సక్సెస్‌ఫుల్ చిత్రాలకు సంగీతం అందించిన మిక్కీ జే. మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు.


# 'ధమ్కీ' నుంచి సాంగ్ ప్రోమో

విశ్వక్‌సేన్ హీరోగా నటిస్తూ స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం ధమ్కీ.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో నివేధా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచారచిత్రాలకు మంచి స్పందన వస్తోంది..



ట్రైలర్, ఫస్ట్ సింగిల్‌కు అదిరిపోయే స్పందన వస్తోంది.. తాజాగా ఈచిత్రం నుంచి రెండో సింగిల్‌కు సంబంధించిన ప్రోమోను యూనిట్ విడుదల చేసింది.. 'ఈ మావా బ్రో' ప్రోమో ఫన్‌అండ్ ఎంటం టైనింగ్‌గా ఉంది.. ఈపాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించారు. రామ్ మిరియాల ఆలపించారు. పూర్తిపాటను శుక్రవారం విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు.

# రజనీ 'జైలర్'లో తమన్నా క్యారెక్టర్



సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్'.. ఈచిత్రం ప్రతిరోజు వార్తల్లో నిలుస్తోంది. ప్రొడక్షన్‌హౌస్ సన్ పిక్చర్స్ ఈచిత్రం తారా గణం గురించి లేటెస్ట్ అప్‌డేట్స్ ఇస్తోంది. ఇవి సినిమాపై అంచనాలను పెంచేస్తున్నాయి.. స్టార్ నటి తమన్నా భాటియా జైలర్ సెట్స్‌లో చేరినట్టు గురువారం అధికారికంగా ప్రకటిం చారు. ట్రెండీ దుస్తుల్లో మెరిసిపోతున్న తమన్నా పోస్టర్ ఆకట్టుకుంటోంది.. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తు న్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొం దుతోంది.. నటుడు సునీల్ కీలకపాత్రలో నటిస్తున్నారు. అనిరుధ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

**ఎన్నో విజయవంతమైన చిత్రాలను అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి బుట్టబొమ్మ అనే మరో ఆసక్తికరమైన చిత్రం రాబోతోంది.. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఫీల్‌గుడ్ డ్రామా ఫిల్మ్‌కి సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య, నిర్మాతలు.. అనిక సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్‌దాస్ ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈచిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు పాటలు ఆకట్టుకున్నాయి. ఈసినిమా జనవరి 26న భారీస్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.. ఈప్రచార కార్యక్రమాల్లో భాగంగా నటి అనిక సురేంద్రన్ మీడియాతో మాట్లాడారు.**



# తెలుగులో సినిమాలు చేయటానికి రెడీ

**బుట్టబొమ్మలో హీరోయిన్‌గా నటించే అవకాశం వచ్చినపుడు ఏమన్పించింది?**

ఎన్నో ఏళ్లుగా బాలనటిగా సినిమాల్లో నటిస్తూ వచ్చాను.. ఇపుడిలా హీరోయిన్‌గా నటించే అవకాశం రావటం సంతోషంగా ఉంది.. కప్పెల మలయాళ వెర్షన్ చూశాను.. చాలా నచ్చింది.. ఇంతలోనే ఆ ఫిల్మ్ రీమేక్ లో హీరోయిన్‌గా నటించే అవకాశం రావటం ఆనందం కల్గిం చింది.. ఆ పాత్రలో ఎన్నో ఎమోషన్స్ ఉంటాయి... నటనకు ఆస్కారం ఉంది.

**ఈసినిమా ఒప్పుకోవటానికి ప్రధాన కారణం?**

అప్పటికీ ఈసినిమా మాతృక చూసి ఉన్నాను.. నాకు ఎంతో నచ్చిన ఆ సినిమా రీమేక్‌లో నటించే అవకాశం వచ్చింది . పైగా సితార వంటి ప్రముఖ సంస్థ రూపొందిస్తుంది.. అందకే ఏమాత్రం ఆలోచించకుండా వెంటనే అంగీకరించాను.

**సినిమాలో ఏమైనా మార్పులు చేశారా?**

మూల కథ అలాగే ఉంటుంది. కానీ తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా కొన్ని మార్పులు చేశారు. ఒరిజినల్ ఫిల్మ్‌కంటే కూడ ఇది ఇంకా కలర్‌ఫుల్‌గా ఉంటుంది.

**మొదటిసారి హీరోయిన్‌గా నటించటం వల్ల ఏమైనా ఒత్తిడికి లోనయ్యారా?**

హీరోయిన్‌గా నటించటం ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది.. పైగా నాది సినిమాలో ప్రధానపాత్ర అయితే దర్శకుడు రమేష్‌గారు మిగతా యూనిట్ మద్దతుతో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా సినిమా ను పూర్తిచేయగలిగాను.

**మీకు తెలుగు రాదు కదా.. షూటంగ్‌లో ఏమైనా ఇబ్బంది పడ్డారా?**

తెలుగులో నాకు సంభాషణలకు అర్థం తెలీదు.. కానీ సన్నివేశాలను అర్థం చేసుకుని నటించాను.. దర్శకుడు ఆ సన్నివేశాల తాలూకు ఎమోషన్‌సను వివరించి నటన రాబట్టుకున్నారు.

**అర్జున్‌దాస్ వాయిస్ విని భయపడిన సందర్భాలు ఉన్నాయా?**

అవును. ఆయన వాయిస్‌లోచాలా బేస్ ఉంటుంది.. ఆయన వాయిస్ విని చాలా సీరియస్‌గా ఉంటారేమో అనుకున్నాను. కానీ ఆయన చాలా స్వీట్ పర్సన్.

**రీమేక్ చేసినపుడు సహజంగానే మాతృకతో పోలుస్తుంటారు కదా.. నటించేటపుడు దాని గురించి ఏమైనా ఆలోచించారా?**

ముందే చెప్పినట్టుగా ఇక్కడి ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా సినిమాలో కొన్ని మార్పులు చేశారు. అలాగే నేను కూడా ఒరిజినల్ ఫిల్మ్‌లోని నటిని కాపీ కొట్టే ప్రయత్నం చేయలేదు.. పాత్రను అర్థం చేసుకుని ఆ సన్నివేశాలకు తగ్గట్టుగా నటించాను.

**సినిమా చూశారా?**

ఇంకా చూడలేదు.. కొన్నికొన్ని సన్నివేశాలు చూశాను.. నచ్చాయి. మీతోపాటు సినిమా చూడటానికి ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నాను.

**ఈసినిమా ద్వారా ఏమైనా నేర్చుకున్నారా?**

ఎంతో నేర్చుకున్నాను. దర్శకత్వ విభాగంలో అనుభవం ఉన్న రమేష్‌గారు నటన పరంగా ఎన్నో మెలకువలు నేర్పించారు.

**నిర్మాణ సంస్థ గురించి చెప్పండి?**

నేను ఇప్పటిదాకా పనిచేసిన ఉత్తమ నిర్మాణ సంస్థల్లోసితార ఒకటి.. వంశీగారు ఈచిత్రం కోసం ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు.. సితార లాంటి పెద్ద బ్యానర్‌లో హీరోయిన్‌గా మొదటిసినిమా చేయటం చాలా ఆనందంగా ఉంది.

**తెలుగులో సినిమాలు చేస్తారా?**

మొదటి సినిమానే సితారలో చేయటం ఎంతో ఆనందంగా ఉంది..సినిమా విడుదలకు ముందే తెలుగులో ఇంకా అవకాశాలు వస్తున్నాయి.. తెలుగులో సినిమాలు చేయటానికి సిద్ధంగా ఉన్నాను.


**మీ తదుపరి చిత్రాలు గురించి చెప్పండి?**

మలయాళంలో ఓ మై డార్లింగ్. అనే మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్నాను. తమిళ్‌లో ఒక మూవీ చేస్తున్నాను. అలాగే కొన్ని తెలుగు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి.

# 'ఏటిఎం' టెన్షన్ పెడుతూ ఉంటుంది

## ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నిర్మాత దిల్ రాజు

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది.. సినిమాలను డైరెక్టు చేయటంతోపాటు ఆయన తన రూట్‌ను మార్చారు.. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి సిద్ధమయ్యారు.. అందులో భాగంగా ప్రముఖ ఓటిటి జీ5తో కలిశారు.. ఆయనకు సపోర్ట్‌గా టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు జాయిన్ అయ్యారు. వీరిద్దరూ కలిసి ఏటిఎం అనే వెబ్‌సిరీస్‌ను రూపొందించారు.. బిగ్ బాస్ విన్నర్ వీజే సన్నీ , కృష్ణ, రవిరాజ్, రాయల్‌శ్రీ, దివి తదితరులు కీలకపాత్రల్లో నటించారు.. సి.చంద్రమోహన్ దర్శకత్వం వహించారు.. జనవరి 20న ఈ వెబ్‌సిరీస్ ప్రీమియర్ అవుతోంది.. ఈసందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. హరీశ్




శంకర్ మాట్లాడుతూ, కొత్త కథలను చెప్పటానికి ఓటిటి ప్లాట్‌ఫామ్ బావుంటుందని ఆలోచన వచ్చిందన్నారు. అపుడు జీ5 టీమ్‌తో కలిశానని అన్నారు. తాను, రాజుగారు జీ5 టీమ్ ఈ కథను నేను రాశాను అన్నారు. డైరెక్టర్‌గా నా కంటే చంద్రమోహన్ బాగా తీశాడని అన్పించిందన్నారు.. పోస్ట్‌ప్రొడక్షన్ టైమ్‌లో సినిమా చూశానని తెలిపారు. కంటెంట్‌ను ప్యూర్‌గా చెప్పొచ్చు అనే ప్యాషన్‌తో ఓటిటిల్లోకి వచ్చామన్నారు. సినిమా అనేది శాశ్వతం అన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ, 25 ఏళ్లుగా డిస్ట్రిబ్యూటర్‌గా, 20ఏళ్ల నిర్మాతగా ఉన్నానని, హరీష్‌శంకర్ వెబ్‌సిరీస్ చేద్దామని నాతో చెప్పినపుడు ఇపుడు వెబ్‌సిరీస్‌లు ఏంటని అన్నానని, కానీ ముందు తను కథ వినమంటే విన్నానని, నచ్చిందన్నారు. మా అబ్బాయి, అమ్మాయిలను నిర్మాతలుగా మార్చి ఈ వెబ్‌సిరీస్‌ను చేయించామని తెలిపారు. దర్శకుడు చంద్మోహన్, ప్రముఖ దర్శకుడు క్రిష్, వీకే సన్నీ, సుబ్బరాజు, నిర్మాత హర్షిత్‌రెడ్డి, నిర్మాత హన్షిత, హను రాఘవపూడి, రోయల్‌శ్రీ, క్రియేటివ్ ప్రొడ్యూసర్ కెఆర్‌కె , నిర్మాత శరత్ చంద్ర, యాక్టర్ రవి రాజ్,. సంగీత దర్శకుడు ప్రశాంత్ విహారి, దిల్‌రాజు ప్రొడక్షన్స్ సిఇఒ మెహర్ కిలారి, మోనిక్, దివి, కృష్ణ, దివ్యవాణి తదితరులు మాట్లాడారు.

# 'హన్సికాస్ లవ్ షాదీ డ్రామా'


ఇండియన్ సినిమాల్లో అందానికి, అభినయానికి గుర్తొచ్చే ఒక పేరు హన్సిక మోత్వానీ.. గత ఏడాది డిసెంబర్ 4న తన స్నేహితుడు సోహల్ ఖటూరియాను పెళ్లి చేసుకుంటున్నట్టు నిర్ణయం తీసుకుని కోట్ల యువహృదయాలను బద్దలు కొట్టింది. జైపూర్‌లో ముందోట పోర్ట్ అండ్ పాలస్‌లో ఆ పెళ్లి వైభవంగా జరిగింది. వీళ్లిద్దరి పెళ్లి అప్పట్లో పెద్ద సంచలనం రేపింది. ఇపుడు తొలిసారిగా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఆ సందడికి సంబంధించిన కొన్ని నేపథ్య దృశ్యాలను



అభిమానుల కోసం అందిస్తోంది. పండుగలు, డ్రామా, ఎక్స్‌యిట్‌మెంట్‌ల సమ్మేళనంగా డిస్నీప్లస్ హాట్‌స్టార్ ప్రయత్నం చేస్తోంది.. హాట్‌స్టార్ స్పెషల్ షో హన్సికాస్ లవ్ షాదీ డ్రామా.. అభిమా నులకు కనువిందు చేయనుంది.. హన్సిక తన పెళ్ల గురించి నిర్ణయం తీసుకోవటం నుంచి కేవలం ఆరువారాల్లో అద్భుతంగా పెళ్లి జరగటానికి కష్టపడ్డ వెడ్డింగ్ ప్లానరన్స, డిజైనర్లు, కుటుంబ సభ్యులు కావాలని ఎదురీది ఎంత కష్టపడ్డారో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారో అన్నీ నిజంగా అద్భుతమైన కథలా రాబోతున్నాయి.. హన్సిక పెళ్లి సంతోషాన్ని ఆవిరి చేసేప్రయత్నంలో పెళ్లికి ముందు విన్పించిన ఒక స్కాండల్ గురించి హన్సిక తన కుటుంబ సభ్యులు కూడ మాట్లాడారు.. హన్సికతో కలిసి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఈ హోస్ట్ స్టార్ స్పెషల్ షో గురించి ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. ఎపుడు స్ట్రీమింగ్ మొదలయ్యేది త్వరలో వెల్లడించనున్నారు.

# 'వినరో భాగ్యము విష్ణు కథ'

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరోభాగ్యము విష్ణు కథ.. ప్రముఖ నిర్మాత బన్నీవాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌లో వస్తున్న ఈసినిమా ఇది.. తిరుమల తిరుపతి నేపథ్యంలో తెరకెక్కుతోంది.. మురళీ కిషోర్ అబ్బురు దర్శకుడిగా పరిచయం అవుతు




న్నారు. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్నారు.. ఈసినిమాలో కిరణ్ సరసన కశ్మీర పర్దేశీ నటిస్తోంది.. ఇదివరకే చిత్రం నుంచి రిలీజైన పాటు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం సెకండ్ సింగిల్‌ను రిలీజ్ చేయటంలో భాగంగా వివిఐటి గుంటూరు కళాశాల క్రికెట్ టీంతో మ్యాచ్ నిర్వహించి ఆ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ ప్లేయర్‌తో ఓ బంగారం.. అనే సెకంల్ సింగిల్‌ను విడుదల చేయటానికి మేకర్స్ ప్లాన్ చేశారు.. ఈ మ్యాచ్‌లో వివిఐటి గుంటూరు కాలేజ్ క్రికెట్ టీం 123 పరుగులు చేసింది. దానిలో కె.సైదులు అనే ప్లేయర్ హాఫ్ సెంచరీ చేయటంతో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ప్రకటించి అతనిచే బంగారం..పాటను రిలీజ్ చేయించారు.. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, కచ్చితంగా ఈ మూవీ అందరికీ నచ్చుతుం దన్నారు.. ఈసినిమా టెక్నీషియన్ల అందరికీ థాంక్స్ అని అన్నారు. ఈ సాంగ్ నాకు చాలా స్పెషల్ అన్నారు.

# ‘ మేడమ్ మీరు పైకి రావద్దు’

## జంతర్ మంతర్ వద్ద బృందాకరత్‌ను అడ్డుకున్న రెజ్లర్లు

**న్యూఢిల్లీ, జనవరి 19:** సిపిఐ(ఎం)నేత, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్‌కు చేదు అనుభవం ఎదురైంది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన వద్దకు గురువారం ఆమె చేరుకున్నారు. వేదిక ఎక్కి ప్రభుత్వ వ్యతిరేక గళం వినిపించాలన్న ఆమె ప్రయత్నానికి రెజ్లర్లు అడ్డు తగిలారు. రాజకీయ ఎజెండాగా ఈ వ్యవహారాన్ని మార్చేయడం సరికాదంటూ మైకులోనే చెబుతూ ఆమెను వేదికపైకి ఎక్కకుండా అడ్డుకున్నారు. ఒలింపిక్స్ మెడలిస్ట్ అయిన బజరంగ్‌పూనియా ఈ నిరసనలకు నేతృత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే స్టేజ్‌పైకి బృందాకారత్ ఎక్కేందుకు యత్నించగా తమ పోరాటాన్ని రాజకీయం చేయవద్దంటూ పూనియా ఆమెకు విజ్ఞప్తి చేశారు. దయచేసి అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. అదే సమయంలో మరికొందరు రెజ్లర్లు కారత్‌ను ఉద్దేశిస్తూ ‘ భారత్ మాతా కీ జై’ నినాదాలు చేయడం గమనార్హం. కారత్‌తో పాటు మరికొందరు కమ్యూనిస్ట్ నేతలు ఆ సమయంలో వేదిక మీదకు వెళ్లకుండా నిలిచిపోయారు. ఆపై కాసేపటికే ఆమె అక్కడి నుండి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్, బిజెపి కైసర్ గంజ్ ఎంపి బ్రిజ్‌భూషన్ శరణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా ఆరోపణలు వెల్లు వెత్తడంతో ఈ నిరసనలు మొదలయ్యాయి. అవినీతి, మానసికంగా వేధింపులు, లైంగిక వేధింపుల పర్వం కొనసాగుతోందంటూ హస్తిన నడిబొడ్డున నిరసన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కామన్ వెల్త్ గోల్డ్ మెడలిస్ట్ వినేష్ ఫొగట్, మరో ఛాంపియన్ సాక్షి మాలిక్‌లు స్వయంగా ఆరోపించిన నేపథ్యంలో వ్యవహారం మరింత ముదిరింది. బ్రిజ్‌భూషణ్, కోచ్‌లు మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించారంటూ వాళ్లు ఆరోపించారు. ఇక ఈ ఆరోపణలను తోసిపుచ్చిన బ్రిజ్ భూషణ్ తాను పదవి నుంచి దిగిపోవడానికి సిద్ధమంటూ ప్రకటించారు. ఆరోపణలు నిరూపిస్తే తల నరుక్కునేందుకు సిద్ధమంటూ ప్రకటించారు కూడా. బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్‌లు వారం కిందట తనను కలిశారని, ఇద్దరూ ఎలాంటి సమస్యలు లేవని తనతో చెప్పారని, ఈ నిరసన వెనుక తనను దించేసే కుట్ర జరుగుతోందని ఓ బడా పారిశ్రామికవేత్త హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారాయన. మరోవైపు ఈ వ్యవహారంలో గురువారం కీలక పరిణామం ఒకటి చోటు చేసుకుంది. శాస్త్రిభవన్‌లోని కేంద్ర క్రీడల శాఖల మంత్రిత్వ శాఖ కార్యాలయంలో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధికారులతో చర్చించ డానికి రెజ్లర్లు ముందుకొచ్చారు. ఈ విషయాన్ని భజరంగ్ పూనియా సైతం ధృవీకరించారు. సమావేశం తర్వాత వివరాలను వెల్లడిస్తామని ఆయన అన్నారు. మరోవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ గోల్డ్‌మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ పూనియా రెజ్లర్ల నిరసనకు మద్దతు ప్రకటించారు. రెజ్లర్లకు న్యాయం జరిగేలా చూడాలంటూ మోడీకి విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యామ్నాయ వ్యవస్థ లేనంతవరకూ ‘సుప్రీం’ కొలీజియం!



## కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు

**న్యూఢిల్లీ, జనవరి 19:** సుప్రీంకోర్టులోను, ఉన్నతన్యాయస్థానాల్లో జడ్జిల నియామకాలు కొల్లిజియంద్వారానే జరుగుతాయని, కొల్లిజియం వ్యవస్థకొనసాగుతుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు గురువారం స్పష్టంచేసారు. పార్మలెంటు ప్రత్యామ్నాయ విధానాలు, చట్టాలు తెచ్చేంతవరకూ కొల్లిజియం వ్యవస్థకొనసాగుతుందని అన్నారు. పుదుచ్చేరిలో గురువారం సమీకృత కోర్టు కాంప్లెక్స్ భవనాలకు శంకుస్థాపనచేసి అనంతరం ఆయన మాట్లాడుతూ కొంతమంది తనపై ఎక్కుపెట్టా వ్యాఖ్యలుచేసారని, ప్రతికూల వ్యాఖ్యలుచేసేముందు సరిచూసుకోవాలనిసూచించారు. కొల్లిజియం వ్యవస్థను రద్దుచేయడంప్రభుత్వ ఆలోచన ఎంతమాత్రం లేదని అన్నారు. సుప్రీంకోర్టుప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ వైవిచంద్ర చూడ్‌కు నిర్మాణాత్మక కొల్లిజియం వ్యవస్థను రాజానయంగ ధర్మాసనం పరిశీలన, మార్గదర్శ కాలను అనుసరించి మాత్రమే పని చేస్తుందని, రాజ్యాంగ ధర్మాసనం ప్రభుత్వం, కొల్లిజియం పరస్పరం పనిచేయాలని నియామకాల ప్రక్రియలో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం నొక్కి చెప్పిందన్నారు. న్యాయశాఖమంత్రిగా రాజ్యాంగధర్మాసనం ఉత్తర్వు లను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్య త తనకు ఉన్నదని అన్నారు. ప్రతి అంశంలోను వివాదాన్ని లేవనెత్తి సమస్యలు సృష్టించేందుకు కొందరు సిద్ధంగా ఉంటారన్నారు. కొల్లిజియం వ్యవస్థ ఉన్నంతకాలం ప్రత్యామ్నాయ వ్యవస్థ ఉండనే ఉండదని, పార్లమెంటు కొత్త వ్యవస్థను తీసుకువచ్చేంతవరకూ కొల్లిజియం వ్యవస్థకు ముప్పు అనేదే ఉండదని ఆయన స్పష్టంచేసారు. ప్రస్తుత వ్యవస్థను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని రాజ్యాంగ ధర్మాసనం అభిమతంప్రకారం ముం దుకు వెళతామని అన్నారు. ప్రధాన న్యాయమూర్తితో చర్చించిన అనంతరం ఇప్పటికే కొన్ని సానుకూల చర్యలు తీసుకున్నట్లు న్యాయశాఖ మంత్రి వివరించారు. కార్యనిర్వాహక, శాసనవ్యవస్థ, న్యాయవ్యవస్థల్లో పరస్పర సహకారం ముఖ్యమని, ఏ ఒక్కవిభాగం విధిగాముందుకుపోలేదని అలాగే ఏ ఒక్కవిభాగాన్ని ఏకాకిని చేయలేదమని న్యాయశాఖమంత్రి వివరించారు. క్షేత్ర స్థాయికి న్యాయం చేకూరాలన్న లక్ష్యం తోనే వ్యవస్థలన్నీ సమిష్టి కృషిచేస్తున్నాయన్నారు. ఇవన్నీ అర్ధంచేసుకోకుండా కొందరు వ్యక్తులు విమ ర్శల తుపాకులు ఎక్కుపెడుతుంటారని, వ్యాఖ్యలు చేస్తుంటారని అన్నారు.

# డిఎంకె కార్యకర్తపై గవర్నర్ రవి పరువునష్టం దావా



**చెన్నై,న్యూఢిల్లీ, జనవరి 19:** అధికారంలోని డిఎంకెపార్టీనుంచి సస్పెండ్ అయిన కార్యకర్తపై తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్‌రవి పరువునష్టం దావా దాఖలుచేసారు. కాశ్మీర్‌కువెళ్లిపోండి అని చేసిన వ్యాఖ్యలపై గవర్నర్ తీవ్రంగా స్పందించారు. డిఎంకె కార్యకర్త శివాజీ కృష్ణమూర్తిపై గవర్నర్ చెన్నై కోర్టులో బుధవారం ఈకేసును దాఖలుచేసారు. శివాజీ గవర్నర్‌ను అగౌరవపరిచేవిదంగా వ్యాఖ్యలుచేసారని ఆయన వాదించారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రసంగంలో కొంతభాగాన్ని వదిలివేసారని గవర్నర్‌పై అధికార డిఎంకె తీవ్ర వ్యాఖ్యలుచేస్తున్న సంగతి తెలిసిందే. అంబేద్కర్‌పేరును పలకనిపక్షంలో రాష్ట్రగవర్నర్ కాశ్మీర్‌కు పోవాలని, దాంతో ఆయన్ను తీవ్రవాదులు కాల్చివేస్తారని కించపరుస్తూ వ్యాఖ్యలు చేసారు. రాజ్యాంగం పేరుతో ప్రమాణం చేయలేదని, రాజ్యాంగాన్ని రాసింది అంబేద్కర్‌కాదా, నా తాతగారా ఎవరు రాసారు. మీరు ఆయన పేరును పలకని పక్షంలో మీరు కాశ్మీర్‌కువెళ్లిపోవచ్చు. ఉగ్రవాదులు మిమ్మల్ని అణిచివేస్తారని శివాజీ పేర్కొన్నారు. అధికార డిఎంకె మాత్రం ఈ వ్యాఖ్యలకు దూరంగానే ఉంది. పార్టీకి సంబంధంలేదని, పేర్కొంటూ పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినందున గతవారంలోనే పార్టీనుంచి సస్పెండ్‌చేసినట్లు వెల్లడించింది. బిజెపి ఆదేశాలతో రాష్ట్రగవర్నర్‌ఫనిచేస్తున్నారంటూ తమిళనాడులో అధికారడిఎంకె తీవ్రస్థాయిలో గవర్నర్ చర్యలను వ్యతిరేకించింది. అసెంబ్లీలో గవర్నర్‌ప్రసంగంలో ప్రభుత్వం ఇచ్చిన నివేదిక కాపీలో కొంతభాగాన్ని తప్పించి చదవడంపై ఈ వివాదం మరింత ముదిరింది. పెరియార్, బిఆర్ అంబేద్కర్; కెకామరాజ్; సిఎన్ అన్నాదురై కరుణానిధి వంటినేతలపేర్లను విస్మరించారనిడిఎంకెసభ్యులు పెద్ద ఎత్తున ధ్వజమెత్తారు. డిఎంకె ప్రతిపాదిస్తున్న ద్రవిడియన్ నమూనా అన్న పదాలను కూడా విడిచిపెట్టారు. ఆర్ ఎన్‌రవి సభనుంచి వెనువెంటనే నిష్క్రమించారు. జాతీయ గీతాలాపనకు సైతం వేచి ఉండకుండా వెళ్లిపోయారు. మంత్రులు,సభ్యులకు పంపిణీచేసిన ప్రసంగం కాపీని ఉదహరిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ గవర్నర్ ప్రసంగంపై తీర్మానాన్ని ప్రతిపాదించారు. అంతేకాకుండాసభ్యులకు పంపించిన ప్రసంగం కాపీలను కూడా ప్రస్తావించారు. అసెంబ్లీ సాంప్రదాయాలకు విరుద్ధంగా గవర్నర్ వ్యవహరించారని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెంటనే జోక్యంచేసుకుని గవర్నర్ రాజ్యాంగబద్ధులై ఉండేటట్లు ఆదేశించాలనలసూచించారు. డిఎంకెమిత్రపక్షం కాంగ్రెస్ వంటి పార్టీలుకూడా గవర్నర్‌ను వెంటనే రీకాల్‌చేయాలనిపట్టుబట్టాయి.

## టీచర్‌ను కత్తితో పొడిచిన విద్యార్థి

**న్యూఢిల్లీ, జనవరి 19:** ఢిల్లీప్రభుత్వ స్కూలులో ఒక విద్యార్థి పరీక్షలు జరుగుతున్న సమయంలోనే టీచర్‌ను పదేపదే కత్తితోపొడిచినట్లు పోలీసులు తెలిపారు. భూదేవ్ అనే టీచర్ ఈ స్కూలును సందర్శించి ప్రాక్టీకల్‌పరీక్షలను పరిశీలించడానికి ఇన్విజిలేటర్‌గా వచ్చారు. ఆయన్ను ఒక విద్యార్థి కత్తితో పదేపదే పొడిచినట్లు తేలింది. ప్రస్తుతం ఆతడిని బిఎల్‌కె కపూర్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

# శబరిమల ఆదాయం రూ.330 కోట్లు

**తిరువనంతపురం, జనవరి 19:** కేరళలోని శబరిమల ఆలయం గురించి తెలియని వారుండరు. ఏటేటా అయ్యప్ప దీక్ష తీసుకునే భక్తులు ఒక్కసారైనా వెళ్లాలనుకునే ప్రధాన పుణ్యక్షేత్రం శబరిమల. అందుకే యేటా కేవలం మూడు నెలలే అయ్యప్ప స్వాముల సీజన్ అయినప్పటికీ, శబరిమల వార్షిక ఆదాయం మాత్రం కోట్లల్లో ఉంటుంది. ఆ క్రమంలోనే ఈ యేడాది కూడా శబరిమల ఆలయానికి దాదాపు రూ.320 కోట్ల ఆదాయం వచ్చిందని ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు తెలిపింది. నేటితో వార్షిక తీర్థయాత్ర ముగియనుండడంతో ఆలయ ఆదాయాన్ని ప్రకటించింది ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు. జనవరి 14 నాటికి



శబరిమల కొండ ఆలయానికి మునుపెన్నడూ లేనంతగా గరిష్టస్థాయిలో రూ.320 కోట్ల ఆదాయం అందిందని ఆలయ బోర్డు సీనియర్ అధికారి తెలిపారు. ఇక 2018లో ఆలయానికి ఆదాయంగా వచ్చిన రూ.260 కోట్లు ఇప్పటివరకూ గరిష్ట ఆదాయంగా ఉండేది. అయితే రెండేళ్లపాటు వేధించిన మహమ్మారి విరామం తర్వాత పూర్తిస్థాయ తీర్థయాత్రకు అనుమతించింది ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు. ఆ కారణంగానే అన్ని ఆదాయ రికార్డులను, గణాంకాలను బద్ధలుకొట్టింది ఈ యేడాది ఆదాయం. ఈ క్రమంలో ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు అధ్యక్షుడు కె.అనంతగోపాలన్ మాట్లాడుతూ, ఆలయానికి వస్తున్న భక్తుల సంఖ్య, ఆదాయం రెండూ చాలా ఎక్కువగా ఉన్నాయి. మేము ఇంకా లెక్కిస్తూనే ఉన్నాము. ఒకటి, రెండు రోజుల్లో పూర్తి స్థాయి ఆదాయం లెక్కలు రానున్నాయి. మకర సంక్రాంతి రోజున 2 లక్షల మదికిపైగా అయ్యప్ప భక్తులు ఆలయ సందర్శన చేశారు. వివిధ శాఖలు, యాత్రతికుల సహకారంతో అంతా సజావుగా సాగింది. అయ్యప్ప ప్రసాదం నుంచే ఎక్కువ మొత్తంలో ఆదాయం వస్తుంది. దీని ద్వారా ఆలయానికి 60శాతానికిపైగా ఆదాయం సమకూరిందని తెలిపారు. కాగా శబరిమల ఆలయానికి అయ్యప్ప భక్తుల ఆగమనం ఈ యేడాది ఎక్కువగా ఉండడంతో ఆదాయం లెక్కల కోసం టిబిడి ఎక్కువ మంది సిబ్బందిని చేర్చుకోవాల్సి వచ్చింది. శబరిమల ఆదాయం నుంచే రాష్ట్రంలోని ట్రావెన్‌కోర్ ప్రాంతంలోని అనేక చిన్న దేవాలయాలకు, టిబిడి సిబ్బంది జీతాలను కూడా అందిస్తుంది బోర్డు. అయితే గత నెలలో కేరళ హైకోర్టు జోక్యం చేసుకుని రోజువారీ యాత్రికుల సంఖ్యను 90వేలకి పరిమితం చేసింది. కానీ పవిత్ర పర్వదినాలలో ఆ ఆదేశాలను రద్దుచేశారు. ఇక వార్షిక తీర్థయాత్ర సీజన్‌లో ఈ ఆలయం రెండుసార్లు తొక్కిసలాట వంటి పరిస్థితులను చూసింది. అంతేకాకుండా ఈ సీజన్‌లో ఆలయ సందర్శన కోసం దేశవ్యాప్తంగా ఉన్న భక్తులు లక్షలాది సంఖ్యలో వస్తుంటారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 134

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,81,505

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 134 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,81,505కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,48,815మంది కోలుకోగా 1962మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,728కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,992కి చేరగా,79,88,445 మంది వరకు కోలుకున్నారు.1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,332కి చేరింది.అందులో 67,56,475మంది కోలుకున్నారు.71,570మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,577 చేరింది.అందులో 40,32,164మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,584కి చేరింది.అందులో 35,56,482 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# మిశ్రాకు బెయిలిస్తే సమాజానికి తప్పడు సంకేతాలు

## లఖింపూర్‌ఖేరికేసులో సుప్రీంకు యుపి ప్రభుత్వం

**న్యూఢిల్లీ, జనవరి 19:** లఃంపూర్‌ఖేరి జిల్లాలోని టికునాలో జరిగిన రైతులపై మంత్రికాన్వాయ్ దూసుకుపోవడం ఆపై ఆరుగురు రైతులు సిబ్బంది జర్నలిస్టు సైతం చనిపోయిన సంగతి తెలిసిందే. ఈకేసులో సుప్రీంకోర్టు బెయిల్‌పిటిషన్ వాదనలు జరుగుతున్నాయి. మంత్రి కుమారునికి బెయిల్ ఇస్తే సమాజంలో తప్పుడు సంకేతాలు పోతాయని ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వివరించింది. అదనపు అడ్వకేట్‌జనరల్ ఉత్తరప్రదేశ్ గరిమా పరిషద్ తరపున వాదనలు వినిపిస్తూ ఇదొక హేయకరమైన చర్య అని, అత్యంత దారుణమైన నేరమని ఇలాంటికేసుల్లో బెయిల్ ఇస్తే



సమాజంలోకి తప్పుడు సంకేతాలుపోతాయని వాదించారు. సుప్రీం బెంచ్‌పై జస్టిస్ సూర్యకాంత్ జస్టిస్ జెకె మహేశ్వరిలు ఉన్న బెంచ్‌పైకి ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. హేయకరమైన చర్య అని, అత్యంత దారుణమైననేరమన్న వెర్షన్లపై తాము వ్యాఖ్యానించబోమని సుప్రీం వెల్లడించింది. కేవలం ఈ నేరంలో మంత్రి కుమారుడి పాత్ర ఉందని మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటున్నట్లు తెలిపారు. మంత్రికుమారుడు ఏదైనా ఎక్కడయినా సాక్ష్యాలు తొక్కిపెట్టి, చెరిపివేసేందుకు ఏమైనా ప్రయత్నించారా అని సుప్రీం బెంచ్‌ప్రశ్నించింది. దీనికి ఎఎజి స్పందిస్తూ ఇప్పటివరకూ అలా జరగలేదని చెప్పారు. సీనియర్ న్యాయవాది దుష్యంత్‌దవే మాట్లాడుతూ ఇలాంటికేసుల్లో బెయిల్ మంజూరుచేస్తే సమాజానికి తీవ్రస్థాయి వ్యతిరేకసందేశం పోతుందని, ఇదొక కుట్రకేసు అని వ్యూహాత్మక హత్య అని ఛార్జిషీట్‌నుంచే తాను చూపిస్తానని ఆయనొక శక్తివంతమైన వ్యక్తికుమారుడని, అంతేకాకుండా ఒక ప్రభావశీల న్యాయవాది ఆయనకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి మిశ్రా తరపున వాదనలు వినిపిస్తూ దవే వాదనలను కొట్టిపారేసారు. ఏమిటిది? ఎవరుశక్తిమంతులు, మనం ప్రతిరోజూ హాజరవుతున్నాం. బెయిల్ మంజూరు చేయకుండా ఉండేందుకు ఇదొక షరతు అనుకోవాలా అని రోహత్గి తీవ్రస్వరంతో వాదనలు వినిపించారు. ఏడాదికిపైగా తన క్లయింటును కస్టడీలోనే ఉంచారని, ఏస్థాయిలో విచారణజరుగుతుందో మీకే తెలుస్తున్నదని బెంచ్‌దృష్టికి తెచ్చారు. ఈ విచారణ ఏడెనిమిదేళ్లపాటుకొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈకేసులో ఫిర్యాది జగ్‌జీత్‌సింగ్ ప్రస్తావిస్తూ ఆయన ఎంతమాత్రం ప్రత్యక్ష సాక్షికాదని, ఎవరోచెప్పినదాన్ని తీసుకని ఆయన ఫిర్యాదుచేసారని ఆయన ఫిర్యాదు పరిగణనలోకి తీసుకోకూడదన్నారు. ఆయన కేవలం ఫిర్యాది మాత్రమేనని ప్రత్యక్ష సాక్షి కాదని వాదించారు. భారీ ఎత్తున ప్రజలు ఆప్రాంతంలో ఉన్నారని, అత్యంత దారుణంగా మేం కారును వారిపైకి పోనిచ్చామని చెపుతున్నారని, ఎఫ్ఐఆర్‌ను కూడా ప్రత్యక్షసాక్షి కాని వ్యక్తి చెపితే ఫిర్యాదును నమోదుచేసారని రోహత్గి వెల్లడించారు. మొదటిదశలోనే తన క్లయింట్‌కు బెయిల్ ఒచ్చిందని, ఇది ఎంతమాత్రం కట్టుకత కాదని, తన కథలో వాస్తవం ఉందని రోహత్గి వాదించారు. తన క్లయింట్ నేరగాడు కాదని, ఎలాంటి పాతచరిత్రకూడా లేదని అన్నారు. 2021 అక్టోబరు 3వ తేదీ లఃంపూర్‌ఖేరి జిల్లాలోని టికునా గ్రామంలో జరిగిన హింసదో ఎనిమిది మందిచనిపోయారు. యుపి డిప్యూటిసిఎం కేశవ్‌ప్రసాద్‌మౌర్య ఆ ప్రాంతానికి వస్తున్న సమాచారంపై ఆయన్ను నిలదీసేందుకు ఆప్రాంతంలో రైతులు నిరసనలె తెలిపారు. యుపి పోలీసుల ఎఫ్ఐఆర్‌ప్రకారం నలుగురురైతులమీదికి మంత్రి కుమారుడు ఆశిశ్‌మిశ్రాకూర్చున్న ఎస్‌యువి దూసుకపోయిందని, ఈ సంఘటనతో డ్రైవర్; మరో ఇద్దరు బిజెపి కార్యకర్తలను రైతులు ఆగ్రహంతో దాడులుచేసారని, ఒక జర్నలిస్టుకూడా ఈ హింసలో చనిపోయారన్నారు. గత ఏడాది డిసెంబరు ఆరవ తేదీ విచారణచేస్తున్న కోర్టు ఆశిష్‌మిశ్రాపై అభియోగాలునమోదుచేఇసంది. ఆయనతోపాటు మరో 12 మందిపైనా అభియోగాలునమోదుచేసి హత్య, నేరపూరిత కుట్రల వంటి సెక్షన్లు నమోదుచేసింది. ఆశిష్‌మిశ్రాతోపాటు మొత్తం 13 మందిని నిందితులుగాచేర్చిన పోలీసులు ఐపిసి 147, 149, చట్టవ్యతిరేక సమూహం, హత్య 302, హత్యాయత్నం 307కింద కేసులునమోదుచేసింది. 427 ఐపిసి, 120బి మోటారు వాహనచట్టం 177 కిందకూడా కేసులునమోదుచేసింది. నిందితులు 12 మంది అంకిత్‌దాస్, నందన్‌సింగ్ బిస్త్, లతీఫ్‌కాలే, సత్యం అలియాస్ సత్యప్రకాష్ త్రిపాఠి, శేఖర్‌భర్తి, సుమిత్ జైస్వాల్, ఆశిష్ పాండే, లవ్‌కుశ్ రాణా, శిశుపాల్, ఉల్లాస్‌కుమార్ అలియాస్ మోహిత్‌త్రివేది, రింకు రాణా, ధర్మేంద్ర బంజారాలపై కేసులునమోదుచేసి అరెస్టుచేసింది. ప్రస్తుతం వారంతా జైలులో ఉన్నారు. గత ఏడాది డిసెంబరు 12వ తేదీ బెయిల్‌పటిషన్‌పై విచారణచేసిన సుప్రీం రాష్ట్రప్రభుత్వ స్పందనను కోరింది. ఆశిష్‌మిశ్రా బెయిల్ పిటిషన్‌ఖు మంజూరుచేస్తే సమాజానికి తప్పుడుసంకేతాలు పోతాయని, ఆయనపై నమోదుచేసిన అభియోగాలు తీవ్రస్థాయిలోఉన్నాయన్నారు.

# ప్రధాని మోడీకి జైకొట్టిన హైకమాండ్

**న్యూఢిల్లీ, జనవరి 19:** ప్రధాని నరేంద్ర మోడీపై బిజెపి జాతీయ కార్యవర్గం ప్రశంసల వర్షం కురిపించింది. దేశానికే కాదు మొత్తం ప్రపంచానికే ఆయన సుప్రీం నేత అని, అత్యంత



ప్రజాదరణ కలిగిన నేత అని చెప్పుకొచ్చింది. ప్రపంచ భవిష్యత్తుకు రక్షకుడిగా మోడీ నాయకత్వంలోని భారతదేశం అవతరించిందని పేర్కొంటూ రాజకీయ తీర్మానాన్ని పాస్ చేసింది. జి20, షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల సదస్సులకు మోడీ నాయకత్వంలోని భారతదేశం అధ్యక్షత వహిస్తోందని, దేశ చరిత్రలో కొత్త అధ్యాయాలు లిఃస్తోందని కొనియాడింది. మనదేశ బలం, సామర్థ్యాల గురించి మొత్తం ప్రపంచం తెలుసుకుందని, కరోనా సంక్షోభం, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వంటి సందర్భాల్లో ఇండియా సామర్థ్యం ఏంటో బయటపడిందని పేర్కొంది. పర్యావరణం, ప్రకృతి, మానవత్వాన్ని కాపాడే విషయంలో ప్రపంచానికి భారతదేశం నాయకత్వం వహిస్తుందని చెప్పుకొచ్చింది. దేశానికే కాదు ప్రపంచానికే సుప్రీం, అత్యంత ప్రజాదరణ కలిగిన నేత ప్రధాని మోడీని బిజెపి జాతీయ కార్యవర్గం అభినందిస్తోంది అని తీర్మానంలో బిజెపి పేర్కొంది. బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఆమోదించిన రాజకీయ తీర్మానాన్ని విడుదల చేసింది. ఒకే ఏడాదిలో జి20, ఎస్‌సిఓ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వంటి ప్రతిష్టాత్మక సంస్థల సదస్సులకు అధ్యక్షత వహించడం, మనదేశశక్తిని ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయని చెప్పేందుకు నిదర్శనమని వివరించింది. నిరాధార ఆరోపణలు ఎక్కువ కాలం నిలబడవు. గుజరాత్ అల్లర్ల కేసులో 20 ఏళ్లపాటు మోడీని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రతిపక్షం ప్రయత్నించింది. కానీ ఈ అవమానాలను ప్రధాని మోడీ నీలకంఠుడిలా భరించారు. దేశ అభివృద్ధి కోసం పాటు పడ్డారు. అల్లర్ల కేసులో మోడీకి సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చి ప్రతిపక్షాల తప్పుడు ప్రచారానికి ముగింపు పలికింది అని బిజెపి పేర్కొంది.



# రాహుల్ గాంధీ ‘ పప్పు’ కాదు

## వెరీ స్మార్ట్: ఆర్‌బిఐ మాజీ గవర్నర్

**న్యూఢిల్లీ, జనవరి 19:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ప్రశంసలు కురిపించారు. రాహుల్ గాంధీ పప్పు కాదని ఆయన నిజంగా చాలా స్మార్ట్ అంటూ కితాబిచ్చారు. దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సుకు హాజరై రఘురామ్ రాజన్ ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రాహుల్‌కు ప్రాధాన్యతలు ఏమిటన్న విషయంతో పాటు నష్టాలను అంచనా వేయగల సామర్థ్యం ఉందన్నారు. రాహుల్ గాంధీకి పప్పు అనే ఇమేజ్ రావడం దురదృష్టకరమని నిజానికి ఆయన తెలివైన వ్యక్తి అని అన్నారు. దాదాపు పదేళ్లపాటు వారితో కలిసి సన్నిహితంగా ఉన్నానని అనేక విషయాల్లో రాహుల్ సమర్థుడు అని ప్రశంసలు కురిపించాడు. రాజకీయాల్లోకి రాబోతున్నట్లు వస్తున్న వార్తలను ఈ సందర్భంగా రాఘురామ్ రాజన్ ఖండించారు. ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన భారత్ జోడో యాత్రలో రాఘురామ్ రాజన్ రాహుల్ గాంధీతో కలిసి నడిచారు. భారత్ జోడో యాత్ర విలువల కోసం కట్టుబడి ఉండడంతోనే ఆ యాత్రలో తాను పాల్గొన్నట్లు వివరించారు. తాను ఏ రాజకీయ పార్టీలో చేయబోవడం లేదన్నారు.

# ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్‌ను కారుతో లాక్కెళ్లిన క్యాబ్ డ్రైవర్

**న్యూఢిల్లీ, జనవరి 19:** మహిళల రక్షణను పరిరక్షించి, పర్యవేక్షించే మహిళా కమిషన్ చైర్ పర్సన్‌కే వేధింపులు ఎదురయ్యాయి. ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్ స్వాతి మలివాల్‌తో ఓ క్యాబ్ డ్రైవర్ అసభ్యంగా ప్రవర్తించాడు. అంతేకాకుండా కారుతో 10 నుంచి 15 మీటర్ల దూరం లాక్కెళ్లాడు. ఢిల్లీలోని ఎయిమ్స్ గేట్ 2 దగ్గర గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతడిని హరీషన చంద్ర (47)గా గుర్తించారు. ఘటన సమయంలో అతడు మద్యం మత్తులో ఉన్నట్లు తేల్చారు. ఫుట్ పాత్‌పై స్వాతి తన టీమ్‌తో కలిసి నిలబడ్డారు. ఇంతలో అక్కడికి కారులో వచ్చిన హరీశ్



చంద్ర, తన కారులో కూర్చోవాలని స్వాతి మలివాల్‌ను అడిగాడు. దీంతో అతడిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే స్వాతి చెయ్యి కారులో ఉండగానే విండో గ్లాస్‌నూ అతడు మూసేశాడు. అలాగే కొద్దిదూరం కారును నడిపి ఆమెను లాక్కెళ్లాడు అని పోలీసులు చెప్పారు. నిందితుడిపై 323, 341, 354, 509 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని తెలిపారు. డిసెంబరు 31న రాత్రి స్కూటర్ వెళ్తున్న అంజలీ సింగ్ అనే మహిళను కొందరు కారుతో ఢీకొట్టారు. దాదాపు 12 కిలోమీటర్ల దూరం ఆమెను కారుతో ఈడ్చుకెళ్లారు. సంచలనం రేపిన ఈ కేసులో ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనను మరువకముందు స్వాతి మలివాల్‌కు అలాంటి పరిస్థితే ఎదురుకావడం ఆందోళనను కలిగిస్తోంది.

## ఎన్నికలలో నకిలీ వార్తలకు చెక్! ఇకపై వాటికి స్టిక్కర్లు

**న్యూఢిల్లీ, జనవరి 19:** భారతదేశం లాంటి సువిశాల దేశంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడం పెద్ద టాస్క్. ఎక్కడ తప్పులు దొర్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నప్పనటికీ, అనేక చోట్ల పొరపాట్లు బహిర్గతం అవుతూనే ఉన్నాయి. మరికొన్ని సందర్భాల్లో తప్పుడు కథనాలు ఓటర్లను మరింత కన్ఫ్యూజన్‌ను క్రియేట్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలలో తప్పుడు ప్రచా రాలను అరికట్టేందుకు ఎన్నికల సంఘం వినూత్న ఆలోచన చేస్తోంది.

# కేరళలో ఎల్జేడి, జెడిఎస్ విలీనానికి ఉభయుల అంగీకారం

**కోజికోడ్, జనవరి 19:** కర్ణాటకలో కీలకరాజకీయ పార్టీగా ఉన్న జెడిఎస్ సెక్యూలర్‌పార్టీతో కేరళ ఎల్జేడి విలీనానికి అంతా సిద్ధం అయింది. జెడిఎస్‌కు మాత్యూ తామస్ రాష్ట్ర అధ్యక్షుడుగా కొనసాగుతారు. సెక్రటరీ జనరల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్, పార్లమెంటరీబోర్డు ఛైర్మన్ పదవులు మాత్రం ఎల్జేడికి కేటాయించారు. పదమూడేళ్లపాటు ఉప్పునిప్పుగా కొనసాగిన లోక్‌తాంత్రిక్‌జనతాదళ్ చివరకు జెడిఎస్‌లో విలీనానికి ముందుకువచ్చింది. కేరళ రాష్ట్రయూనిట్‌కు మాథ్యూ థామస్ అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. ఇపుడు జెడిఎస్‌గా ఆపార్టీ కేరళలో ఉనికిలోకి వస్తోంది. అలాగే కేరళలోని అధికార కమ్యూనిస్టు మార్క్సిస్టుపార్టీ, వామపక్ష డెమొక్రాటిక్‌ఫ్రంట్‌లు రెండూ కూడా విలీనానికి ముందుకువచ్చాయి. రాష్ట్ర అధ్యక్షపదవిపై ఒక నిర్ణయానికి అవగాహనకు రావడం, కేబినెట్ బెర్త్ ఇవ్వడం జిల్లా, రాష్ట్రస్థాయిల్లో పార్టీ పదవుల పంపకం వంటివి కీలకంగా నడిచాయి. ఒకప్పుడు ఇదేపార్టీ జెడిఎస్‌కు అనుకూలంగా ఉండేది. తిరిగి వామపక్ష కూటమితోచేతులుకలిపింది.


**Municipal Corporation:Tirupati**

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-Procurement platform from the "eligible contractors" for the following works.

| IFB No. | Name of the work | No.of works | ECV amount in Rupees in lakhs |
|---|---|---|---|
| IFB No. 276 to 301/GE N/22-23/ to, Date: -01-2023 | Formation of 80 feet Roads, 60 feet Roads and 40 feet Roads | 17 works | 2038.94 |
| Total | | 17 works | 2038.94 |

' For particulars please contact Municipal Engineer during office working hours (or) see e-Procurement market place : https://tender.apeprocurement.gov.in.

Commissioner,
Municipal Corporation, Tirupati

# బర్డ్‌లో రోగులకు మరింత మెరుగైన వైద్యం

## - అన్నప్రసాదం నాణ్యతపై జెఇఓ సదాభార్గవి తనిఖీలు



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న తిరుపతి బర్డ్‌ఆస్పత్రిలో రోగులకు మరింత మెరుగైన వసతులు, వైద్యం అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి జెఇఓ సదాభార్గవితెలిపారు. రోగులకు అందిస్తున్న పాలు, అన్నప్రసాదం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఉదయం జెఇఓ సదాభార్గవి బర్డ్ ఆస్పత్రికి చేరుకుని వైద్యం అందుకునేందుకు వేచి ఉన్న ఓపి రోగులను, వారి సహాయకులను, వార్డుల్లో వైద్యం అందుకుంటున్న రోగులను కలసి పలకరించారు. ఇక్కడ సదుపాయాలపై ఆమె అధికారులతో కలసి ఆరా తీశారు. బర్డ్ ఆస్పత్రిపై నమ్మకంతో రోగులు వైద్యం అందుకునేందుకు ఇక్కడకు వస్తుంటారని, వారికి మెరుగైన వసతులు, వైద్యం అందించే దిశగా అవసరమైన కార్యాచరణ సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి ముందు, వెనుక మొక్కలు పెంచి ఆహ్లాదకర వాతావరణం కల్పించాలన్నారు. ఆస్పత్రి కొత్తబ్లాక్‌లో కేఫ్తెరియా, పాతబ్లాక్ వద్ద ఖాళీస్థలంలో రోగులు వారి సహాయకులకు క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రిలోని కారిడార్లు, వార్డుల ఆవరణ శుభ్రంగా ఉంచాలని, మరింత అందంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్దంచేయాలని , రోగులు ఆస్పత్రిలోచేరినప్పటి నుంచి డిశ్చార్జి అయ్యే వరకు చేసిన వివిధ రకాల పరీక్షలు,అందించిన వైద్యం కంప్యూటరైజ్ చేయాలని జెఇఓ ఆదేశించారు.

జెఇఓ వెంట బర్డ్ ఆస్పత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ ఆర్.రెడ్డప్పరెడ్డి, అదనపు ఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్‌కుమార్,సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ కిశోర్ ,ఇఇ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# 28న ఉదయం నుంచి రాత్రి వరకు వాహనసేవలు!

## - సూర్యప్రభతో మొదలై చంద్రప్రభతో ముగింపు



**తిరుమల, జనవరి 19ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల కొండపై ఈనెల 28వతేదీ శనివారం రథసప్తమి,సూర్యజయంతి పర్వదినాన ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరాయంగా ఏడువాహనసేవలు ఊరేగనున్నాయి. సాధారణంగానే మాఘమాసంలో వచ్చే సప్తమి తిథిన సూర్యజయంతి జరుపుకోవడం విశేషం. ఆరోజు దేవదేవుడు ఏడు కొండల వెంకన్న ఏడువాహనాలపై భక్తులకు దర్శనమిస్తాడు. తొలి వాహనంగా సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, చక్రస్నానం, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలతో బాటు చివరగా రాత్రి 8గంటలకు చంద్రప్రభ వాహనంపై మలయప్ప స్వామి దర్శనమివ్వనున్నారు. బ్రహ్మోత్సవాల తరహాలోనే మినీబ్రహ్మోత్సవాన వాహనసేవల వీక్షణకు భక్తులు అశేషసంఖ్యలోతిరుమలకు చేరుకోనున్నారు. ఆలయ మాఢవీధుల్లో దాదాపు 1.50లక్షలమంది భక్తులు కూర్చుని వాహనసేవలువీక్షించేందుకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటు, భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకు అల్పాహారం, అన్నప్రసాదాలు, తాగునీరు. కాఫీ, పాలు,టీ నిరంతరాయంగా పంపిణీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఉదయం 5.30గంటలకే సూర్యవాహనం: సూర్యజయంతి పర్వదినం పురస్కరించుకుని 28వతేదీ ఉదయం 5.30గంటలకే మలయప్పస్వామి ఉభయ నాంచారులతో కలసి వాహనమండపం నుంచి తొలివాహనంగా సూర్యప్రభవాహనాన్ని అధిరోహించి ఊరేగుతారు. ఆ తరువాత వరుసగా ఉదయం 9గంటలకు చిన్న శేషవాహనం, ఉదయం 11గంటలకు గరుడ వాహనం , మధ్యాహ్నం 1గంటకు హను మంత వాహనం, మధ్యాహ్నం 2 గంటలకు చక్రస్నానం, సాయంత్రం 4 గంటలకు కల్పవృక్షవాహన, సాయంత్రం 6గంటలకు సర్వభూపాలవాహనం, రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహన సేవలు జరుగుతాయి. ప్రతి వాహనంలోనూ శ్రీవేంకటేశ్వరుని ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. 28వతేదీశనివారం ఆలయంలో అన్ని సేవలు రద్దుచేశారు. విఐపి బ్రేక్ దర్శనాలు రద్ద య్యాయి. పూర్తిగా సర్వదర్శనంలోనే భక్తులు మూలవిరాట్టును దర్శించుకోవాల్సి ఉంది.



# సామాన్య భక్తుల గదుల అద్దె రూపాయి కూడా పెరగలేదు

## :టిటిడి బోర్డు సభ్యుడు పోకల

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వచ్చే భక్తులకు వసతికోసం కేటాయించే అద్దె గదుల పై అపోహలు వద్దని, శ్రీవారి భక్తులు దుష్ప్రచారాన్ని నమ్మవద్దని టిటిడి పాలకమండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. తిరుమలలో టిటిడి వసతి గదులకు సంబంధించిన వాస్తవాలను ఆయన వివరించారు. తిరుమలలో సామాన్యభక్తుల సౌకర్యార్థం 7వేల వరకు గదులు ఉన్నాయి. ఇందులో 5వేల గదులు 50 రూపాయలు, 100 రూపాయలు అద్దెతో భక్తులకు అందిస్తున్నారు. 75శాతం సామాన్యభక్తులకు అందుబాటులోనే టిటిడి యాజమాన్యం సౌకర్యవంతమైన వసతులను అందిస్తోంది. పలు చోట్ల ఉన్న ఈ ఐదువేల గదులను 120 కోట్ల రూపాయలు వెచ్చించి ఆధునీకరణ చేయడం జరిగింది. ఒక్కరూపాయి కూడా అదనంగా అద్దెను పెంచలేదన్నారు. అలాగే 1,250 గదులు వెయ్యి రూపాయలు(రూ.1,000/-)టారిఫ్‌తోనే ఉన్నవి ఆన్‌లైన్‌ద్వారా 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు బుక్‌చేసుకునే భక్తులు అడ్వాన్స్ అకామిడేషన్ ఆప్షన్ ద్వారా బుక్‌చేసుకునేందుకు 1,250 గదులు అందు బాటులో ఉన్నాయి. మిగిలిన 1,250 గదులు పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో వివిఐపిల కేటాయింపులకు కేటా యించడం జరిగింది. వివిఐపిలకు కేటాయించే గదుల్లోనే 170 గదుల్లో ఆధునీకరణ, అత్యాధునిక సౌకర్యాలు గీజర్లు, ఏసిలు, నాణ్యమైన కొయ్య మంచాలు, దివాన్ ,టివి తదితర వసతులు కల్పించబడింది. ఈగదుల అద్దె మాత్రమే పెంచడం జరిగిందన్నారు. సామాన్యభక్తులు కోసం ఉన్న 50,100 రూపాయలు గదుల్లో అన్ని సౌకర్యాలు కల్పించడంతో విద్యుత్ ఛార్జీలు. ఇతర నిర్వహణ ఖర్చులు రోజుకు 250 రూపాయలు వ్యయం అవుతుందని అయినా సామాన్యభక్తులపై భారం వేయలేదన్నారు. ఇవిగాక తిరుమలలో సామాన్యభక్తులకు నాలుగు వసతి సము దాయల్లో దాదాపు 7,400 లాకర్లులో దాదాపు 15వేల మంది వరకు భక్తులకు ఉచితంగా బస కల్పిస్తోంది. ఇంకా రానున్న రోజుల్లో మరో 5వేలమంది భక్తులకు ఉచితంగా వసతి,లాకర్లు, మరుగుదొడ్లు, స్నానపగదులు కల్పించేందుకు పిఎసి 5కూడా నిర్మించనున్నట్లు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ తెలిపారు.

# మహాశివరాత్రి లోపల అయిదు ఆలయాల కుంభాభిషేకానికి సన్నాహాలు

## చల్లేశ్వరస్వామి ఆలయ పనులను పరిశీలించిన చైర్మన్



**శ్రీకాళహస్తి,జనవరి 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తూ జీర్ణోద్ధారణ పనులు శరవేగంగా జరుగుతున్న ఐదు ఆలయాలకు కుంభాబిషేకం జరపటానికి సన్నాహాలు చేస్తున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.గురువారం పట్టణంలోని పానగల్‌లో వెలసిన చల్లేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న జీర్ణోద్ధారణ పనులను ఆలయాధికారులతో కలసి పరిశీలించారు.పనులను పరిశీలించిన ఆయన ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను పనులు యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని ఆదేశించారు.పురాణ ప్రసిద్ధి చెందిన చల్లేశ్వరస్వామి ఆలయం పనులను చేపట్టారు. అలాగే ఇక్కడ నందీశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు రూ.14లక్షలతో చేపట్టారు. పురాతనమైన ఆలయం చుట్టూ గృహాలు ఏర్పడటంతో బయటకు ఆలయం కనబడటం లేదు.దాంతో ఇక్కడ చక్కటి ఆర్చి నిర్మాణాన్ని చేపట్టారు. ఆలయంలోపల ఫ్లోరింగ్ దెబ్బతినటంతో దానిని బాగు చేయటానికి ఆదేశించారు. ఇక్కడ కొత్తగా నందీశ్వరవిగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సుమారు 10 నెలలుగా పురాతనమైన ఆలయాల జీర్ణోద్ధారణకు ప్రాధాన్యత ఇచ్చినట్లు వివరించారు.అంతేకాక కనకాచలంపై వెలసిన కనక దుర్గమ్మ ఆలయ బాగు చేసి కుంభాభిషేకం నిర్వహించినట్లు వివరించారు. విజ్ఞాన గిరిపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం అభివృద్ధి చేపట్టి ఇక్కడ కుంభాభిషేకం జరిపించామన్నారు. ప్రస్తుతం చల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చల్లేశ్వరస్వామి ఆలయ కుంభాభిషేకానికి సంబంధించి వేదపండితులతో చర్చించారు. చల్లేశ్వరస్వామి ఆలయం శాండ్‌బ్లాస్టింగ్ పనులను రూ.16లక్షలతో చేపట్టారు. శాండ్‌బ్లాస్టింగ్ పనులు పూర్తి కావటంతో ఆలయానికి కొత్త శోభ చోటు చేసుకుంది.అనుబంధ ఆలయాల రూపు రేఖలు మార్చి రాబోవు తరాలకు ఆలయాల ప్రాశస్త్యం తెలియజేయు విధంగా చర్యలు తీసుకుంటున్నామని చైర్మెన్ వివరించారు.ఈ పరిశీలనల్లో పాలకమండలి సభ్యుడు సాధన మునస్వామి, ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ వేణుగోపాల్‌రెడ్డి, శోభారాణి, వర్క్ ఇన్స్పెక్టర్ సూర్యప్రకాష్, వైకాపా ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లపై 21న సమీక్ష: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారకశ్రీనివాసులు తెలిపారు.సమావేశం దేవస్థానం పరిపాలనా భవనంలో శాసనసభ్యులు బియ్యపుమధుసూధనరెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఏడాది గతం కన్నా భిన్నంగా,ఘనంగా నిర్వహించుటకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పలు సూచనలు చేసారన్నారు.ఆయన ఆదేశాల మేరకు ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికపై జరుగుతున్నాయని శ్రీనివాసులు వివరించారు.ఇప్పటికేశివరాత్రిబ్రహ్మోత్సవాలకు సంబంధించిన పనులను ఇంజనీరింగ్ విభాగం యుద్ధ ప్రాతిపదికపై చక చకా చేస్తున్నారన్నారు. ఈ ఏడాది శివరాత్రికి గతం కన్నా భక్తులు అత్యధికంగా హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు వచ్చిన భక్తులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు.ఈ ఏడాది మహాశివరాత్రి పర్వదినాన స్వామి దివ్యసన్నిధిలో భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.ఈ మేరకు గతానుభవాలతో ఇంజనీరింగ్ అధికారులు క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక శివరాత్రి పర్వదినాన ఆలయంలో స్వామి అమ్మవార్ల దర్శనాలు, లింగోద్భవ అభిషేకాలు, దర్శనాలకు సంబంధించి ఎలాంటి ఇబ్బంది లేకుండా సామాన్య భక్తులకు సైతం లింగోద్భవ అభిషేక దర్శనం కల్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని శ్రీనివాసులు వివరించారు.

అధికారుల మధ్య సమన్వయం కోసమే : శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి, వార్షిక బ్రహ్మోత్సవాల్లో అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అవసరమని శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. బ్రహ్మోత్సవాలు 13 రోజులు నిర్వహిస్తారని అయితే ఆలయం లోపల ఒకే ఒక రోజు ఉత్సవాలు ఉంటాయని మిగిలిన 9రోజులు ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలకే ప్రాధాన్యత ఉంటుందన్నారు.కాబట్టి గ్రామంలో జరుగు ఉత్సవాలకు సంబంధించి దేవస్థానం సిబ్బంది, అధికారులు, పోలీసు,మున్సిపల్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్అండ్‌బి శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని శ్రీనివాసులు తెలిపారు.వారిని సమన్వయ పరచటానికి ఈ నెల 21న ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉదయం 11 గంటలకు పరిపాలనాభవనంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు శ్రీనివాసులు వివరించారు.

# అల్పులే ఆడంబరంగా పలుకుతారు సజ్జనుడు చల్లగా పలుకుతారు

## కంచు మోగినట్లు.. కనకంబు మోగునా అన్న నానుడిని ప్రతిపక్షపార్టీలు గుర్తెరిగి మననం చేసుకోవాలి

## - స్పష్టం చేసిన మంత్రి ఆర్‌కె రోజా

**కదిరి, జనవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నేతల అరుపులు ఆడంభరంగా పలుకుతున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సజ్జనుడుగా నిండుకుండలా చల్లగా ఉన్నాడని, రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా స్పష్టం చేశారు. ఈ సందర్భంలో గురువారం కటారు పల్లిలో యోగి వేమన ఉత్సవాలకు మంత్రి రోజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జడ్పి చైర్ పర్సన్ గిరిజమ్మ, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ, సిద్దారెడ్డి, ఎమ్మెల్సీ ఇక్బాల్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలు మెచ్చిన ప్రజానాయకుడైన జగన్‌మోహన్‌రెడ్డిని అనవసరంగా విమర్శిస్తూనోరు పారేసుకుంటు న్నారని అలంటి తాటాకు చప్పుళ్లకు బెదిరేవారు ఎవరూ లేరంటే ఆమె విమర్శించారు. ముఖ్య మంత్రిజగన్ సారధ్యంలో రాష్ట్రం పురోగమన దిశగా దూసుకెళ్తోందన్నారు. పాదయాత్రలో ప్రజలకష్టాలను చూసిజగన్ చలించిపోయి ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం నడుం బిగించారన్నారు. ప్రజా కవి వేమన రచించిన పద్యాలు ప్రపంచ దేశాలకు మార్గ దర్శకంగా నిలిచాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర యంలో వేమన జయంతి ఉత్సవాలు నిర్వహించడం ఎంతో గర్వించ దగ్గ విషయం న్నారు. వేమన్న కలం నుంచి పురుడు పోసుకున్న పద్యాలు 350 సంవత్సరాలు



పూర్తి అయినా ఇప్పటి కాలమానపరిస్థితులకు అనుగుణంగా ఉన్నాయంటే వేమన గొప్పతనం ఎంత ఘనంగాఉందో అర్థం చేసుకోవాలన్నారు. వేమన పుట్టిన తెలుగు గడ్డపై మనం పుట్టడం అదృష్టంగా భావించాలన్నారు. పండితులతో పాటు పామరులు కూడా అర్థం చేసుకునే వేమన పద్యాలకు ఎన్ని యుగాలైె నామరణమే లేదన్నారు. 17 శతాబ్దం నుంచి ఇప్పటి వరకు ఆయన పద్యాలను పాడని వారు ఎవరూ ఉండరని తెలిపారు. అనంతరం వేమన సమాధిపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# తెలంగాణ సర్కార్ నిర్లక్ష్యంతో కాచిగూడ-బెంగళూరు వందేభారత్ రైలుకు బ్రేక్

## - రైల్వే నిర్వహించిన విభాగాల అభిప్రాయాల సేకరణలో వెల్లడైన వాస్తవం

**గుంతకల్లు రైల్వే, జనవరి 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యం కారణంగా కాచిగూడ-బెంగుళూరుల మధ్య ప్రారంభం కావాల్సిన వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు బ్రేక్ పడింది. రైల్వే మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను తాజాగా ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా, హైదరాబాద్ కాచిగూడ నుంచి బెంగుళూరుల మధ్య ప్రవేశ పెట్టాలనుకుంది. ఇందులో భాగంగా రైల్వేకు సంబంధించిన కీలక విభాగాల భిప్రాయాలు కోరింది. అఇయతే ఈమార్గంలో 56 కిలోమీటర్ల గద్వాల-కర్నూలు సెక్షన్‌లో మనోపాడు రైల్వే స్టేషన్ వద్ద రైల్వే విద్యదీకరణ విభాగం నిర్మించిన ట్రాక్షన్ సబ్ స్టేషన్ పూర్తి అయినప్పటికీ, తెలంగాణ రాష్ట్ర సర్కారు విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఈ మార్గంలో పనులు నత్తనడకన సాగుతున్నాయి. మనోపాడు రైల్వే ట్రాక్షన్, సబ్ స్టేషన్‌కు విద్యుత్ సరఫరాకానంత వరకు ఈ మార్గంలో విద్యుత్ రైల్లు పూర్తి స్థాయిలో తిరిగే అవకాశం లేదు. దీంతో ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లకు కర్నూలు-గద్వాల-
మహబూబ్ నగర్ మధ్య డీజిల్ ఇంజిన్లతో రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాల సమాచారం. మనోపాడు రైల్వే ట్రాక్షన్ సబ్ స్టేషన్‌కు విద్యుత్ సరఫరా పూర్తి స్థాయిలో వచ్చాకే రాయలసీమజిల్లాల మీదుగా కాచిగూడ-బెంగుళూరుల మధ్య వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుల నిర్వహణకు లైన్‌క్లియర్ లభించినట్లే.



# కుట్రలకు కేరాఫ్ చంద్రబాబు

## - మంచి మనస్సున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్

## - దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు

## - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

## - 41వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం

**అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కుట్రలకు కేరాఫ్ అడ్రస్ అని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. వైసీపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారని అన్నారు. గురువారం ఉదయం నగరంలోని 41వ డివిజన్‌లో కార్పొరేటర్ గోగుల లక్ష్మిదేవి, డివిజన్ కన్వీనర్ రాధాకృష్ణతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని ప్రతి ఒక్కరికీ వివరించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం సంక్షేమాన్ని ప్రతి గడపకు అందిస్తోందన్నారు. ఏ ఇంటికి వెళ్లినా ఏదో ఒక పథకం అందిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమైందని చెప్పారు. మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని చేతల్లో నిరూపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వానికి, సీఎం జగన్‌కు ప్రజల్లో గతం కంటే ఆదరణ పెరిగిందని, ఈ నేపథ్యంలోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. చంద్రబాబు అంటేనే కుట్రలకు కేరాఫ్ అని, గతంలో ఎన్టీఆర్‌ను గద్దెదింపిన చరిత్ర ఆయనదని విమర్శించారు. అప్పట్లో ఎన్టీఆర్ రూ.2కి కిలో బియ్యం అందిస్తే చంద్రబాబు కిలో బియ్యాన్ని 5.50 చేశారని గుర్తు చేశారు. ఇప్పటికీ ఎన్టీఆర్ పేరుతో చంద్రబాబు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఇక లోకేష్ పాదయాత్రపై ఎమ్మెల్యే అనంత స్పందించారు. ఆయన పాదయాత్రను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అనంతపురం నియోజకవర్గంలో టిడిపి హయాంలో అభివృద్ధి శూన్యమని, అప్పటి ఎంపి, ఎమ్మెల్యే, మేయర్లు ఆదిపత్యపోరుతో కాలం వెళ్లదీశారన్నారు. తాము ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామన్నారు.

# శ్రీకాళహస్తిలో స్వర్గధామం ప్రారంభానికి సిద్ధం

**శ్రీకాళహస్తి,జనవరి 19 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో హిందూశ్మశానంలో సరైన సదుపాయాల్లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ శ్మశానం అభివృద్ధికి కొందరు కోర్టులను కూడా ఆశ్రయించి డైరెక్షన్స్ ఇప్పించుకున్నారు. కానీ గత ప్రభుత్వ హయాంలో ఈ సమస్య ఓ కొలిక్కి రాలేదు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో వైకాపా తరఫున పోటీ చేసిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హిందూశ్మశానం అభివృద్ధికి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను తప్పని మధుసూధనరెడ్డి రూ.29కోట్లతో అత్యాధునిక సదుపాయాలతో నిర్మాణానికి రూపకల్పన చేసారు.ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని పలు మార్లు కలసి అభ్యర్థించారు. మొదటి దశలో రూ.2.5కోట్ల నిధులతో మున్సిపాలిటి పనులు చేపట్టారు.స్వర్గధామం మొదటి దశ పనులు పూర్తి అయ్యాయి. ప్రభుత్వం రూ.9కోట్లతో ప్రతిపాదనలుకోరారు.



నిధులు వస్తాయని మున్సిపల్ అదికారులు ఆశిస్తున్నారు. శ్రీకాళహస్తికి తలమానికంగా హిందూశ్మశానికి కొత్త రూపును తీర్చి దిద్దటంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టి పనులు చేసారు.స్వర్ణముఃి నదిలో సుమారు 11 ఎకరాల స్థలాన్ని అధికారికంగా కేటాయించారు.ఇక్కడ నిర్మాణాలను చేపట్టారు.అయితే కొందరు నదిలో నిర్మాణాలు ప్రమాదకరమని విమర్శించారు.కానీ జీవనదిలో అస్తికలు నిమజ్జనం చేసినపుడు నదిలో నిర్మిస్తే తప్పేమిటని ముందుకు సాగారు.ఇక్కడ మూడు బర్నింగ్ యూనిట్లను ఏర్పాటుకు ప్రతిపాదించారు. అయితే ఇప్పటికే ఒక బర్నింగ్ యూనిట్ సిద్దం చేసారు.ఇక్కడ నిర్మాణాలు నత్తనడకన సాగుటకు చెల్లింపులు' అడ్డంకిగా మారింది. పనులు చేసిన కాంట్రాక్టర్‌కు ఇంకా రూ.8లక్షలు బకాయి ఉండటంతో పనులు చేయటంలో కాంట్రాక్టర్‌చొరవ చూపలేదు.దాంతో పనులు చివరిస్థాయికి చేరింది.మరో నెలలో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని భావిస్తున్నారు. శ్రీకాళహస్తిలోని స్వర్ణముఃి నదిలో నిర్మించిన 'స్వర్గధామం' పనులు నత్తనడకకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్‌ను వివరణ కోరగా ఆయన ఇలా తెలిపారు.ఈ భవనాల నిర్మాణానికి సంబంధించి ఒరెండో దశ పనులకు ప్రభుత్వం ప్రతిపాదనలు కోరారని రూ.9కోట్లతో ప్రతిపాదనలు పంపామని వివరించారు. ఒక బర్నింగ్‌యూనిట్ సిద్దమైందని తెలిపారు.దానిని ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.భారతదేశంలో ఎక్కడా లేని విధంగా రూపొందించుటకు శాసనసభ్యులు డిజైనింగ్ చేయించారని తెలిపారు.

# బంగారుపాళ్యంలో దక్షిణ భారత వాలీబాల్ పోటీలు

**బంగారుపాళ్యం, జనవరి 19 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం నుండి 3 రోజుల పాటు దక్షిణ భారత వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు తులసీరెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం



వాలీబాల్ పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు తులసీరెడ్డి

స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెన్నై బ్లిట్జ్ ఆధ్వర్యంలో రూపే ప్రైమ్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారత దేశంలోని కేరళ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి ఆహ్వానిత క్రీడాకరులచే పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పురుషుల విభాగంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జట్లు, కర్నాటక జట్టు, తమిళనాడు పోలీస్ జట్టు, మద్రాస్ యూనివర్సిటీ జట్లు పోటీ పడుతాయన్నారు. అలాగే మహిళా విభాగంలో కేరళ పోలీస్ జట్టు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జట్టు, ఈరోడ్ జట్టు, భారతీయ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు పోటీలో వుంటాయని వివరించారు. గెలుపొందిన జట్లకు వరుసగా రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు ప్రోత్సాహక నగదు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. మాజీ జడ్పీ ఛైర్మన్, జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కుమార్‌రాజా మాట్లాడుతూ వాలీబాల్ క్రీడకు బంగారుపాళ్యం పెట్టింది పేరని గుర్తు చేశారు. ఈ క్రీడా మైదానం నుండి అంతర్జాతీయ వాలీబాల్ జట్టుకు తులసీరెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, జయప్రకాష్, కుమార్‌నాయుడులు ఎంపికైన విషయం గుర్తు చేశారు. ఈ పోటీల కోసం ప్రత్యేకంగా గ్యాలరీలు, ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం జరిగే ఈ పోటీలను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభిస్తారని, ఆదివారం ముగింపు కార్యక్రమంకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీలు రెడ్డప్ప, మిధున్‌రెడ్డిలు, ఎమ్మెల్యే ఎంఎస్ బాబులు హాజరు అవుతారని పేర్కొన్నారు. ఆసక్తి గల వాలీబాల్ క్రీడాకారుల ఈ పోటీలను తిలకించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా వాలీబాల్ కోచ్ సుదర్శన్‌నాయుడు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి మురారి, బంగారుపాళ్యం సర్పంచ్ కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ కామరాజు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. చివరగా దక్షిణ భారత వాలీబాల్ పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

# దివాలా దిశగా వైకాపా ప్రభుత్వం

**సత్తెనపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :** చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రరాష్ట్ర ఉద్యోగులు ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయటం జగన్‌రెడ్డి ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనమని, నెల రోజులు పని చేసిన ఉద్యోగులకు సమయానికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని టిడిపి నాయకులు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో




పల్నాడు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద్ద కరిముల్లా, అధికార ప్రతినిధి పూజల వెంకటకోటయ్య, పట్టణ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ అలవికాని వాగ్దానాలు చేసి అవి నెరవేర్చే పరిస్థితి లేక ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు నమోదు చేయించడమే జగన్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారన్నారు. ఆర్థికవ్యవస్థ అస్తవ్యస్తం, తలకుమించిన అప్పులభారంతో గొప్పలు చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజానీకం చరమగీతం పాడాలన్నారు. ఇకనైనా జగన్‌రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని టిడిపి నాయకులు హెచ్చరించారు. సమావేశంలో తెలుగుయువత అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వరరావు, టైలర్ సైదా, బండారు నాగరాజు, రాంబో బుడే, షేక్.నాగులు, షేక్.ముస్తఫా, నూర్‌బాషా, గాలి ఆంజనేయులు పాల్గొన్నారు.

# గుబ్బా చంద్రశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

**సత్తెనపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య సంఘం నాయకులు గుబ్బా చంద్రశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలని ఆర్యవైశ్య నాయకులు దివ్వెల శ్రీనివాసరావు గురువారం డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గుబ్బా చంద్రశేఖర్ దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఆత్మీయుడని తెలిపారు. సత్తెనపల్లి నియోజకవర్గం నుండి చంద్రశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇస్తారని ఆర్యవైశ్యులు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ఆయన వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్య సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. త్వరలో ప్రకటించే శాసనసభ్యుని ప్రకటనలో ఆయన పేరును ఖరారు చేయాలని లేకుంటే ఆర్యవైశ్యుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి ఉంటుందని దివ్వెల శ్రీనివాసరావు తెలియజేశారు.

# సాగర్ సీడ్స్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం

**సత్తెనపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :** మండలంలోని పాకాలపాడు గ్రామంలో గురువారం ఓం గురుసాయి సీడ్స్ ప్రొప్రయిటర్ సాధినేని శివయ్య ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. సాగర్ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, నరేష్ పాల్గొని మాట్లాడారు. రెడ్‌సన్, అమరావతి-22 మిరప విత్తనాలతో రైతులకు అధిక



దిగుబడి వస్తుందన్నారు. చీడపీడలకు ఈ విత్తనాలు తట్టుకుంటాయన్నారు. రైతులు సాగర్ సీడ్స్ వారి రెడ్‌సన్, అమరావతి-22 విత్తనాలను వాడాలని వారు కోరారు. కంపెనీ ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, మురళి, రాజారెడ్డి, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై ఎస్సీ ఎస్టీ రైతులకు అవగాహన సదస్సు

**సత్తెనపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :** ముప్పాళ్ళ మండలంలోని బొల్లవరం గ్రామంలో గురువారం ప్రభుత్వ పథకాలపై ఎస్సీ ఎస్టీ రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దళిత బహుజన రీసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించారు. వెంకటరమణ వ ా ట ్ల ా డ ు ఠ త ు ా వేస్తున్న పంటలకు రైతులు అధిక పెట్టుబడి పెట్టి ఆదాయాన్ని తక్కువగా పొందుతున్నారని, తక్కువ పెట్టుబడితో ఆదాయాన్ని మెరుగుపరచుకునే విధంగా సేంద్రీయ పద్ధతిలో కషాయాలు



తయారు చేసుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలను పొందే విధంగా ప్రయత్నిస్తే బాగుంటుందన్నారు. అదే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంఘంగా ఏర్పాటైతే ఉత్పత్తిదారుల సంఘం వలన సబ్సిడీ రూపంలో పురుగు మందులు అనేక రకాల యంత్ర పరికరాలు సబ్సిడీతో పొందడానికి అవకాశం ఉందన్నారు. నాబార్డు సంస్థ నుంచి బ్యాంక్ లోన్స్, సబ్సిడీలు, వరికోత మిషన్లు, ట్రాక్టర్లు అనేక రకమైన యంత్ర పరికరాలకు సబ్సిడీలో విత్తనాల దగ్గర నుంచి ఎరువులు, పురుగు మందులు అన్నీ కూడా సబ్సిడీలో పొందడానికి అవకాశం, ప్రభుత్వం నుంచి బ్యాంక్ లోన్స్ ఏమైనా తీసుకోవడానికి కూడా అవకాశం కల్పించుకోవడానికి రైతు ఉత్పత్తిదారుల సంఘం అనేది బాగా ఉపయోగపడుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగయ్య, శ్రీనివాసరావు, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# పెదకూరపాడు నియోజకవర్గ బిఎస్పీ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టిన ఆలా రామకృష్ణారావు

**పెదకూరపాడు, జనవరి 19 ప్రభాతవార్త :** విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బొక్క పరంజ్యోతి, పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు, జిల్లా ఇన్‌చార్జి గుండాల సైదులు సమక్షంలో బహుజన సమాజ్ పార్టీలో తన అనుచరులతో కలిసి ఆలా రామకృష్ణారావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు



బక్క పరంజ్యోతి మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో ఆర్కే సేవా కార్యక్రమాల గుర్తించి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు. పార్టీలో ఆర్కేకు జిల్లా ప్రధాన కార్యదర్శితో పాటు పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించడం జరిగిందన్నారు. ఆలా రామకృష్ణ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు పార్టీ నిబంధనలకు లోబడి పని చేస్తామని, బిఎస్పీ పార్టీని మరింత బలోపేతం చేసి పెదకూరపాడులో బహుజన జెండా ఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గం నుండి తిరుపతిరావు, దుగ్గి శ్రీనివాసరావు, చింతపల్లి శ్రీధర్, సంగతరావు, శ్రీకాంత్, శ్రీనివాసరావు, రాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-4కు 5.31 లక్షల దరఖాస్తులు

## గ్రూప్-2కు 42,100 ..

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల కోసం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) వివిధ నోటిఫికేషన్లను జారీ చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 9168 గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి డిసెంబర్ 30 ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. గురువారం సాయంత్రం వరకు 5,31,498 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను ఈ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. డిసెంబర్ 30న ఒక దర ఖాస్తు మాత్రమే రాగా.. డిసెంబర్ 31 నుంచి దరఖాస్తుల సంఖ్య పెరు గుతూ వస్తోంది. రాష్ట్రంలోని 9168 గ్రూప్-4 పోస్టుల భర్తీకి టీఎస్ పీఎస్ సీ డిసెంబర్ 1న నోటిఫికేషన్ నంబర్ 19/2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-4 ఉద్యోగాల్లో 6859 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 1862 వార్డ్ ఆఫీసర్ పోస్టులు, 429 జూనియర్ అకౌంటెంట్ పోస్టులు, మరో 18 జూనియర్ ఆడిటర్ పోస్టులు ఉన్నాయి. ఇక రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 పోస్టుల భర్తీ కోసం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. గ్రూప్-2 దరఖాస్తులను ఈ నెల 18 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. మొదటి రోజు సాయంత్రం వరకు 19,518 దరఖాస్తులు రాగా.. గురువారం 22,582 మంది దరఖాస్తు చేశారు. మొత్తంగా ఇప్పటి వరకు 42,100 మంది గ్రూప్-2 పోస్టులకు దరఖాస్తులు వచ్చినట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది.

# పేదల పథకాలు ప్రభుత్వ పెద్దలు దోపిడి

**-మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**



**పొన్నూరు, జనవరి 19,ప్రభాతవార్త:** పేదలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను ప్రభుత్వ పెద్దలు దోపిడీ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక 22వ వార్డులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు ఈ ప్రభుత్వ హయాంలో బ్రతకడం కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం చెప్పే మాటలకు, ప్రకటనలకు చేసే పనులకు పొంతన లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ విధానాలను అమలు చేయాల్సిన అధికారులు వోద్యం చూస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఇంటి నిర్మాణాలు చేసుకున్న లబ్ధిదారులకు ఇవ్వాల్సిన బిల్లులను ఇవ్వకపోవడం చాలా విచారకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్యను గత ప్రభుత్వ హయాంలోని బిల్లులు ఇవ్వాలని కోరగా గత ప్రభుత్వ హయాంలో బిల్లుల ఈ ప్రభుత్వం ఎలా ఇస్తుందని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. గత వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో లబ్ధిదారులకు ఇవ్వాల్సిన బిల్లులను టిడిపి అధికారంలోకి వచ్చాక ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం పరిపాలన చేసినా ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు గతంలోని బిల్లులను కూడా చెల్లించాయన్నారు. వైకాపా ప్రభుత్వం మాత్రం అలాంటి విధానాలకు కొత్త భాష్యం చెప్తుందన్నారు. పేదల ఇంటి నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం ఇచ్చే రూ.1.50లక్షలు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఏమీ ఇవ్వడం లేదన్నారు. అదే టిడిపి ప్రభుత్వ హయాంలో ఒక్కో లబ్ధిదారునికి ఇంటి నిర్మాణానికి రూ.2.50లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రూ.70వేలు లబ్ధిదారులకు కోత విధించిందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చిరు వ్యాపారులకు ఇచ్చే ట్రేడ్ లైసెన్స్ రూ.250 చెల్లిస్తే, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రూ.1250 చొప్పున పన్నులు వేయడం పేదల ప్రజలపై భారం మోపడం కాదా..? అని ప్రశ్నించారు. గతంలో చెత్త పన్ను లేదని, ప్రస్తుతం చెత్త పన్ను రూపంలో ఒక్కో చిరు వ్యాపారి వద్ద నుంచి రూ.500వసూలు చేస్తున్నారన్నారు. చెత్తపేరిట పన్ను వేసిన సీఎంను ఈ జగన్‌రెడ్డినే చూస్తున్నామన్నారు. తల్లి కొడుకుల మధ్య వివాదంలో కలెక్టర్, పోలీసులు దూరి రాజకీయం చేయడం విచారకరమన్నారు. గొల్లపూడిలో పార్టీ కార్యాలయానికి తాళాలు వేయడం అంటే ఈ ప్రభుత్వం టిడిపిని చూసి భయపడుతుందన్నారు. తల్లి కొడుకుల వివాదంలో అధికారులు జోక్యం చేసుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి విచిత్రమైన సంఘటనలు ఒక్క వైకాపా ప్రభుత్వ హయాంలోనే జరుగుతున్నాయన్నారు. జగన్మోహనరెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలు త్వరలో బుద్ధి చెప్తారన్నారు. సమావేశంలో తోటకూర నరేష్, గుంపుల విజేంద్రరావు, బండ్లమూడిబాబూరావు, బొర్రు రామారావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రాష్ట్ర పండుగగా యోగి వేమన జయంతి వేడుకలు

**యడ్లపాడు, జనవరి 19, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం యోగి వేమన జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం సంతరించుకుందని, అలనాటి ప్రజా కవిగా, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు, యోగి వేమన ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి తన పద్యాల ద్వారా ప్రచారం చేశారన్నారు. అయన సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు చేస్తున్న కృషిని రాష్ట్ర వైద్య అరోగ్య శాఖా మాత్యులు విడదల రజని కొనియాడారు. మండల పరిధిలోని కొండవీడు కొండలపై గురువారం యోగి వేమన జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యోగి వేమన జయంతి వేడుకలను బాల భారతి, కొండవీడు అభివృద్ధి కమిటీలు సంయుక ్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖా మాత్యులు విడదల రజని, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య





వరప్రసాద్, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టీనా, జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ పి రవిశంకర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను శాసన సభ్యురాలిగా ఉన్నప్పటి నుంచి నేటివరకు కొండవీటి కొండపై జరుగుతున్న యోగి వేమన జయంతి వేడుకలకు హాజరవుతూనే ఉన్నానని చెప్పారు. కొండవీడు ప్రాంత కేంద్రంగా వేమన నిర్వహించిన అనేక సామాజికి చైతన ్య కార్యక్రమాలు నిర్వహించారని, అందుకు అనుగుణంగా అనవాలు కొండవీడు కొండవీడులో ఉన్నాయని పేర్కొన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ యోగి వేమన శతకాలు ఇప్పటికీ ప్రచారంలో ఉన్నాయని, వాటి అధారంగా ప్రజల జీవన విధానం పద్యాల రూపంలో వచ్చాయని తెలిపారు. సరళమైన తెలుగు పదాలతో వేమన పద్యాలు మౌఖికంగా విశ్వ వ్యాప్తి అయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ విఫ్ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో ప్రజా కవి యోగి వేమన పద్యాలను మరింత ప్రచారం చేయాలన్నారు.

రాష్ట్ర పండగగా వేమన జయంతి వేడుకలను నిర్వహించడం పట్ల ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రగతికి కృషిచేస్తున్న ముఖ్య మంత్రికి ప్రజలు ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. జిల్లా ఎస్పీ పి రవి శంకర్ రెడ్డి, జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ క్రిస్టినా లు మాట్లాడుతూ వేమన జయంతికి నెల రోజుల ముందు కొండవీడు కోటకు వచ్చే పర్యాటకులు, విద్యార్థులకు వేమన పద్యాల పోటీలను నిర్వహించి బహుమతులు అందిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి కార్యక్రమాలు మరింత అధికంగా చేపట్టాలని సూచించారు. అనంతరం వేమన పద్యాలతో ప్రజల్లో చైతన్యం తెస్తున్న కే కొండా రెడ్డి, యర్రం సాంబిరెడ్డి, వేమన మహేష్‌లను అతిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేమన శతకాల 7వ ముద్రణ ప్రతులు, నూతన సంవత్సర కాలెండర్‌ను అవిష్కరించారు. వేడుకలలో వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం పరిశీలించారు. అక్కడే నిర్వహించుతున్న పలు అభివృద్ది పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మార్కొండా రెడ్డి, పులిచింతల ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టర్ వసంత బాబు, ఉద్యాన శాఖ అధికారి బిజె బెన్నీ, జిల్లా వైద్య అరోగ్యశాఖ అధికారి డాక్టర్ శోభారాణి, అటవీ శాఖ అధికారులు, విద్యా శాఖ అధికారులు, సాంఘీక సంక్షేమ శాఖ అధికారి ఓబుల్ నాయుడు, అయా శాఖల జిల్లా అధికారులు, స్దానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయం ప్రతిష్ఠ మహోత్సవం


**పెదకూరపాడు, జనవరి 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో ఫిబ్రవరి 5వతేదీన కోదండ రామాలయం ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా వారం రోజుల పాటు ఆధ్యాత్మిక



గురువులు కవిశ్వరానందస్వామి ఆధ్వర్యంలో భక్తులచే 24 గంటలు హరే రామ హరే కృష్ణ సప్తాహం భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు కవీశ్వరానందస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఇంటూరు 75 తాళ్ళూరు బుచ్చయ్యపాలెం, లింగాపురం పరిసర ప్రాంతాల నుండి భజన సమాజం వారు ఈ సత్తా హోంలో పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# ఆయుష్ గ్రామం నందు ఆయుష్ వైద్య శిబిరం

**బెల్లంకొండ, జనవరి 19 ప్రభాతవార్త :** 8వ వార్డు నందు డాక్టర్ ఆర్.శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం, అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. చలికాలంలో రోగనిరోధకశక్తిని పెంచుకోడానికి ఆహారంతో పాటు జాగ్రత్తలు పాటించాలన్నారు. మరో వైపు చలికాలం, వైరస్‌లతో స్నేహం చేసే మనం చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆరోగ్యం పై మరింత శ్రద్ధా పెట్టాలన్నారు. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలని, ఏదిపడితే అది తినేస్తే కొత్త సమస్యలు రావచ్చునన్నారు. సాధారణ రోజులతో పోల్చితే చలికాలం ఉష్ణోగ్రతలు చాలా భిన్నంగా ఉంటాయన్నారు. విపరీతమైన చలి మన శరీరంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ఏ మాత్రం అశ్రద్ధ చేసినా జలుబు, జ్వరంతో పాటు కీళ్ళవాపు నొప్పులు కలుగుతాయని, థైరాయిడ్ హార్మోన్లు పెరుగుతాయన్నారు. ఈ కాలంలో మీరు అనారోగ్యంతో ఉండకూడదని భావిస్తే తప్పకుండా రోగ నిరోధకశక్తిని పెంచే ఆహారాన్ని తగినంత తీసుకోవాలని, చలికాలంలో మన రోగ నిరోధక వ్యవస్థ చాలా బలహీనంగా ఉంటుందన్నారు. దీన్ని అవకాశంగా చేసుకొని వైరస్‌లు, బ్యాక్టీరియాలో తమ ఉనికిని చాటేందుకు ప్రయత్నిస్తుంటాయన్నారు. ఉసిరికాయ,



నెయ్యి, తృణధాన్యాలు, బెల్లం, పసుపు, వెల్లుల్లి రోజు ఆహారంలో తీసుకున్నచో ఇమ్యూనిటీ పవర్ పెరిగి జలుబు నుండి రక్షించబడడం జరుగుతుందన్నారు. కాచి వడపోసిన నీరు త్రాగాలన్నారు. ప్రధానమంత్రి చెప్పినట్లు గోల్డెన్ మిల్క్ ఒక వన్ ఫిఫ్టీ (150) ఎంఎల్ పాలలో ఒక అరచెంచా మంచి పసుపు కలుపుకొని రోజు రాత్రిపూట పడుకునేటప్పుడు తీసుకోవాలన్నారు. దీని వలన కూడా శరీరంలో రోగ నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వ్యాధి నిరోధకశక్తిని పెంపొందించుకోవడానికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా బడబాచ వైఎస్ఆర్‌సిపి మైనార్టీ అధ్యక్షులు కృపారావు, ఎమ్మార్పీయస్ నియోజకవర్గ అధ్యక్షులు యోగా టీచర్లు, భూక్య హనుమంతరావు నాయక్, కోటేశ్వరమ్మ, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్‌కు సత్కారం

**నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ ఛైర్మన్ మిట్టపల్లి రమేష్‌ను గురువారం విశ్వజనని ఫౌండేషన్ ఛైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం, వారి సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ స్థాపన నుండి విశేషమైన కృషిని ఆయన అందిస్తున్నారని తెలియజేశారు. అదే విధంగా నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శిగా విద్యారంగంలో ఆయన ఎన్నో ఏళ్ళుగా కొనసాగుతున్నారని తెలిపారు. పల్నాడు జిల్లాలో ఇంజనీరింగ్ విద్యలో ఎంతో మంది ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు వారు దోహదం చేశారని తెలిపారు. ఆర్యవైశ్య ప్రముఖునిగా సమాజంలో ఎన్నో సేవా కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలను మిట్టపల్లి రమేష్ అందిస్తున్నారని తెలియజేశారు. పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ ఛైర్మన్‌గా ఆయనకు సముచితమైన గౌరవం లభించిందని ఈ సందర్భంగా బ్రహ్మానందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ సురేష్, రాధాకృష్ణమూర్తి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేసులకు భయపడేది లేదు

**సత్తెనపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీపై ఈగ వాలినా మొట్టమొదటిగా వినిపించే గళం అంబటి రాంబాబు అని అందుకే నన్ను లక్ష్యంగా చేసుకొని కొంత మంది కావాలనే అభాసపాలు చేయాలని చూస్తున్నారని, కేసులకు భయపడేది లేదని అనేక విషమ పరిస్థితులు ఎదుర్కొనే ఈ స్థాయికి వచ్చానని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు.



గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన వడ్డెర సామాజిక వర్గ నేతల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ గత నెలలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ధూళిపాళ్ళ వచ్చినప్పుడు కాపుల గుండెల్లో కుంపటి అంబటి అని, ఇన్సూరెన్స్ చెక్కుల విషయంలో రూ.2 లక్షలు అడుగుతున్నానని ఆరోపించారన్నారు. పట్టణంలోని ఓ రెస్టారెంట్‌లో ఆగస్టు 22వతేదీన డ్రైనేజీ పూడిక తీసేందుకు ఇద్దరు యువకులు వెళ్ళి ఊపిరాడని పరిస్థితుల్లో ఉండగా గమనించిన యాజమాని కందికట్ల కొండలరావు డ్రైనేజీలో దిగి వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తూ చివరకు ముగ్గురు ప్రాణాలు విడిచారన్నారు. ఈ సంఘటనలో ఇద్దరు కూలీలు, యజమాని మృతి చెందగా కూలీల తరపున బంధువులు నష్టపరిహారం ఇప్పించాల్సిందేనని ఆందోళనకు దిగారని, స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకొని యజమాని కూడా మృతి చెందాడని, ముగ్గురికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందిస్తానని హామీ ఇచ్చానన్నారు. మృతుని బంధువులు మరికొందరితో కలిసి మృతదేహాలను అంతిమ కార్యాలకు తరలించకుండా అడ్డుకొనగా బాధిత కుటుంబీకులతో మరోసారి చర్చించి హోటల్ యజమాని కుటుంబం నుంచి బాధితులకు ముందుగా రూ.లక్షలు దహన ఖర్చులకు ఇచ్చే విధంగా మాట్లాడించామన్నారు.

**రూ.2.50 లక్షల చెక్కు పంపిణీ...**

పట్టణంలోని ఆర్యవైశ్య నాయకుల సహకారంతో పల్లపు రోశయ్య కుటుంబానికి రూ.2.50 లక్షల చెక్కును అంబటి అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్, రూరల్ పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కరరెడ్డి, ముప్పాళ్ళ నాయకులు ఎంజీఆర్ లింగారెడ్డి, బాసు లింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, యువజన నాయకులు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, వెలుకూరి శరత్, కొత్త రామకృష్ణ, శివపరపు రామారావు, వడ్డెర సంఘం నాయకులు, రాజుపాలెం ఎంపిటిసి సభ్యులు బత్తుల శివరామకృష్ణ, వేముల వరప్రసాద్, తన్నీరు శ్రీనివాసరావు, వడ్డెర కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ బత్తుల రామస్వామి, న్యాయవాది శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అనుభంద రంగాలకు బ్యాంకు రుణాలు అందించాలి

**బాపట్ల, జనవరి19, ప్రభాతవార్త :** జిల్లాలో వ్యవసాయ అనుభంద రంగాలకు రాబోయే సంవత్సరంలో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటి అదేశాల మేరకు బ్యాంకు రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అదికారులను అదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో గురువారం వ్యవసాయ, అనుబంధ రంగాలకు బ్యాంకు రుణాలు అందించడానికి జిల్లా స్థాయి టెక్నికల్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో 2023 సంవత్సర ఖరీఫ్ పంటలకు, 2023-24 సంవత్సర రబీ పంటలకు బ్యాంకు రుణాలను అందించడానికి జిల్లా స్థాయి టెక్నికల్ కమీటీ నివేధికను రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీకి పంపటం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ పశువుల పెంపకం యూనిట్ కు రూ.30వేల నుంచి 35 వేల వరకు, గొర్రెల పెంపకం యూనిట్ 35నుంచి 40వేల వరకు అందించాలని బా ్యంకు రుణాలు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపుతున్నామన్నారు. జిల్లాలో వ్యవసాయ రంగానికి సంబంధించి వరి పంటలకు 40వేల నుంచి 45వేలు వరకు శ్రీ వరిపంటలకు 35వేల రూపాయులు, సాగునీటితో సాగుచేసి పత్తి పంటకు రూ.35వేలనుంచి 40వేల వరకు ,వర్షాదారంతో పండించే వేరుశనగ పంటలకు 35వేల రూపాయలు నుంచి 40వేల వరకు,.జోన్న పంటలకు 20 నుంచి 22వేల వరకు, రాగులు, కొర్ర పంటలకు 14వేల నుంచి 16వేల వరకు బ్యాంకు రుణాలను ఇవ్వడానికి ప్రతిపాధనలు కమిటికి పంపుతున్నామన్నారు. గణతంత్ర ధినోత్సవం సందర్భంగా ఈ నెల 26వ తేదిన పిఎంఇజిపి పథకం కింద 161యూనిట్లు, బడుగు వికాసం పథకం కింద 100 యూనిట్లుకు లబ్ధిదారులకు పంపిణి చేయడానికి చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను కోరారు. ఈ సమావేశంలో జేసి కె.శ్రీనివాసులు, యూనియన్ బ్యాంకు ఎల్‌డి ఎం.కృష్ణనాయక్, కన్వీనర్ టి.కృష్ణవేణి, జిడిసిసి బా ్యంకు చీఫ్ మేనేజర్ శివరావు, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, పశుసంవరద్ధక శాఖ జెడి హానుమంతరావు, మత్స్యశాఖ జెడి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# చూడు ఎలా ఆడాడో.. ఇంకెప్పుడు నేర్చుకుంటాడు!

### నెట్టింట శుభ్‌మన్‌గిల్ తండ్రివ్యాఖ్యలు వైరల్

**ముంబయి:** హైదరాబాద్‌లో జరిగిన న్యూజిలాండ్ తొలివన్డేలో టీమిండియా యువ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ డబుల్‌సెంచరీతో విధ్వంసం సృష్టించాడు. ఈ మ్యాచ్‌కుముందు గిల్ శ్రీలంకపై మూడో వన్డేలో సెంచరీసాధించిన తర్వాత ఆతని తండ్రి లఖ్వీందర్‌గిల్‌చేసిన వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. గిల్ సహచరుడు, పంజాబ్ ఆటగాడు గురుకీరత్‌సింగ్‌మాన్‌కథనంమేరకు శ్రీలంకపై గిల్‌సెంచరీ సాధించాక ఔటైన విధానంపై లఖ్వీందర్ అసంతృప్తివ్యక్తం



చేసాడు. లఖ్వీందర్‌గురుకీరత్‌తో మాట్లాడుతూమంచి ఆరంభం లభించాక సెంచరీచేసాడు. ఒకే డబుల్‌సెంచరీచేసే అవకాశంఉన్నా ఎలా ఔట్ అయ్యాడో చూడు. ఇలాంటి అవకాశాలుప్రతిసారి రావు. ఇంకెప్పుడు నేర్చుకుంటాడని అన్నట్లు సమాచారం. లఖ్వీందర్ వ్యాఖ్యలు గిల్ కివీస్‌పై డబుల్‌సెంచరీచేసాకా నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి మందలింపును సవాల్‌గాతీసుకుని గిల్ డబుల్‌సెంచరీ చేసాడంటూ ఫ్యాన్స్ పోస్టులు వెల్లువెత్తించారు. 2021 ఆస్ట్రేలియా పర్యటనలో గిల్ 91 పరుగులవద్ద ఔట్ అయ్యాక కూడా లఖ్వీందర్ ఇలాగే అన్నాడట.

వన్డేల్లో జింబాబ్వేపై తన తొలిసెంచరీచేసినపుడు గిల్ స్వయంగా ఈ విషయాలు వెల్లడించాడు. 33 పరుగులవద్ద అంతకుముందు ఔట్ అయితే తన తండ్రి కొట్టినంతపనిచేసాడని, అందుకే నా సెంచరీ నాతండ్రకే అంకితం అంటూ తొలివన్డేసెంచరీ అనంతరం గిల్‌పేర్కొన్నాడు.




# హార్థిక్‌ఔట్‌పై ఫైర్ అయిన భార్య నటాషా

**ముంబయి:** క్రికెట్‌లో అంపైర్ల నిర్ణయాలు చాలా పెద్ద వివాదాలకు దారితీస్తుంటాయి. భారత్ కివీస్‌జట్లమధ్యజరిగిన తొలివన్డేలోకూడా అదేజరిగింది.ఇ మ్యాచ్‌లో కివీస్‌ఎప్టెన్ టామ్‌లాథమ్‌చేసిన ఒక దొంగపని నెట్టింట వైరల్‌గా మారింది. వీటికితోడు అంపైర్‌కూడా జట్టుకే అనుకూలంగ ఆనిర్ణయం ఇవ్వడంతో మరింత దుమారంరేగింది. భారత్ జట్టు భారీ స్కోరుదిశగా వెళుతున్న సమయంలోక్రీజులో హార్థిక్ పాండ్యా ఉన్నాడు. 40వ ఓవర్‌లో రూం తీసుకుని ఆడే యత్నంచేసాడు. ఆతడు ఆడిన కట్‌షాట్ బంతికి కనెక్ట్‌కాలేదు. ఆతడు ఆ డెలివరీని మిస్‌చేసాడు. ఆ బంతి వికెట్లమీదుగా వెనక్కువెళుతోందని స్పష్టంగా కనిపించింది. కానీ కివీస్ ఆటగాళ్లు అప్పీల్‌చేసారు. దీనంతో నిర్ణయంథర్డ్ అంపైర్‌వద్దకువెళ్లింది. అప్పటికి హార్థిక్ 38 బంతుల్లో 28 పరుగులతో మంచి టచ్‌లో ఉన్నాడు. భారత స్కోరు చేసే లక్ష్యంతో ఉన్నాడు. బంతి వికెట్లమీదుగా వెళుతోందని స్పష్టంగా కనిపించినా అంపైర్‌షాకింగ్‌నిర్ణయానికి అటు ఫాన్స్ ఇటు పాండ్యా సతీమణికూడా ఫైర్ అయింది. ఆతని భార్య నటాషా కూడా విస్తుపోయింది. తనభర్త షాట్ స్క్రీన్‌షాట్లను సోషల్‌మీడియాలోపోస్టుచేసింది. అక్కడ బ్యాట్ ఇన్వాల్వ్ కాలేదు. బౌల్డ్ అవలేదు. అప్పుడు అసలు ఔట్‌గా ఎలా నిర్ణయిస్తారనిప్రశ్నించింది. పాండ్యాను అసలు ఏబెసిస్‌పై ఔట్‌నిర్ణయించారని నిలదీసింది. అంపైర్ల నుంచి వీటిపై వివరణమాత్రం రాలేదు. కివీస్‌కెప్టెన్ టామ్ లాథమ్ ఇదేమ్యాచ్‌లో అంతకుముందూడా ఇలాగే చీటింగ్‌చేయాలనుకున్నాడు. గిల్ ఆడుతుండగా బంతి తగలకుండానే వికెట్లనుకూల్చాడు. అయితే గిల్ విషయంలో బయట పడటంతో ఆతడు తప్పించుకున్నాడు. కానీ పాండ్యామాత్రం ఈ మోసానికి క్రీజును వీడాల్సివచ్చింది. ఆ తర్వాత భారత్ కీపర్ ఇషాన్‌కిషన్‌కూడా కావాలనే టామ్ లాథమ్ బ్యాటింగ్‌లో వికెట్లను కూల్చి ఫ్రాంక్‌చేసాడు.

# షూటింగ్‌కోసం మణికొండకువచ్చిన కోహ్లీ

**హైదరాబాద్:** కివీస్‌తో తొలివన్డే మ్యాచ్‌కోసం హైదరాబాద్ వచ్చిన భారత క్రికెటర్లు నగరంలో సందడిచేస్తున్నారు. శుభ్‌మన్‌గిల్, చాహల్, సూర్య, ఇషాన్‌కిషన్ తదితరులు మ్యాచ్‌కుముందు ఎన్టీఆర్‌తోకలిసి దిగిన ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. తాజాగా స్టార్‌క్రికెటర్‌కోహ్లీ మణికొండ ఏరియాలోకనిపించాడు. ఓయాడ్‌షూటింగ్‌కోసం కోహ్లీ కారులో ఈప్రాంతానికి వచ్చాడు. కారులోనుంచి దిగిన కోహ్లీ షూటింగ్‌కోసం జిమ్‌లోకి వెళుతున్న దృశ్యాలను స్థానికులు విడియోలుతీసి వైరల్‌చేసారు. గ్రీన్‌లివింగ్ అపార్టుమెంట్‌లోని హైకీ జిమ్‌లో కోహ్లీ యాడ్‌షూట్‌లో పాల్గొన్నాడు. దీనితో విరాట్‌నుచూసేందుకు పెద్ద ఎత్తున అభిమానులు జిమ్‌వద్దగుమికూడారు. వైట్ అండ్‌వైట్‌డ్రెస్‌లోమెట్లుదిగుతూ వచ్చిన క్రికెటర్‌నుచూసిన అభిమానులు కోహ్లీ..కోహ్లీ అంటూ నినాదాలుచేసారు. నాలుగు వన్డేల్లోమూడు సెంచరీలుబాది మునుపటి ఫామ్ అందుకున్న కోహ్లీ హైదరాబాద్ వన్డేలో ఆకట్టుకోలేకపోయాడు. 8 పరుగులుచేసిన విరాట్ శాంట్నర్ బౌలింగ్‌లో కీన్‌బౌల్డ్ అయ్యాడు. కానీశుబ్‌మన్‌గిల్ డబుల్‌సెంచరీ బాది భారత్ విజయానికి బీజంవేసాడు. బిసిసిఐ ఏప్లస్‌గ్రేడ్‌లో ఉన్న కోహ్లీకి ఏటా రూ.ఏడు కోటులన బోర్డు వేతనంగా ఇస్తుంది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ రాయల్‌ఛాలెంజర్స్ 17 కోట్ల ప్యాఏజిని కోహ్లీకి అందిస్తుంది. వాణిజ్యప్రకటనల రూపంలో దాదాపు వందలకోట్ల రూపాయలు ఆర్జిస్తున్నాడు. పూమా సహా దాదాపు 30 బ్రాండ్లకు కోహ్లీప్రచారకర్తగా ఉన్నాడు. ప్రస్తుతంప్రపంచక్రికెట్‌లోనే అత్యధిక బ్రాండ్ వాల్యూ ఉన్న క్రికెటర్‌గా కోహ్లీ ఉన్నాడు.



# కిడ్నాప్‌కేసులో టీమిండియా మాజీకెప్టెన్ అరెస్ట్!

**ఔరంగాబాద్:** భారత్ అండర్19 క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్ విజయ్‌జోల్ కిడ్నాప్‌కేసులో అరెస్టు అయ్యాడు. జోల్‌తోపాటు ఆతని సోదరుడు విక్రమ్‌జోల్, మరో 18 మంది తనను కిడ్నాప్ చేసి బెదిరింపులకు పాల్పడి దోపిడీచేసినట్లుక్రిప్టోకరెన్సీ ఇన్వెస్ట్‌మెంట్‌మేనేజర్ ఒకరు మహార్హ్టాలోని ఔరంగాబాద్ పోలీసులకు ఫిర్యాదుచేసారు. ఈకేసులో విజయ్‌జోల్, విక్రమ్‌జోల్‌లను అరెస్టుచేసినట్లు సమాచారం. మరోవైపు ఈ క్రిప్టోకరెన్సీ ఇన్వెస్ట్‌మెంట్‌మేనేజర్‌పైకూడా ఒక వ్యక్తి ఫిర్యాదుచేసారు. పెట్టుబడులపేరిట ఈమేనేజర్ తమను లక్షలరూపాయలు మోసం చేసారని ఫిర్యాదులో వివరించాడు. ఆతనిపైనా పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. 2014లో భారత అండర్19 టీమ్ కెప్టెన్‌గా ఎంపికైన 28 ఏళ్ల విజయ్‌జోల్ మహార్హ్టా, ఐపిఎల్‌లో రాయల్‌ఛాలంఎజర్స్ బెంగళూరు యూత్‌కాంట్రాక్ట్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2011లో జరిగిన అండర్19 ఫస్ట్‌క్లాస్‌మ్యాచయ్‌లోజోల్ 467 బంతులోన 53ఫోర్లు, రెండు సిక్సర్లసాయంతో 451పరుగులుచేసాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇదే అత్యధికస్కోర్‌గా ఉంది. జోల్2010 విజయ్‌మర్చంట్ టోర్నీలోనూ డబుల్‌సెంచరీచేసాడు. శ్రేయస్ అయ్యర్‌సహచరుడైన జోల్ అంతర్జాతీయంగా సరైనఛాన్స్‌లురాక దేశవాళీ టోర్నీలకే పరిమితం అయ్యాడు. ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లో 11 మ్యాచ్‌లు ఆడిన జోల్ 2 సెంచరీలు, 2 అర్థసెంచరీలసాయంతో 47.50 సగటున 965 పరుగులుచేసాడు. వ్యక్తిగత స్కోరు 200 నాటౌట్‌గా ఉంది.

# 54 పరుగులకే కుప్పకూలిన గుజరాత్ రంజీ టీమ్

**నాగ్‌పూర్, జనవరి 19:** గుజరాత్‌తోజరిగిన నాగ్‌పూర్‌రంజీమ్యాచ్‌లో విదర్భ సంచలన విక్టరీ నమోదుచేసింది. 72 పరుగుల స్వల్పలక్ష్యం కాపాడుకునే క్రమంలోప్రత్యర్థిని 54 పరుగులకే ఆలౌట్‌చేసింది. టాస్‌గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 30.3 ఓవర్లలోనే 74 పరుగులకు ఆలౌట్ అయింది. చింతన్‌గజా, తేజస్ పటేల్‌తలో ఐదు వికెట్లుతీసారు. స్వల్పలక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ ఆర్యాదేశాయ్ 88 పరుగులు, భార్గవ్ మెరాయ్ 40 పరుగులు రాణించడంతో 256 పరుగులకే ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోరుకే కుప్పకూలిన విదర్భ రెండో ఇన్నింగ్స్ రాణించింది.జితేష్‌శర్మ 69, అధర్వటైడే 44, నచికేత్‌బూటే 42తో రాణించడంతో 65.5 ఓవర్లలో 254పరుగులకు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో రెండుపరుగుల ఆధిక్యంఉన్న గుజరాత్ విజయానికి కేవలం 73 పరుగులే అవసరం అయ్యాయి. దీనితో ఆజట్టు గెలుపుపై ధీమాతో ఉంది. కానీ ఆదిత్య సర్వతే ఆరువికెట్లు, హర్ష్‌దూబె మూడు వికెట్లు తీయడంతో గుజరాత్ 33.3 ఓవర్లలో 54పరుగులకే కుప్పకూలింది. 47 బంతుల్లో 18 పరుగులుచేసిన సిద్ధార్థ్‌దేశాయ్ ప్రతిఘటించినా ఫలితం లేకపోయింది. విదర్భ 18 పరుగుల తేడాతో చిరస్మరణీయ విజయం అందుకుంది. మొదటిసెషన్‌లో గుజరాత్ బైలర్లు, చివరి సెషన్‌లో విదర్భ బౌలర్లు విజృంభించడంతో మూడో రోజు తొలిసెషన్‌లోనే ఆతముగిసింది. 19 పాయింట్లతో విదర్భ రంజీ ట్రోఫీ ఎలైట్‌గ్రూప్‌సిలో గుజరాత్‌రైల్వేస్‌ను వెనక్కినెట్టింది. రెండోస్థానంలో ఉన్న పంజాబ్‌ను సమంచేసింది. రంజీట్రోఫీ చరిత్రలోనే అతితక్కువ లక్ష్యం కాపాడుకున్న జట్టుదా విదర్భ రికార్డునమోదుచేసింది. 1948:49లో బీహార్‌జట్టు ఢిల్లీపై 78 పరుగుల లక్ష్యాన్ని రక్షించుకుంది. ఆమ్యాచ్‌లో ఢిల్లీని బీహార్‌జట్టు 48 పరుగులకే ఆలౌట్ చేఇంది.




# మిత్రమా! మళ్లీ నీతో ఆడాలనుంది.. డివిలియర్స్

**కేప్‌కానర్వాల్:** దక్షిణాఫ్రికా దిగ్గజ బ్యాటర్ హషీమ్ ఆమ్లా క్రికెట్‌నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అన్ని ఫార్మాట్లనుంచి వౌఐదొలుగుతున్నట్లు ప్రకటించాడు. 2019లోనే అంతర్జాతీయ క్రికెట్‌నుంచి రిటైర్ అయిన ఆమ్లా సర్రే తరపున ఆడాక ఇపుడు కౌంటీలనుంచి కూడా తప్పుకున్నాడు. హషీమ్ ఆమ్లాప్రకటన నేపథ్యంలో ఆతడితో సుదీర్ఘకాలం దక్షిణాఫ్రికా తరపున ఆడిన ఎబి డివిలియన్స్ స్పందించాడు. మిత్రుడికోసం అక్షరరూపంలో భావాలు వెల్లడించాడు. మిత్రమా మళ్లీ నీతో ఆడాలని ఉంది అన్నాడు. 2012 జులైలో ది ఓవల్ వేదికగా ఇంగ్లండ్‌తోజరిగిన టెస్టులో 311 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన ఆమ్లా టెస్టుల్లో సౌతాఫ్రికా తరపున ఇప్పటికీ అత్యధిక పరుగుల బ్యాటర్‌గా నిలిచాడు. 181 వన్డేలు ఆడిన ఆమ్లా 27 సెంచరీలతో 8113 రన్స్‌చేసాడు. 44 అంతర్జాతీయ టి20లు ఆడిన హషీమ్ 1277 పరుగులుచేసాడు. 2019లో వరల్డ్‌కప్‌లో దక్షిణాఫ్రికా పోరాటంముగిసిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలుపలికాడు. రెండేళ్లపాటు ఓవర్సీస్ ప్లేయర్‌గా సర్రే కౌంటీకి ప్రాతినిధ్యం వహించాడు. దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో ఎంఐ కేప్‌టౌన్‌కు బ్యాటింగ్‌కోచ్‌గా వస్తున్నాడు. 2015 డిసెంబరులో ఢిల్లీలోజరిగిన భారత్ వర్సెస్ ఆఫ్రికా మ్యాచ్‌లో హసీమ్ ఆమ్లా డివిలియర్స్ అసాధారణంగా రాణించారు. ఇది గుర్తుచేస్తూ మిత్రమా మళ్లీ నీతో ఆడాలనుంది అంటూ డివిలియర్స్ తన స్టోరీని పోస్టుచేసాడు.

# కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, జనవరి 19:** కొత్త సంవత్సరం నుంచి విపరీతంగా పెరుగుతూ పోయిన బంగారం ధరలు గత రెండు రోజులుగా క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. వరుసగా రెండో రోజైన గురువారం కూడా బంగారం ధరలు క్షీణించాయి. అంతర్జాతీయంగానూ, దేశీయంగానూ బంగారం ధరలు తగ్గడం బంగారం కొనుగోలుదారులకు కాస్త ఊరటనిస్తున్న విషయం. ప్రస్తుతం అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1900 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేట్ ఔన్స్‌కు 23.38 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయంగా బంగారం ధరలు పడిపోవడంతో దేశీయంగానూ బంగారం ధరలపై ప్రభావం కనిపిస్తుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.200 తగ్గి రూ.52వేల వద్ద ట్రేడవుతుండగా, 24 క్యారెట్ల



10 గ్రాముల బంగారం ధర రూ.210 తగ్గి రూ.56,370 వద్ద ట్రేడవు తోంది. ఇకపోతే గత 10 రోజుల్లో 1000 రూపాయలకుపైగానే బంగారం ధర పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర 22 క్యారెట్లు రూ.52,150గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,890గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52వేల వద్ద ట్రేడవుతుండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.56,730 వద్ద ట్రేడవుతోంది. ఇక వెండి కూడా బంగారం బాటలోనే పయనిస్తూ గురువారం కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ.74,800లుగా ట్రేడవుతోంది.

# భారత్ బ్యాంకులకు రాజన్ హెచ్చరిక..

**న్యూఢిల్లీ, జనవరి 19:** భారత్ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘు రామ్ రాజన్ సమయానుకూలంగా ఆర్థిక వ్యవస్థకు సూచనలు, హెచ్చరికలు చేస్తూనే ఉంటారు. అయితే ప్రస్తుతం అంతర్జాతీయంగా పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నందున దావోస్ 2023 కార్యక్రమానికి వచ్చిన ఆయన ఇంటర్వ్యూలో భారత బ్యాంకింగ్ రంగం తీసుకోవాల్సి జాగ్రత్త గురించి మాట్లాడారు. గతంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగానికి భారీగా లోన్స్ ఇవ్వడం వల్ల ఉన్న సమస్యల గురించి రాజన్ హెచ్చరించారు. అందులో ఉండే నష్టాలను బ్యాంకులు తనిఖీ చేసేలా చూడాలన్నారు. అయితే



ప్రస్తుతం దేశంలోని బ్యాంకులు రిటైల్ రుణాల విషయంలో చాలా దూకుడుగా ముందుకు సాగడం గురించి కూడా హెచ్చరించారు. ఆర్థిక వ్యవస్థలో డౌన్ సైకిల్ నడుస్తున్నందున రాబోయే ప్రమాదాలను గమనించి ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం భారత బ్యాంకులు రిటైల్ రుణాల వైపు భారీగా మొగ్గుచూపుతున్నాయి. అయితే ఈ క్రమంలో వాటి ధర సరిగా ఉందా? దీనిలో ఉండే నష్టాలను బ్యాంకులు గమనిస్తున్నాయా? అనే విషయాలపై ప్రశ్నలు సంధించారు. ఇటీవల రిటైల్ లోన్స్ మార్కెట్‌పై దృష్టి పెరగడంతో ఇప్పుడు ఆర్‌బిఐ మాజీ గవర్నర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. తప్పుడు అంచనాలతో ముందుకు వెళితే బ్యాంకులు భారీగా నష్టాలను చవిచూడాల్సి ఉంటుందని రాజన్ వ్యాఖ్యల ద్వారా తెలుస్తోంది. కరోనా సమయంలో చిన్న, మధ్యతరహా వ్యాపారులు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అయితే ఆ సమయంలో బ్యాంకులకు నిరర్ధక ఆస్తులు పెరగలేదు. చిన్న వ్యాపారులు వారి లోన్స్ తిరిగి చెల్లించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. అయితే ప్రస్తుతం గత కొంతకాలంగా పరిస్థితులు చెడ్డగా ఉన్నందున కొంత జాగ్రత్త తప్పనిసరని రాజన్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులతో ఉన్న ప్రధాన సమస్య ఏమిటంటే, వారు ఎప్పటికప్పుడు ఇబ్బందుల్లో పడేందుకు కొత్త మార్గాలను వెతుకుతుంటారని రాజన్ అన్నారు. సమస్యలను సృష్టించకుండా ఉండేందుకు బ్యాంకులు పనిచేయగలిగిన వాటిలో ఒకటి రుణాలు ఇచ్చే విషయంలో జాగ్రత్తగా ఉండడమేనని అభిప్రాయపడ్డారు.

# వాణిజ్యం

## ట్విట్టర్ వేలంలో లోగో ప్రతిమకు రూ.81 లక్షలు

**వాషింగ్టన్, జనవరి 19:** మరింత మంది ఉద్యోగులను తొలగించేందుకు ట్విట్టర్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే సంస్థ అధిపతి ఎలాన్ మస్క్ దాదాపు సగం మంది ఉద్యోగులను ఇంటికి పంపిన విషయం విదితమే. అప్పట్లో తొలగింపుల ప్రక్రియ పూర్తయిన తర్వాత ఇకపై ఎలాంటి ఉద్యోగుల కోతలు ఉండబోవని మస్క్ ప్రకటించారు. సరిగ్గా ఆరు వారాల తర్వాత మరింత మందిని తొలగించాలని ఆయన ప్రణాళికలు రచిస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. తాజా కోతలు కూడా అమల్లోకి వస్తే ట్విట్టర్ ఉద్యోగుల సంఖ్య 2వేల దిగువకు రానుంది. అంటే



75శాతం మందికి ఉద్వాసన పలికినట్లవుతుంది. మరోవైపు ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కేందుకు ఉన్న అన్ని మార్గాలను మస్క్ వాడుకుంటున్నారు. తాజాగా శాన్‌ఫ్రాన్సిస్కోలోని ప్రధాన కార్యాలయంలోని వస్తువులను వేలానికి పెట్టారు. ట్విట్టర్ లోగో అయిన పక్షి ప్రతిమతో పాటు కాఫీ మెషిన్లు, ఫర్నీచర్, చివరకు కిచెక్ సామగ్రిని కూడా విక్రయానికి ఉంచారు. ఈ వేలాన్ని హెరిటేజ్ గ్లోబల్ పార్ట్‌నర్స్ కంపెనీ నిర్వహించింది. ఈ వేలంలో ట్విట్టర్ లోగో ప్రతిమకు అత్యధిక డబ్బు వచ్చినట్లు హెరిటేజ్ గ్లోబల్ వెల్లడించింది. నాలుగు అడుగుల ఈ ప్రతిమను 1,00,000 డాలర్లకు అంటే దాదాపు రూ.81,25,000 ఒకరు సొంతం చేసుకున్నట్లు తెలిపింది. కొనుగోలు చేసిన వారి వివరాలను మాత్రం బహిర్గతం చేయలేదు. తర్వాత 10 అడుగుల నియాన్ ట్విట్టర్ బర్డ్ డిస్‌ప్లేను వేలంలో 40వేల డాలర్లు అంటే రూ.32,18,240 లభించినట్లు తెలిపింది. మరోవైపు బీర్లను స్టోర్ చేసుకునే మూడు కెగేటర్లు, ఫుడ్ డీహైడ్రోటర్, పిజ్జా ఓవెన్ ఒక్కోదానికి 10వేల డాలర్లు అంటే దాదాపు రూ.8,15,233 లభించినట్లు ఫోర్స్ పేర్కొంది.

# స్విగ్గీలో 10% ఉద్యోగుల తొలగింపు !

**న్యూఢిల్లీ, జనవరి 19:** దేశవ్యాప్తంగా కొత్త యేడాదిలోనూ ఉద్యోగాల తొలగింపులు కొనసాగుతున్నాయి. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ తాజాగా మరోసారి తొలగింపుల ప్రక్రియ చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. నిధుల సేకరణ కష్టమైన నేపథ్యంలో ఖర్చులను తగ్గించేందుకు తన మొత్తం ఉద్యోగుల్లో 8-10శాతం మందిని ఇంటికి పంపే అంశాన్ని పిరశీలిస్తోందని గురువారం ఓ నివేదిక తెలిపింది. తాజా నిర్ణయంతో స్విగ్గీలోని ప్రోడక్ట్, ఇంజినీరింగ్, కార్యకలాపాల విభాగాల్లోని ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం ఉండనుంది. గత కొంతకాలంగా ఐపిఒకు వచ్చిన టెక్ ఆధారిత కంపెనీలు బలహీనమైన పనితీరుతో స్టాక్ మార్కెట్లలో నష్టాలను చూస్తున్నాయి. ఈ క్రమంలో స్విగ్గీ ఐపిఒకు




రావడానికి మరికొంత సమయం తీసుకుంది. ఈ క్రమంలోనే స్టాక్ మార్కెట్లలో అడుగుపెట్టే సమయంలో వీలైనంత లాభదాయకంగా ఉండాలనే లక్ష్యంలో భాగంగా తొలగింపులకు మొగ్గుచూపుతున్నట్లు పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి.


# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. దీంతో రెండు రోజుల లాభాలను బ్రేక్ పడింది. బడ్జెట్, త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మరోవైపు గురువారం వీక్లీ ఎక్స్‌పైరీ కూడా సూచీలపై ప్రభావం చూపింది. దీనికి విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు తోడవడంతో మార్కెట్లు నష్టాలను చవిచూశాయి. చివరికి సెన్సెక్స్ 187.31 పాయింట్లు నష్టపోయి 60,858.43 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 57.50 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఫైనాన్స్, మారుతి సుజుకి, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టైటాన్ కంపెనీ, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# ఫోన్‌పేకు రూ.2,847 కోట్ల నిధులు


**న్యూఢిల్లీ, జనవరి 19:** వాల్‌మార్ట్ నేతృత్వంలోని ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే 350 మిలియన్ డాలర్లు సమీకరించింది. 12 బిలియన్ డాలర్ల కంపెనీ విలువ వద్ద జనరల్ అట్లాంటిక్ ఈ పెట్టుబడులను సమకూర్చేందుకు ముందుకు వచ్చింది. ఈ నెలలో మొత్తం ఒక బిలియన్ డాలర్లు సమీకరించాలని ఫోన్‌పే లక్ష్యంగా పెట్టుకుంది. ఫోన్‌పే ఇటీవలే ఫ్లిప్‌కార్ట్ నుంచి పూర్తిగా వేరుపడింది. అలాగే సింగపూర్ నుంచి ప్రధాన కార్యాలయాన్ని భారత్‌కు తరలించింది. ఫలితంగా పూర్తిస్థాయి దేశీయ సంస్థగా అవతరించింది. తాజాగా సమీకరించే నిధులతో మౌలిక వసతులను ఏర్పాటు చేసుకోవాలని ఫోన్‌పే ప్రణాళికలు రచిస్తోంది. డేటా సెంటర్ల నిర్మాణం, ఆర్థిక సేవల విస్తరణ, ఇన్సూరెన్స్, వెల్త్ మేనేజ్‌మెంట్, రుణ వితరణ వంటి వ్యాపారాల ప్రారంభానికి ఈ నిధులను వెచ్చించనున్నట్లు సమాచారం. 2015 డిసెంబరులో ఫోన్‌పే ప్రారంభమైంది.




తాజా నిధులతో డిజిటల్ చెల్లింపులు ఊపందుకునేలా చర్యలు తీసుకుంటామని కంపెనీ తెలిపింది. తద్వారా డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో మరింత మందిని మిళితం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొంది. ప్రస్తుతం 400 మిలియన్ యూజర్లు ఫోన్‌పేలో రిజిస్టర్ అయ్యారు.అంటే ప్రతి నలుగురు భారతీయుల్లో ఒకరు ఫోన్‌పే సేవల్ని వినియోగించుకుంటున్నారు.

# అమెజాన్‌లో మరో 2300 మందికి ఉద్వాసన!

**వాషింగ్టన్, జనవరి 19:** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. తమ కంపెనీలతో ప్రపంచవ్యాప్తంగా 18వేల ఉద్యోగాలను తొలగిస్తామని అమెజాన్ సిఇఒ ఆండీ జాస్సీ ఇది వరకే ప్రకటించారు. ఇప్పుడు మరికొంత మందికి ఉద్వాసన పలకాలని నిర్ణయించింది. ఈ నెల తొలివారంలో దాదాపు 8వేల మందిని ఉద్యోగాల నుంచి తొలగించిన కంపెనీ, ఇప్పుడు మరో 2,300 మంది ఉద్యోగులకు హెచ్చరిక నోటీసును పంపింది. అమెరికా కార్మిక చట్టాల ప్రకారం కంపెనీలో భారీ తొలగింపుల వల్ల ప్రభావితమైన ఉద్యోగులకు 60 రోజుల ముందే దీన్ని తెలియచేయాల్సి ఉంది. అమెరికా, కెనడా, కోస్టారికా దేశాల్లో తమ ఉద్యోగులకు అమెజాన్ నోటీసులు ఇచ్చింది. వాటిని అందుకున్న ఉద్యోగులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఈ రెండోదశ తొలగింపులు మార్చిలో ప్రారంభమవు తాయి. ఉద్యోగం కోల్పోతున్న వారికి అమెజాన్ నిర్ణీత పరిహారం అందించనుంది. కాగా, ఇతర టెక్ కంపెనీల్లో తొలగింపులు కొనసాగుతున్నాయి. దాంతో చాలా మంది ఉద్యోగుల పరిస్థితి భయంకరంగా మారింది.




మైక్రోసాఫ్ట్ ఇటీవల 10వేల మంది ఉద్యోగులను తొలగిస్తూ తన నిర్ణయాన్ని ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గూగుల్,డుంజో, షేర్‌చాట్ కూడా లే ఆఫ్‌ను ప్రకటించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14